నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

బుధవారం | 3 జనవరి 2018 | విజయవాడ

సంపుటి11 | సంచిక 72 | పేజీలు 12+12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత రుతువు, పుష్య మాసం, బహుళ పక్ష తిథి : విదియ తె.4.32, పునర్వసు మ.12.02, వర్జ్యం రా.7.32 నుంచి 9.02 వరకు, రాహుకాలం: మ.12.00 నుంచి 1.30 వరకు; దుర్ముహూర్తం: ఉ.11.36 నుంచి 12.24 వరకు, సూర్యోదయం : ఉ. 6.51 గం; సూర్యాస్తమయం: సా. 5.50 గం.



వాహ్... వెంకయ్య!

- సజావుగా సాగిన రాజ్యసభ • చరిత్ర సృష్టించిందన్న చైర్మన్ వెంకయ్యనాయుడు • సభ్యుల సహకారం బాగుందని వ్యాఖ్య • భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగాలని ఆకాంక్ష • ప్రణాళిక ప్రకారం చర్చలు • సంతాప సందేశం చదువుతున్నప్పుడు ఎంపీలు మాట్లాడరాదు • అలా చేస్తే తప్పుడు సంకేతాలు వెళతాయి

న్యూఢిల్లీ : చాలా రోజుల తరువాత మంగళవారం రాజ్యసభ ప్రణాళిక ప్రకారం జరిగింది. ఎలాంటి ఆటంకాలూ లేకుండా జీరో అవర్, క్వశ్చన్ అవర్, ఇతర అజెండాలు కొనసాగడంతో రాజ్యసభ చరిత్ర సృష్టించిందని చైర్మన్ వెంకయ్య నాయుడు తెలిపారు. వెంకయ్య నాయుడు ఆ మాటలు చెప్పగానే సభ్యులు బల్లలు చరుస్తూ సమ్మతి వ్యక్తం చేశారు. సభ ఇలా సాగడానికి సభ్యుల సహకారమే కారణమని వెంకయ్య అన్నారు. భవిష్యత్తులో కూడా సభ ఇలాగే సజావుగా జరగాలని ఆయన ఆకాంక్షించారు. మంగళవారం సభలో మొత్తం పది ప్రశ్నలను చర్చించారు. జీరో అవర్ సబ్‌మిషన్‌తో పాటు మాజీ సభ్యుడు మార్గబంధు మృతికి నివాళి అర్పించారు. ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ ఎం. వెంకయ్యనాయుడు పెద్దల సభలో తనదైన మార్కు వేశారు. సభా వ్యవహారాల్లో ఇప్పటికే పలు మిగతా 6లో



అట్టుడుకుతున్న ముంబయి
దళితులు X మరాఠాలు

- ఆందోళనలతో అట్టుడికిన ముంబయి • భీమా కోరేగావ్ పోరాటానికి 200 ఏళ్లు పూర్తి • పుణె జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో ఘర్షణలు • పలు చోట్ల నిలిచిపోయిన లోకల్ రైళ్లు • గాయపడిన టీవీ చానెల్ జర్నలిస్టు • 100 మంది ఆందోళనకారులు అరెస్టు • నేడు మహారాష్ట్ర బంద్‌కు పిలుపు • మద్దతు పలికిన 250 సంఘాలు

ముంబయి : దేశ ఆర్థిక రాజధాని ముంబయి ఆందోళనలతో అట్టుడికింది. భీమా కోరేగావ్ పోరాటానికి 200 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పుణె జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో జరిగిన ఘర్షణలకు నిరసనగా ముంబయిలో పలు చోట్ల దళితులు ఆందోళనకు దళితులు దిగారు. దుకాణాలను బలవంతంగా మూసివేయించారు. రోడ్లను దిగ్బంధించారు. ఆందోళన కారణంగా పలు చోట్ల లోకల్ రైళ్లు నిలచిపోయాయి. ఈ ఘటనల్లో ఓ టీవీ చానెల్ జర్నలిస్టు గాయపడ్డారు. మరొక వైపు సోషల్ మీడియా ద్వారా వదంతులు వ్యాపింపజేయవద్దని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సూచిం చారు. భీమా కోరేగావ్ పోరాటం 200 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దళితులు పుణె జిల్లాలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు వారిపై దాడికి పాల్పడ్డారు. దీనితో వారు రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నిరసనలు చేపట్టారు. ముంబయిలోని పలు ప్రాంతాల్లో రోడ్లు దిగ్బంధించారు. రైల్ రోకో చేపట్టారు. దీనితో చెంబూర్, గోవండి మధ్య రైలు సేవలు నిలచిపోయాయి. కుర్లా- వాషి మార్గంలో సబర్బన్ సర్వీసులను సెంట్రల్ రైల్వే నిలిపివేసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 100 మంది ఆందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేశారు. దళితుల రాష్ట్రవ్యాప్త ఆందోళనపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మిగతా 6లో

పేదకు ఉచిత విద్య

ప్రజల ఆనందం, అభివృద్ధి ముఖ్యమన్న చంద్రబాబు



- పజల ఆనందం, అభివృద్ధి ముఖ్యం • ప్రకాశం జిల్లా దర్శిలో 5వ విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు • మంత్రి శిద్దా రాఘవరావు ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు • కార్యక్రమానికి 60 వేల మంది రాక • అర్హులైన వారందరికి కొత్త రేషన్ కార్డులు • 24 వేల కోట్ల రైతుల రుణాలు మాఫీ • డ్వాక్రా మహిళలకు 16 వేల కోట్ల రుణాలను రద్దు • 6 వేలకోట్ల రూపాయలతో కొత్తపింఛనులు పంపిణీ • ప్రస్తుతం రాష్ట్రంలో 50 లక్షల మందికి వివిధ రకాల పెన్షన్లు • ప్రభుత్వానికి 1500 కోట్ల ఆర్థిక భారం • 1.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు • డిసెంబర్ నాటి వెలుగొండ పూర్తి చేస్తాం • దొనకొండ పారిశ్రామిక కారిడార్ పూర్తికి ప్రజల సహకారం అవసరం • సోమశిల ద్వారా రాళ్లపాడుకు నీటిని ఇచ్చేందుకు చర్యలు

ఒంగోలు, సూర్యప్రతినిధి : రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలకు తమ ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాష్ట్ర ముఖ్యమంతి నారాచంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లాలోని దర్శి నియోజకవర్గంలో 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహిస్తున్నామని అన్నారు. 2018 సంవత్సరంప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగలు నింపాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతిపండుగను తలదన్నే విధంగా దర్శిలోజన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన అన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమాన్నిరాష్ట్రంలోని అన్ని పంచాయతీలలోవార్డులలో ప్రతి ఒక్కరు చేస్తున్నారని అన్నారు. ప్రజలలో చైతన్యంతీసుకొని రావాలన్నారు. జన్మభూమి మాఊరుకార్యక్రమంలో 10 రోజుల పాటు 10 అంశాలపైచ ర్చించడం జరుగతుందన్నారు. రాష్ట్రం లో ప్రజలు సంతృప్తిగా ఉండే వరకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలుచేస్తామన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ప్రజల మిగతా 6లో

అమరావతికి ప్రపంచ బ్యాంక్
రుణం రూ. 3224 కోట్లు



- రాజ్యసభలో ప్రకటించిన జైట్లీ • ఇప్పటివరకు అమరావతికి రూ.1500 కోట్లు • అమరావతిపై పార్లమెంట్‌లో కీలక ప్రకటన

వివరాలు 6లో

లైంగిక వేధింపుల కేసులో
జైలుకు గజల్ శ్రీనివాస్



- 12 వరకు రిమాండ్ • ఆలయవాణి వెబ్ రేడియో జాకీ ఫిర్యాదు • మసాజ్ పేరిట వేధించాడన్న యువతి • ఆ అమ్మాయే మసాజ్ చేస్తానంది: గజల్ శ్రీనివాస్ • వీడియోలు విడుదల చేసిన బాధితురాలు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : లైంగిక వేధింపుల కేసులో అరెస్టయిన ప్రముఖ గజల్ కళాకారుడు కేసిరాజు శ్రీనివాస్ అలియాస్ గజల్ శ్రీనివాస్‌కు నాంపల్లి కోర్టు ఈనెల 12 వరకు రిమాండ్ విధించింది. దీంతో ఆయన్ను పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. మరో వైపే గజల్ శ్రీనివాస్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు రేపటికి వాయిదా వేసింది. ఈ కేసులో కస్టడీ పిటిషన్ దాఖలు చేస్తామని ఏసీపీ విజయ్‌కుమార్ తెలిపారు. గజల్ శ్రీనివాస్‌ను పోలీసులు మంగళవారం అరెస్ట్‌చేశారు. కొంతకాలంగా శ్రీనివాస్ లైంగికంగా, మానసికంగా వేధిస్తున్నాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుమేరకు చర్యలకు ఉపక్రమించినట్లు పంజాగుట్ట పోలీసులు తెలిపారు.

ఆమె రేడియో జాకీ : లైంగిక వేధింపులు ఎదుర్కొన్న బాధితురాలు.. ఆలయవాణి అనే వెబ్ రేడియోలో జాకీగా పనిచేస్తున్నారు. ఈ వెబ్ రేడియో గజల్ మిగతా 6లో

హైకోర్టు విభజనకు
కేంద్రం ఓకే

జూన్ 2 డెడ్‌లైన్



- హైకోర్టు విభజనకు కేంద్ర న్యాయ శాఖ గ్రీన్ సిగ్నల్ • త్వరలోనే దీనిపై రాష్ట్రపతి నోటిఫికేషన్ • దానికనుగుణంగా ప్రధాన న్యాయమూర్తి చర్యలు • ఏపీ హైకోర్టును అమరావతికి తరలించేందుకు ఏర్పాట్లు • ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు శాశ్వత భవనం లేకపోవడంతోనే జాప్యం

ట్రంప్ దెబ్బకు పాక్ విలవిల

- నిధులు నిలిపివేసిన అమెరికా ప్రభుత్వం • గత పాలకులు మూర్ఖులన్న ట్రంప్ • ఘాటుగా స్పందించిన పాక్ ప్రభుత్వం • అవసరానికి వాడుకొని ఇప్పుడు దూషిస్తున్నారని విమర్శలు



11లో

అంతే ఇంతే!



నీరులేని గ్రామంలో అండర్‌గ్రౌండ్ వాటర్‌కు భూస్వాములు రెడీగా ఉంటారేమో

రాజకీయ విరాళాల్లో పారదర్శకత

ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని ఆవిష్కరించిన ఈసీ

- ఎన్నికల విరాళాల్లో పారదర్శకతకు కసరత్తు • దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంది • బాండ్‌సను రాజకీయ పార్టీలకు విరాళాలిచ్చేందుకు వాడుకోవచ్చు • కార్పొరేట్ సంస్థలు ఈ బాండ్లను కొనుగోలు చేసే అవకాశం • స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా బాండ్లు అందుబాటు • ఎంత విలువైన బాండ్‌నైనా కొనుగోలు చేయవచ్చు • సంబంధిత వ్యక్తి తన కేవైసీ వివరాలను చెప్పాలి • వెల్లడించిన ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ • మారనున్న విరాళాల ప్రక్రియ



న్యూఢిల్లీ: రాజకీయ పార్టీలు అందుకునే ఎన్నికల విరాళాల్లో పారదర్శకత కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త ప్రణాళికను ప్రకటించింది. పార్టీలకు అందే కోట్ల కొద్దీ విరాళాలను నియం త్రించే యోచనతో ఎలక్టోరల్‌బాండ్స్ పథకాన్ని లాంచ్ చేసింది. 2017 ఫిబ్రవరి 1న 2017-18 బడ్జెట్ ప్రసంగంలో రాజకీయ నిధుల పారదర్శకత అంశాన్ని ప్రస్తావించిన ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ మంగళవారం లోక్‌సభలో ఈ బాండ్స్‌పై వివరణ ఇచ్చారు. ఈ పథకంపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుందని, నోటిఫికేషన్ జారీ చేయనున్నట్టు వెల్లడించారు. వీటిని రాజకీయ పార్టీలకు విరాళాలిచ్చే సందర్భంగా వాడుకోవచ్చున్నారు. భారతదేశ పౌరుడు లేదా దేశంలో ఉన్న కార్పొరేట్ సంస్థలకు ఈ బాండ్లను కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఈ బాండ్లు అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ మిగతా 6లో

జగన్ హాఫ్ సెంచరీ

ప్రజాసంకల్ప యాత్రకు 50 రోజులు

- జనసంద్రమైన వాల్మీకిపురం • ప్రజా సంకల్పయాత్రలో జగన్‌కు ఘన స్వాగతం • ప్రజలతో మాట్లాడుతూ సమస్యలు తెలుసుకొంటూ ముందుకు



(చిత్తూరు నుంచి సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : యాభై రోజులుగా పాదయాత్ర చేస్తున్న అలుపెరగని బాటసారికి వాల్మీకిపురం వాసులు బ్రహ్మరథం పట్టారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా మంగళవారం చిత్తూరు జిల్లా వాల్మీకిపురం చేరుకున్న రాజన్న తనయుడికి స్వాగతం పలికేందుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చారు. అశేషంగా వచ్చిన జనంతో వాల్మీకిపురం జనసంద్రాన్ని తలపించింది. అనంత జనవాహిని సాక్షిగా వైసీపీ జెండాను వైఎస్ జగన్ ఆవిష్కరించారు. 50వ రోజు పాదయాత్రను ఈ ఉదయం మదనపల్లి మండలం సీటీఎం నుంచి వైఎస్ జగన్ ప్రారంభించారు. మార్గమధ్యలో వేరుశెనగ రైతులు ఆయనను కలిసి తమ గోడు విన్నవించుకున్నారు. గిట్టుబాటు ధర లేదని, సహకార నూనె కర్మాగారాన్ని మూసివేయించారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక వేరుశెనగకు గిట్టుబాటు ధర కల్పిస్తామని వారికి వైఎస్ జగన్ వారికి హామీయిచ్చారు. జమ్మిలవారిపల్లె వరకు ఈరోజు పాదయాత్ర కొనసాగుతుంది అధికార పక్ష అన్యాయాలను ప్రజలకు వివరిస్తూనే వారికి నేనున్నానంటూ ప్రజాసంకల్పయాత్ర ద్వారా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ఆయన మిగతా 6లో



ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ షురూ

● ఆన్‌లైన్ పద్ధతిలో ప్రవేశాలు నిర్వహించాలి ● నర్సరీ, ప్రీ ప్రైమరీ, ఎల్‌కేజీ, ఫస్ట్‌క్లాస్‌లకు అడ్మిషన్లు ● 12 వరకు కొనసాగనున్న అడ్మిషన్లు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియకు తెరలేచింది. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు ఇష్టానుసారంగా అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తున్న నేపథ్యంలో అన్ని పాఠశాలల్లో ప్రవేశాలు ఒకేసారి నిర్వహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తాజా షెడ్యూల్ ప్రకటించింది. నర్సరీ, ప్రీ ప్రైమరీ, ఎల్‌కేజీ, ఫస్ట్‌క్లాస్‌లలో ప్రవేశాలకు విద్యాశాఖ షెడ్యూల్ ప్రకటించింది. 2018-19 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల ప్రక్రియ మంగళవారం నుంచి ఈనెల 12వ తేదీ వరకు కొనసాగనుంది. ప్రవేశాలను పూర్తిగా ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించాలని, ఆయా పాఠశాలల వెబ్‌సైట్లలో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. వెబ్‌సైట్ సౌకర్యం లేని ప్రైవేటు స్కూళ్లు ఆఫ్‌లైన్‌లో అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించొచ్చని సూచించింది. అడ్మిషన్ల విషయంలో ర్యాండమ్ సెలక్షన్ మెథడ్‌ను అనుసరించాలని ప్రభుత్వం సూచించింది. ఈ ప్రక్రియను విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించాలని, నిర్ణీత తేదీలవారీగా ప్రక్రియను ముగించి ప్రవేశాలకు అర్హత సాధించిన విద్యార్థుల జాబితాను జనవరి 12న పాఠశాలల్లో ప్రదర్శించాలని పేర్కొంది. ఈ మేరకు విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్. ఆచార్య ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిరభ్యంతర పత్రం పొందిన సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ, ఐబీ, కేంబ్రిడ్జి గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన ప్రవేశాలను నిబంధనలకు లోబడి నిర్వహించాలని విద్యాశాఖ స్పష్టం చేసింది.కాగా, ప్రభుత్వ స్కూళ్లలో సాధారణంగా ఏటా జూన్‌లో విద్యా సంవత్సరం ప్రారంభంలో బడిబాట పేరిట ప్రవేశాలు చేపడతారు.

చంద్రబాబు జిల్లాల పర్యటన ఖరారు

● 6న నెల్లూరుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాక
● 11న ధర్మవరంలో జన్మభూమికి హాజరు
● జిల్లాకు ప్రభుత్వం కొత్తగా 13,611 రేషన్ కార్డులు మంజూరు
● కృష్ణమ్మకు జలహారతి ఇవ్వనున్న సీఎం



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాల పర్యటన షెడ్యూల్ ఖరారైంది. బుధవారం కడప, గురువారం శ్రీకాకుళం, 5న విజయనగరం, 6న నెల్లూరు, 7న కర్నూలు, 8న పశ్చిమ గోదావరి, విశాఖ, 9న చిత్తూరు, 10న తూర్పు గోదావరి, 11న అనంతపురం జిల్లాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొననున్నారు. అనంతపురం జిల్లాలో నిర్వహించే జన్మభూమి కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్నారు. జన్మభూమి చివరి రోజైన 11న ధర్మవరంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని అధికారులకు సమాచారం అందింది. ఆ రోజునే ధర్మవరం చెరువులో జలహారతి కార్యక్రమం లోనూ పాల్గొననున్నారు. ధర్మవరం, బుక్కపట్నం చెరువులు నిండితే ముఖ్యమంత్రి జిల్లాకు వచ్చి జలహారతి కార్యక్రమంలో పాల్గొంటారని గతంలో భావించారు. కానీ కుదరలేదు. తాజాగా జిల్లాకు వస్తున్న నేపథ్యంలో కృష్ణమ్మకు జలహారతి ఇవ్వనున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కలెక్టర్ వీరపాండియన్ ధర్మవరంలో వేదిక, తదితరాలను పరిశీలించారు.

6న నెల్లూరుకు సీఎం చంద్రబాబు : ప్రభుత్వ యంత్రాంగమంతా ప్రజల వద్దకే వెళ్లి, వారి సమస్యల్ని పరిష్కరించాలనే ఆలోచనతో ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి-మా ఊరు గ్రామ సభలకు సర్వం సిద్ధమైంది. మంగళవారం నుంచి 11వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తారు. జిల్లాలో జరిగే జన్మభూమి గ్రామ సభల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 6వ తేదీన జిల్లాకు రానున్నట్లు తెలుస్తోంది. రెండు రోజులక్రితం జిల్లాకు వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్. అమర్నాథ్రెడ్డి కూడా అధికారులతో జిల్లాపరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మూడు, నాలుగు రోజులుగా జిల్లా అధికార యంత్రాంగం అంతా ఏర్పాట్లల్లో పూర్తిగా నిమగ్నమయ్యారు.

5వ విడతలో ప్రత్యేకత ఇదీ : ఈసారి నిర్వహించే 5వ విడత జన్మభూమి కార్యక్రమానికి ఓ ప్రత్యేకత ఉంది. గతంలో మాదిరిగా కాకుండా పదిరోజుల పాటు వరుసగా అధికారులు గ్రామాల్లో మకాం వేయనున్నారు. ఇప్పటికే పల్లెనిద్రలో భాగంగా మండలాలకు ప్రత్యేకాధికారులుగా జిల్లాస్థాయి అధికారుల్ని నియమించారు. వారినే ఈ జన్మభూమి సభలకూ కొనసాగిస్తున్నారు. ప్రత్యేకాధికారులకు పది రోజుల షెడ్యూల్తో కూడిన విధి విధానాలను ప్రభుత్వం నిర్దేశించింది. పది రోజుల సభల తర్వాత గ్రామ స్థాయిలో మౌలికమైన మార్పు కన్పించాలని జిల్లా కలెక్టరు ముత్యాలరాజు ఆదేశించారు.

కొత్త రేషన్‌కార్డులు 13,611 : జిల్లాకు ప్రభుత్వం కొత్తగా 13,611 రేషన్కార్డులు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టరు రేవు ముత్యాలరాజు పేర్కొన్నారు. మంగళవారం ప్రారంభం కానున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో వాటిని లబ్ధిదారులకు అందజేయనున్నామన్నారు. అర్హత కలిగిన వారందరికీ జన్మభూమి సదస్సులో తెల్లరేషన్‌కార్డులు మంజూరు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. జన్మభూమి కార్యక్రమ నోడల్ అధికారి ఒక్కో మండలానికి 100 రేషన్కార్డులు చొప్పున ఇచ్చే అధికారం ప్రభుత్వం కల్పించింది. రేషన్కార్డుల కోసం గ్రామ సభల్లో ఇచ్చే ప్రత్యేక దరఖాస్తును అప్లోడ్ చేసి వారికీ కార్డులు అందజేయడం జరుగుతుందని కలెక్టరు తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన : ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 11వ తేదీన ధర్మవరంలో నిర్వహించే జన్మభూమి సభకు రానున్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వీరపాండియన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ధర్మవరం మండలం కుణుతూరు వద్ద హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ధర్మవరం ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి ధర్మవరం చెరువుకు చేరిన కృష్ణాజలాలకు జలహారతి ఇస్తారని అధికారులు తెలిపారు. మోటుమర్ల వరకు చెరువు ఉండటంతో ఆ ప్రాంతంలో జలహారతి నిర్వహించేందుకు ఏర్పాట్లను అధికారులు పరిశీలన చేశారు. హైందవి బి.ఎడ్ కళాశాల ప్రాంతాన్ని అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఆయన వెంట జేసీ రమామణి, జేసీ-2 ఖాజామొహిద్దీన్, ఐసీడీఎస్ పీడీ వెంకటేశం, ఏపీఎంఐపీ పీడీ వెంకటేశ్వర్లు, ధర్మవరం ఆర్డీవో బాలానాయక్, తహసీల్దార్ మహబూబ్బాషా, ఉప తహసీల్దార్ నారాయణమూర్తి, తదితర అధికారులు ఉన్నారు.

24 గంటల విద్యుత్ సరఫరా వల్ల
రైతాంగానికి లాభం లేదు

● 24 గంటల విద్యుత్ అనేదే ఓ డ్రామా ● పగటిపూట తొమ్మిది గంటల నాణ్యమైన కరెంట్ ఇవ్వాలి ● ప్రయివేట్ కంపెనీల నుంచి ముడుపులు కోసమే కేసీఆర్ నాటకం ● పవన్ కళ్యాణ్ అభినందించడాన్ని రేవంత్ తప్పుబట్టారు ● కాంగ్రెస్ నేత, కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి





హైదరాబాద్, మేజర్‌న్యూస్ : దేశవ్యాప్తంగా 19 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నాయని కాంగ్రెస్ నాయకుడు, కొడంగల్ శాసనసభ్యుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక్క తెలంగాణలోనే 24 గంటల కరెంట్ ఇస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అయినా 24 గంటల కరెంట్ వల్ల తెలంగాణ రైతంగానికి ఎలాంటి లాభం లేదన్నారు. మంగళవారం గాంధీ భవన్‌లో రేవంత్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 55 లక్షల 54 వేల రైతులుండగా, ఒక ఎకరా నుంచి ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులు 90 శాతం మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. గతంలో రాత్రిపూట కరెంట్ ఇవ్వడాన్ని తప్పుబట్టిన టీఆర్ఎస్ ఇప్పుడెందుకు రాత్రిపూట విద్యుత్ సరఫరా చేస్తుందని ప్రశ్నించారు. తెలంగాణ రైతులకు 24 గంటల అవసరం లేదని, పగటిపూట తొమ్మిది గంటలు ఇస్తే సరిపోతుందన్నారు. ప్రయివేట్ కంపెనీల నుంచి వేల కోట్ల ముడుపులు తీసుకోవడం కోసమే ముఖ్య మంత్రి కేసీఆర్ ఈ నాటకానికి తెర లేపారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 24 గంటల విద్యుత్ అనేదే ఓ డ్రామా దానికి ఇంకా పొగడ్తాలా అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ అవినీతి గురించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముందు తెలుసుకోవాలంటూ సూచించారు. కేసీఆర్ 24 గంటల కరెంటు ఇవ్వడంపై పవన్ కళ్యాణ్ అభినందించడాన్ని రేవంత్ తప్పుబట్టారు. తెలంగాణ విద్యుత్ కేటాయింపుల గురించి పూర్తిగా తెలుసుకోవాలని హితవు పలికారు. ఉద్యమ సమయంలో విద్యుత్ ఉద్యోగుల జేఏసీ కన్వీనర్ రఘు రాసిన పుస్తకం చదివితే వాస్త వాలు తెలుస్తాయన్నారు. పవన్ కళ్యాణ్‌కు తనకు ఉన్న కామన్ ఫ్రెండ్స్ ద్వారా ఈ పుస్తకాన్ని పంపిస్తానని రేవంత్ చెప్పారు. కేసీఆర్ మాయలో పడొద్దని ఆయన పవన్‌కు హితవు పలికారు. కేసీఆర్ అవినీతికి పవన్ కళ్యాణ్‌ను బ్రాండ్ అంబా సిడర్‌గా చేసుకునే ప్రయ త్నం జరుగుతోందని, ఇది గుర్తించాలని పవన్‌ను రేవంత్ కోరారు. 24 గంటలు విద్యుత్ ఇవ్వడంలో కేసీఆర్ కష్టం ఏమి లేదని రేవంత్ అన్నారు. కాంగ్రెస్ హయాంలో 2040 మెగవాట్ల కరెంటు ఉత్పత్తయ్యే పనులను ప్రారంభించడం, కేంద్ర ప్రభుత్వం ఉదయ్ కింద రాష్ట్రానికి విద్యుత్ కేటాయింపులు జరుపడం, దేశవ్యాప్తంగా విద్యుత్ మిగులుండటంతోనే ఇది సాధ్యమైందన్నారు.రాష్ట్ర విభజనానంతరం జనాభా ప్రాతిపాదికంగా కాకుండా వినియోగం ప్రాతిపదికన యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ విద్యుత్ కేటాయింపులు చేపట్టడం ఇప్పుడు కేసీఆర్‌కు కలిసొచ్చిందన్నారు. అనాడు ముఖ్యమంత్రిగా ఉన్న కిరణ్‌కుమార్ రెడ్డి చెప్పింది ముమ్మాటికీ వాస్తవమని ఇది గమనించే సోనియా గాంధీ విద్యుత్ వినియోగ ప్రాతిపదికగా రాష్ట్రాన్ని విభజించించారని రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణకు 54శాతం, ఏపీకి 46శాతం విద్యుత్ కేటాయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో మూడేళ్లలో అదనంగా ఒక్క యూనిట్ కూడా విద్యుతుత్పత్తి జరగలేదని ఈ విషయంలో టీఆర్ఎస్ నేతలేవరైన ముందుకు వస్తే నిరూపిం చేందుకు సిద్ధమంటూ సవాల్ విసిరారు. నలభై నెలలో నాలుగు సార్లు కూడా సచివాలయానికి రాని కేసీఆర్‌లో పవన్‌కు ఏది అద్భుతంగా కనిపించిందని ఎద్దేవా చేశారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు సీఎం గ్రీన్‌సిగ్నల్

● కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ ● సభ్యులుగా అయిదుమంది నియామకం ● దస్త్రంపై సీఎం కేసీఆర్ సంతకం



హైదరాబాద్,సూర్యప్రధానప్రతినిధి : రాష్ట్రంలో కొత్తగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. గత కొన్నేళ్లుగా ఎస్సీ, ఎస్టీ కమీషనర్ ఏర్పాటుపై జరుగుతున్న సందిగ్ధానికి సీఎం మంగళవారంనాడు తెరదించారు. తెలంగాణ రాష్ట్రానికి కొత్తగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించిన ఫైలుపై మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్ సంతకం చేశారు. చైర్మన్‌గా సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలం గణపూర్ కు చెందిన యువకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్ నియామకయ్యారు. సభ్యులుగా బోయిళ్ల విద్యాసాగర్ (సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం ఎడవల్లి), ఎం.రాంబల్ నాయక్ (రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం పోడగుట్ట తండా), కుర్సం నీలాదేవి (ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం రాయగూడ), సుంకపాక దేవయ్య (హైదరాబాద్ నగరం లోని రాంనగర్), చిలకమర్రి నర్సింహ (రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల) నియామకమయ్యారు.


ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు సీఎం అభినందన : జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) విభాగంలో కేంద్రం అందించిన అత్యున్నత అవార్డులు అందుకున్న తెలంగాణ వలంటీర్లను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మంగళవారం అభినందించారు. 2016-17 సంవత్సరానికి కేంద్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అందించిన ఎన్.ఎస్.ఎస్. అవార్డుల్లో తెలంగాణ రాష్ట్రం నాలుగు దక్కించుకుంది. ఉత్తమ యూనిట్ అవార్డు మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ కు చెందిన అనురాగ్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్ కు, ఉత్తమ ప్రోగ్రామ్ ఆఫీసర్ అవార్డు అనురాగ్ గ్రూప్ ప్రోగ్రాం ఆఫీసర్ సి.మల్లేశ్, ఉత్తమ వాలంటీర్లుగా ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి చెందిన తగరపు నవీన్, జె.ఎన్.టి.యు(హెచ్)కు చెందిన పటుకూరి లలిత్ ఆదిత్య గత నెలలో అందుకున్నారు. వీరిని సిఎం అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. రాష్ట్ర మాజీ లైజనింగ్ ఆఫీసర్ డాక్టర్ ఎంఎస్ఎన్ రెడ్డి పాల్గొన్నారు.

పీఆర్టీయూ డైరీ ఆవిష్కరణ : ప్రగతి భవన్ లో పీఆర్టీయూ డైరీని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, ఈటెల రాజెందర్, ఎమ్మెల్సీలు పూల రవీందర్, జనార్ధన్ రెడ్డి, పీఆర్టీయూ అధ్యక్షుడు నరోత్తమ్ రెడ్డి పాల్గొన్నారు.

రెండో రోజు సీఎం శుభాకాంక్షలు : కొత్త సంవత్సరం రెండో రోజు ప్రగతిభవన్‌లో సీఎంకు శుభాకాంక్షలు తెలిపేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు అధికారులు క్యూకట్టారు. రెండో రోజు సీఎంను మంత్రులు చందూలాల్, ఈటెల రాజెందర్, జగదీష్ రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ విద్యాసాగర్ , విప్ గొంగిడి సునితతో పాటు పలువురు ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో పొత్తుకు సంకేతమా?

● ఈ భేటీ వెనుక అసలు రహస్యం ఏమిటి? ● చెవులు కొరుక్కుంటున్న నేతలు ● రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా సీఎంకేసీఆర్‌తో పవన్ భేటీ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: బుధవారం జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు భేటీ ప్రస్తుతం తెలుగు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కొత్త ఏడాదిలో తొలి రోజే ఎవరూ ఊహించని విధంగా పవన్-కేసీఆర్ సమావేశమయ్యారు. అయితే న్యూఇయర్ శుభాకాంక్షలు చెప్పేందుకే పవన్ కేసీఆర్‌ను కలిశారని చెబుతున్నా ఈ భేటీ వెనుక రాజకీయ ప్రాధాన్యం ఉందని అనిపిస్తుంది. ముఖ్యమంత్రి కోసం పవన్ దాదాపు గంట పాటు ప్రగతి భవన్‌లో వేచి ఉన్నారు. మరోవైపు అత్యంత కీలక వ్యక్తులను మాత్రమే అనుమతించే కేసీఆర్ అధికారిక నివాసంలో పవన్‌కు రాచమర్యాదలు జరగడం రాజకీయాల్లో సంచలనంగా మారింది. అయితే ఈ సమావేశం సడన్‌గా జరిగింది అనుకోనేందుకు ఛాన్సే లేదు. గతంలోనూ పవన్ కేసీఆర్‌తో సమావేశం అయ్యేందుకు ప్రయత్నించినా కుదరలేదు. మరోవైపు ప్రపంచతెలుగు మహాసభల కోసం అందరు సినీతారలతో పాటు తెలంగాణ ప్రభుత్వం పవన్‌కు ఆహ్వానం పంపింది. అయితే కొన్ని కారణాల వల్ల పవన్ మహాసభలకు హాజరుకాలేకపోయారు.

కొద్ది రోజుల క్రితం రాజ్‌భవన్‌లో రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన విందులో పవన్, కేసీఆర్ చాలా సేపు ముచ్చటించారు. ఈ సందర్భంగానే కేసీఆర్‌తో సమావేశమయ్యేందుకు పవన్ కోరినట్లు ఆయనే స్వయంగా తెలిపారు. అయితే మూడు నాలుగు రోజుల క్రితమే టీఆర్ఎస్‌కు చెందిన ఓ ముఖ్య నేత ఇంట్లో కేసీఆర్ పవన్ కలిసినట్లు సమాచారం. ఈ సందర్భంగా మాట్లాడుకున్న ఇద్దరు అధికారికంగా కలుసుకోవాలని నిర్ణయించుకొని ప్రగతి భవన్‌లో సమావేశమయ్యారు. భేటీ అనంతరం మీడియాతో పవన్‌కల్యాన్ మాట్లాడుతూ.. కేసీఆర్ పని తీరును ప్రశంసలతో ముంచెత్తారు. ముఖ్యంగా రైతులకు 24గంటల విద్యుత్ ఇవ్వడాన్ని ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. పనిలో పనిగా గతంలో రైతులకు 24గంటలు విద్యుత్ ఇవ్వడంపై కాంగ్రెస్ నేత జానారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు.

గతంలో 2014 ఎన్నికల సందర్భంగా కేసీఆర్ పవన్ మధ్య పెద్ద ఎత్తున మాటల యుద్ధం ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల ప్రజలు మర్చిపోలేదు. టీడీపీ-బీజేపీ కూటమికి మద్దతుగా వరంగల్‌లో కేసీఆర్‌పై పవన్ చేసిన కామెంట్లకు కేసీఆర్ అదేస్థాయిలో కౌంటర్ ఇచ్చారు. కానీ ఇప్పుడు అదంతా గతం... ప్రస్తుత లెక్కంటంటే పాత ప్రత్యర్థులు మిత్రులుగా మారారని కేసీఆర్-పవన్ భేటీ సంకేతాలిస్తుంది.

2019 ఎన్నికల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో పోటీ చేస్తానని పవన్ ప్రకటించారు. ఇప్పటికే ఏపీలో ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్న పవన్ తెలంగాణలో ఇంకా ఖాతా తెరవలేదు. అయితే తెలంగాణలోనూ పవన్‌కు మంచి ఫాలొయింగ్ ఉంది. దీంతో రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్‌తో కలిసి వెళ్తే.. పదుల సంఖ్యలో అసెంబ్లీ స్థానాలు, రెండు-మూడు పార్లమెంట్ స్థానాలు దక్కుతాయని జనసేన భావన. మరోవైపు తెలంగాణలో తెలుగుదేశం కార్యకర్తలను సైతం తన వైపునకు తిప్పుకునేందుకు పవన్ స్కెచ్ గీస్తున్నారు. రాష్ట్ర విభజన సమయంలో కేసీఆర్‌పై ఆంధ్ర ప్రాంతంలో వ్యతిరేకత ఉన్నా.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అటు ఆంధ్రలోనూ కేసీఆర్ అభిమానుల్ని సంపాదించుకున్నారు. ఈ లెక్కన కేసీఆర్‌తో భేటీ తెలంగాణతో పాటు అటు ఆంధ్రలోనూ తమకు కలిసొస్తుందని జనసేన కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు
ఏపీ సమాచార శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు



అనంతపురం, సూర్య బ్యూరో : రాయదుర్గం నియోజకవర్గం డి.హిరేహాల్ మండలంలోని ఓబుళాపురం గ్రామంలో మంగళవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో సమాచార, పౌర సంబంధాలు మరియు గ్రామీణ గృహ నిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు పాల్గొన్నారు. మొదట వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించిన అనంతరం మంత్రి అధికారులు, ప్రజలచే జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. సాధికార మిత్రలు ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని మంత్రి సూచించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను సర్పంచ్ సభలో మంత్రి వివరించారు. పింఛన్లు, రైతు రుణ మాఫీ, ఎన్టీఆర్ ఇళ్ళు ఇలా అనేక సంక్షేమ పథకాలను అర్హులకు అందజేసేందుకు జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు.

మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత
ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు



విశాఖపట్నం, సూర్య బ్యూరో : పాయకరావుపేట నియోజకవర్గం, నక్కపల్లి మండలం, నక్కపల్లి పంచాయితీలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు పాల్గొన్నారు. జన్మభూమి కార్యక్రమంలో అర్హులైన వారికి ఫెన్షన్లు, డ్వాక్రా సంఘాలకు రుణాలు, రైతులకు ట్రాక్టరలు, మత్సకారులకు వలలను ఆర్థిక మంత్రి యనమల పంపిణీ చేశారు. ప్రజాసమస్యల పరిష్కరించడానికే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది. రహదార్ల నిర్మాణం, ప్రజారోగ్యం, సాగు, త్రాగు నీటి కల్పనకు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని యనమల రామకృష్ణుడు తెలిపారు. రాష్ట్రంలో విచిత్రకరమైన ప్రధానప్రతిపక్షం ఉందని, ప్రభుత్వం ఎదైనా పనిచేయకపోతే ప్రతిపక్షం ప్రశ్నించాలి కానీ పని చేస్తున్న ప్రభుత్వాన్ని పనిచేయవద్దని కోరే ప్రధానప్రతిపక్షం మన రాష్ట్రంలో ఉందని యనమల రామకృష్ణుడు వ్యాఖ్యానించారు. 2019లోగా పోలవరం పూర్తి చేసి విశాఖపట్నం జిల్లా ప్రజలకు త్రాగు, సాగునీరు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని యనమల అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే పక్కాగృహనిర్మాణం పథకం చేపట్టడం జరిగిందని, కేంద్రప్రభుత్వం సహకారంతో పేదవారందరికి ఇల్లు కట్టిస్తున్నామని యనమల రామకృష్ణుడు అన్నారు.

జనవరి 6న ఢిల్లీకి ఏపీ ఎంపీలు
ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు




విశాఖపట్నం,సూర్యప్రతినిధి: రాష్ట్రానికి చెందిన ఎంపీలంతా ఈ నెల 6న ఢిల్లీలో ప్రధానమంత్రిని కలుస్తామని ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు చెప్పారు. మంగళవారం సూర్యప్రతినిధితో మాటాడుతూ తన రాష్ట్రానికి రావాల్సిన వివిధ ప్రాజెక్టులపై ప్రధానిని కలిసి నిధుల మంజూరుకు ఒత్తిడి తెస్తామన్నారు. అలాగే రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులపై రాజీ లేని పోరాటం చేస్తామన్నారు. కొత్త సంవత్సరంలో పెండింగ్ అంశాలు, విభజన హామీలు, రైల్వే జోన్, పోలవరం ప్రాజెక్టు నిధులు, రాజధాని నిర్మాణ విషయమై ప్రధానితో చర్చిస్తామని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో అనకాపల్లి-ఆనందపురం రోడ్డు విస్తరణ, విశాఖ రైల్వే జోన్, తుని-కొత్తవలస వయా నర్సీపట్నం రైల్వే లైన్ సర్వేపై ప్రస్తావించడం జరిగిందన్నారు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థను ప్రైవేటుపరం కానివ్వకుండా చూడాలని కోరినట్టు చెప్పారు. జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల వద్దకే నేరుగా పరిపాలన అందించే దిశగా ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

7న ముఖ్యమంత్రి కర్నూలు రాక
సిద్ధాపురం పథకం ప్రారంభోత్సవం

కర్నూలు ,సూర్యప్రతినిధి: ఆత్మకూరు మండల పరిధిలోని సిద్ధాపురం గ్రామంలో నిర్మించిన సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి ఈనెల 7వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ ఎస్.సత్యనారాయణ తెలిపారు. దీంతోపాటు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో సీఎం పాల్గొననున్నారని చెప్పారు. ఈ ఎత్తిపోతల పథకం కింద 23,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు.

గల్ఫ్ బాధితులకు రూ.6లక్షల పరిహారం
గవర్నర్ నరసింహన్‌తో బీజేపీ నేతల మొర



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ ఇఎస్ఎల్. నరసింహన్‌ను తెలంగాణ బీజేపీ నేతలు మంగళవారం కలిశారు. అనంతరం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ ఎన్ఆర్ఐ పాలసీ తీసుకొస్తామని టీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టిందని, ఇంత వరకు ఆ పాలసీ తీసుకురాలేదని చెప్పామని, గల్ఫ్ బాధితుల కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని, గల్ఫ్‌లో మరణించిన వారి కుటుంబాలకు రూ. 6 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారికి డబ్బులు తిరిగి ఇప్పించాలని, భూమి లేని కార్మికులకు భూమిని కేటాయించాలని కోరినట్లు లక్ష్మణ్ పేర్కొన్నారు.

శత్రువులు మిత్రులయ్యారు
కేసీఆర్‌తో పవన్ కలయికపై కోదండరాం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా పవన్ కళ్యాణ్‌కు కలిసే అవకాశం ఇచ్చారంటే శత్రువులు మిత్రులు అయ్యారని అర్థమని జేఏసీ చైర్మన్ ప్రొ. కోదండరాం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కలసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అప్తులు శత్రువులుగా.. శత్రవులు అప్తులుగా మారారని వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ మాటల్లో నిలకడ లేదని అన్నారు. మొన్న తిట్టుకున్న వాళ్లు.. నిన్న పొగుడుకున్నారని వ్యంగ్యంగా మాట్లాడారు. టెట్ రాసిన ప్రతి అభ్యర్థికి టీఆర్‌టీ రాసే అవకాశం ఇవ్వాలని సీఎస్‌ను కోరినట్లు చెప్పారు. కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని మార్చాలని, ఆంధ్రప్రదేశ్‌లో పని చేస్తున్న తెలంగాణ ఉద్యోగులను వెనక్కు తీసుకురావాలని కూడా కోరినట్లు వెల్లడించారు. భవిష్యత్‌లో రాష్ట్రానికి విద్యుత్ తిప్పలు తప్పవని అన్నారు.



సామాజిక అంశాలకు పెద్దపీట : జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం, సూర్య బ్యూరో : కృష్ణా జిల్లా మచిలీపట్నం నియోజకవర్గంలోని 1వవార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో న్యాయ, క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. జన్మభూమి ఐదోవిడతలో భాగంగా 1వవార్డు హౌసింగ్ బోర్డ్ లైబ్రరీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతో మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి,హామీలు అమలుపై మంత్రి చర్చించారు. జన్మభూమి కార్యక్రమంలో సామాజిక అంశాలకే పెద్దపీట వేస్తామన్నారు. మచిలీపట్నం 1వార్డ్ లో ఐదవ విడత జన్మభూమి- మాఊరు కార్యమంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని, తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రతి నెల రేషన్ బియ్యంను 4 నుంచి 5 కేజీలకు పెంచామన్నారు. దేశంలో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. రూ.24 వేల కోట్లతో రైతురుణ ఉపశమనం చేయడం జరిగిందని, వేలకోట్ల ఆర్థికలోటులో కూడా ప్రతి ఏటా రూ.65 వేల కోట్లు సంక్షేమ రంగంపై వ్యయం చేయడం సాహసోపేతమన్నారు. అసంఘటిత కార్మికులకు చంద్రన్న భీమా పథకాన్ని అమలు చేస్తున్నామని, రూ. 10 వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ ను తొలిసారిగా దేశంలో ప్రవేశ పెట్టిన ఘనత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికే దక్కుతుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో అవినీతి మంత్రి యనమల రామకృష్ణుడు



విశాఖపట్నం,సూర్యప్రతినిధి: గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణ పథకంలో అవినీతి జరిగిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. నక్కపల్లిలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి మావూరు గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రూ. 53లక్షలతో నిర్మించిన ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం జియోట్యాగింగ్ ద్వారా సర్వే చేపడితే ఈ అవినీతి బయటపడిందన్నారు. దీనివిలువ రూ.6వేల కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతుల ఆధారం గానే రానున్న బడ్జెట్‌ను తయారు చేస్తామని తెలిపారు. ఈ బడ్జెట్ విలువ రూ.1.56లక్షల కోట్లు ఉంటుందన్నారు. మరోవైపు నిరుద్యోగ భృతికి సంబంధించి విధివిధానాలు జరుగుతున్నాయని త్వరలోనే సీఎం అమలు చేయనున్నట్లు వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నా పాదయాత్రలు ఎందుకు చేస్తున్నారో తెలియటం లేదని ప్రతిపక్షాల మాటలను పట్టించుకునే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే అనిత, పాల్గొన్నారు.

జనవరి నెలాఖరున
రాష్ట్రానికి రాహుల్ రాక

- ఏ సర్వే ఫలితం చూసినా కాంగ్రెస్‌దే అధికారం
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే 70 స్థానాలు మావే
- సంక్రాంతి తరువాత కాంగ్రెస్‌లో భారీగా చేరికలు
- త్వరలో దళిత, గిరిజన, బీసీల ఆత్మ గౌరవ సభ
- టీ-పీసీసీ కార్యవర్గంలో భారీగా మార్పులు
- 24 గంటల విద్యుత్ సరఫరా కాంగ్రెస్ ఘనతే
- టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఏఐసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరువాత రాహుల్‌గాంధీ ఈనెలఖారున రాష్ట్రంలో తొలిసారిగా పర్యటించే అవకాశాలున్నాయని టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిసారు. మంగళవారం ఆయన గాంధీభవన్‌లో విలేకర్లతో ఇష్టాగోష్టిగామాట్లాడుతూ త్వరలోనే దళిత, గిరిజన బీసీల ఆత్మ గౌరవ సభ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణలో దళిత, గిరిజన, బడుగు వర్గాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఆత్మగౌరవ నినాదంతో తెలంగాణ కోసం అన్ని వర్గాల ప్రజలు పోరాడారో, అప్రజలకే రాష్ట్ర విభజన అనంతరం అన్యాయం జరుగుతోందని, అవమానాలు జరుగుతున్నాయన్నారు. ఏఐసిసి నుంచి డీసీసీ వరకు త్వరలోనే పార్టీ పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోడం జరుగుతుందని ఉత్తమ్ అన్నారు. టీ-పీసీసీ కార్యవర్గంలోను కూడా భారీ ప్రక్షాళన ఖాయమన్న ఆయన, అనుభవమున్న వారిని, కొత్త వారికి కలుపుకుని నూతన కార్యవర్గ రూపకల్పనకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

సర్వేలన్నీ కాంగ్రెస్‌కే అనుకూలం : రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారన్న ఉత్తమ్, ప్రస్తుతం ఏ సర్వే చూసినా కూడా కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని చెబుతోందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ సొంతంగా చేయించుకున్న సర్వే ఫలితాలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే 70కి పైగా స్థానాల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారన్నారు. రానున్నా ఎన్నికలు నాటికి రాజకీయపరిస్థితులు మరింత మారి, ఎక్కువ స్థానాలు గెలిచే అవకాశాలున్నాయన్నారు.

టిఆర్ ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమయిందన్నారు. పార్టీలో ప్రతి రోజు పెద్ద ఎత్తున వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు చేరుతున్నారని సంక్రాంతి ముందు మంచి రోజులు లేవని, సంక్రాంతి తరువాత ఇతర పార్టీల నుంచి చేరిక భారీగా చేరికలు ఉంటాయన్నారు. టిఆర్ఎస్ పార్టీ పెద్ద నాయకులు, పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా తమతో టచ్‌లో ఉన్నారని చెప్పారు. తెలంగాణతోపాటు దేశంలో 26 రాష్ట్రాల్లో విద్యుత్ మిగులుతో ఉందని అది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన విద్యుత్ ఉత్పత్తి వల్లనే సాధ్యమయిందన్నారు. కేసిఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క యునిట్ కూడా కొత్తగా ఉత్పత్తి చేయలేదని పేర్కొన్నారు. అలాంటప్పుడు కేసిఆర్ ఎలా 24 గంటల విద్యుత్తు ఇవ్వగలుగుతున్నారని న్నారు. దేశంలో ప్రైవేట్ విద్యుత్ ప్లాంట్లు చాల వరకు ఉత్పత్తి చేస్తున్నాయని దాదాపు 50 వేల మెగా వాట్ల విద్యుత్ ఇప్పుడు అందుబాటులో ఉందని, అసలు డిమాండ్ లేదని కొనడానికి ఎవరు ముందుకురావడం లేదన్నారు. దీంతో తెలంగాణలో 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెప్పి, ముఖ్యమంత్రి కోట్లాది రూపాయలు వ్యయం చేసి ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. జైపూర్, భూపాల్ పల్లి, జూరాల, పులిచింతల తదితర విద్యుత్ ప్రాజెక్టుల ఎవరి హయాంలో నిర్మాణం జరిగిందో తెలంగాణ ప్రజలకు తెలుసునని అన్నారు. సినీనటుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు విద్యుత్ ప్రాజెక్టులపైన ఎలాంటి అవగాహన లేదని, ఆయన ఏది తెలుసుకోకుండా ముఖ్యమంత్రి బాగా పనిచేస్తున్నారని అంటున్నారన్నారు. 24 గంటల విద్యుత్ ఒక్క తెలంగాణలోనే కాదు 26 రాష్ట్రాల్లో ఇస్తున్నారని గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ అన్ని విషయాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని హితవు పలికారు.

రాహుల్ కు టీ-పీసీసీ కార్యవర్గం శుభాకాంక్షలు : ఏఐసిసి అధ్యక్షులుగా రాహుల్ గాంధీ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ టీ-పీసీసీ కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవ తీర్మాణం చేసింది.

ఈ సమావేశానికి మాజీ కేంద్ర మంత్రులు జైపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు సంపత్ కుమార్, రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు మల్లు రవి, ముఖ్య అధికార ప్రతినిధి దాసోజు శ్రవన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శారద, కోశాధికారి గూడురు నారాయణ రెడ్డిలతోపాటు ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డిసిసి అధ్యక్షులు, అనుబంధ సంఘాల చైర్మన్లు పాల్గొన్నారు. గాంధీభవన్‌లో ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన టిపిసిసి కార్యవర్గ సమావేశం జరిగింది. అంతకుముందు ఏఐసీసీ ఇంచార్జ్ ఆర్సీ కుంతియా కుంటియా నేతృత్వంలో పార్టీ ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఈసమావేశానికి ఉత్తమ్, కార్య నిర్వాహక అధ్యక్షుడు భట్టి విక్రమార్క, సీఎల్పీ నేత జానారెడ్డి, మండలి విపక్ష నేత షబ్బీర్ అలీ, మాజీ పీసీసీ అధ్యక్షులు వి.హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, మాజీ కేంద్ర మంత్రులు సర్వే సత్యనారాయణ, బలరాం నాయక్, మాజీ స్పీకర్ సురేశ్ రెడ్డిలు హాజరయ్యారు.

బ్యాంకు పరిశీలనలోనే రుణ దరఖాస్తు
విజయసాయిరెడ్డి ప్రశ్నకు అరుణ్ జైట్లీ జవాబు



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి అవసరమైన రుణం కోసం ఆ రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న దరఖాస్తు ప్రపంచ బ్యాంకు పరిశీలనలో ఉందని ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ చెప్పారు. రాజధాని నగరం అభివృద్ధి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేందుకు రూ.3.324 కోట్ల రుణం కోరుతూ ఏపీ ప్రభుత్వం దరఖాస్తు పెట్టుకుందన్నారు. రుణం మంజూరు విషయంలో ప్రపంచ బ్యాంకు ప్రారంభించిన అధ్యయనం, మదింపు ప్రాథమిక దశలో ఉందన్నారు. ప్రాజెక్టు మదింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత రుణానికి సంబంధించిన సంప్రదింపులు ప్రారంభమవుతాయని, ఈ సంప్రదింపుల ప్రక్రియ పూర్తయ్యాకనే రుణాన్ని మంజూరు చేస్తుందని ఆయన చెప్పారు. రాజ్యసభలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా జవాబు ఇచ్చారు. కేంద్ర మార్గదర్శకాల ప్రకారం జనరల్ కేటగిరీ రాష్ట్రాలు ప్రపంచ బ్యాంకు వంటి బహుముఖ ఆర్థిక సంస్థల నుంచి పొందే ఆర్థిక సహాయం మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 70 శాతం మించకూడదన్నారు. మిగిలిన 30 శాతం రాష్ట్ర ప్రభుత్వం తన సొంత వనరుల నుంచే సమకూర్చుకోవలసి ఉంటుందని తెలిపారు. ప్రాజెక్టు ప్రారంభించిన తర్వాత జరిగే ఖర్చును రుణంలో భాగంగా ప్రపంచ బ్యాంకు నియమిత కాలపరిమితి ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిస్తూ వస్తుందని వివరించారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి
ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్




విజయవాడ, సూర్య బ్యూరో : ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట వైద్య ఆరోగ్య శాఖా మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. జన్మభూమి-మావూరు కార్యక్రమం సందర్భంగా కైకలూరు నియోజకవర్గం వేమవరప్పాడు, మండవల్లి, తామరకొల్లు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభలో మంగళవారం మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ప్రేద వాడు ఆర్థికంగా అభివృద్ధి చెందా లన్నదే జన్మభూమి మావూరు లక్ష్యం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారన్నారు.

అయ్యప్ప సొసైటీ అండర్ పాస్

- నేడు ప్రారంభించనున్న రాష్ట్ర మంత్రి కె.టి.రామారావు
- ఇక ట్రాఫిక్ క్లియర్
- రూ.44.30కోట్ల వ్యయం
- 450 మీటర్ల భూగర్భ రహదారి నిర్మాణం
- అందుబాటులోకి ఎస్.ఆర్.డి.పి. మొదటి ప్రాజెక్ట్





హైదరాబాద్, సూర్య ప్రధాన ప్రతినిధి: వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం (ఎస్.ఆర్.డి.పి)లో భాగంగా అయ్యప్ప సొసైటి జంక్షన్ వద్ద చేపట్టిన అండర్ పాసును రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కె.టి. రామారావు బుధవారం నాడు 10 గంటలకు ప్రారంభించనున్నారు. దాదాపు 44.30కోట్ల రూపాయల వ్యయంతో 450 మీటర్ల పొడవునా చేపట్టిన భూ అంతర్గత రహదారి (అండర్పాస్) నిర్మాణం పనులు రికార్డు సమయంలో పూర్తి చేసి నగరవాసులకు అందుబాటులోకి తేవడానికి జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్ విభాగం ఇంజనీర్లు అహర్నిశలు కృషిచేశారు. ఈ 44.30కోట్ల రూపాయల వ్యయంలో యుటిలిటీస్ తరలింపు కూడా ఉన్నాయి. అయ్యప్ప సొసైటీ మార్గంలో 220 మీటర్లు, కొండాపూర్ వైపు 160మీటర్ల పొడవునా నిర్మించే ఈ అండర్పాస్ 7మీటర్ల క్యారేజ్ వేతో కలుపుకొని మొత్తం 10మీటర్ల వెడల్పుతో చేపట్టారు. కొండాపూర్ నుండి అయ్యప్ప సొసైటీ మార్గంలో రెండు లేన్లుగా దీనిని నిర్మించారు. ఈ భూగర్భ రహదారి నిర్మాణ పనుల పురోగతిని నగర మేయర్ బొంతు రామ్మోహన్ పలుమార్లు సందర్శించి పనులను వేగవంతం అయ్యేలా సమీక్షించారు. అయ్యప్ప జంక్షన్ మార్గంలో ప్రస్తుతం గంటకు 9వేల వాహనాలు ప్రయాణిస్తున్నాయి. 2035 సంవత్సరం నాటికి ఈ వాహనాల సంఖ్య గంటలకు 19వేలకు చేరుతుందని అంచనా 2016 ఆగస్టు 8న ప్రారంభమయిన ఈ అండర్ పాస్ నిర్మాణ పనుల పూర్తికి 2018 మార్చి వరకు గడువు ఉన్నా మరింత ముందుగానే పూర్తి కావాల్సి ఉండగా ఈ మార్గంలో ఉన్న 132 కె.వి విద్యుత్ టవర్లు, విద్యుత్ లైన్లను తొలగించడంలో జాప్యం అయ్యింది. ఈ 132 కె.వి విద్యుత్ టవర్లు, హెచ్.టి విద్యుత్ లైన్లను తొలగించడానికి ట్రాన్స్‌కోకు అవసరమైన నిధులు ముందుగానే జీహెచ్ఎంసీ డిపాజిట్ చేసినప్పటికీ 2017 మే మాసంలో పూర్తిచేయాల్సిన పనులను 2017 అక్టోబర్ 3వ తేదీన ట్రాన్స్‌కో పూర్తిచేసింది. దీంతో పాటు ఇటీవల నగరంలో కురిసిన భారీ వర్షాల వల్ల అండర్ పాస్ నిర్మాణ పనులకు దాదాపు పదిరోజులు నిలిచిపోయాయి. అయినప్పటికీ ట్రాన్స్‌కో పూర్తిచేసిన విద్యుత్ లైన్ల మార్పిడి అనంతరం మరో ఐదు నెలల గడువు ఉన్నప్పటికీ డిసెంబర్లో అయ్యప్ప సొసైటీ అండర్పాస్ పనులను పూర్తి చేసినట్టు జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి తెలిపారు.

అండర్పాస్ ప్రత్యేకతలు : అండర్పాస్ మొత్తం పొడవు 450 మీటర్లు, ★ 70 మీటర్ల పొడవు క్లోజ్డ్ బాక్స్ ★ 380 మీటర్ల విస్తీర్ణంలో అప్రోచ్ రోడ్లు ★ కొండాపూర్ నుండి అయ్యప్ప సొసైటీ వరకు రెండు లైన్ల రహదారి ★ 70 మీటర్ల పొడవునా చేపట్టాల్సిన క్యాష్ బ్యారియల్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి ★ ఈ అండర్ పాస్ నిర్మాణం ప్రారంభంతో మాదాపూర్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులకు గణనీయంగా తగ్గనుంది.

“ట్రంప్ తాజా హెచ్చరిక అధిక సంఖ్యాక భారతీయులకు ఆనందం కలిగించవచ్చు. కాని ట్రంప్ ట్వీట్‌లకు, వాస్తవ పరిస్థితులలో అమెరికా అనుసరిస్తున్న విధానానికి మధ్య తరచు అంతరం ఉంటుంటుంది. అంతే కాదు. పాకిస్తాన్‌ను అమెరికన్ ప్రభుత్వం వేలెత్తి చూపుతుండడం, ఆ ప్రభుత్వాన్ని బుజ్జగించడానికి పాక్ ప్రభుత్వం సాధ్యమైన కనీస చర్యలు తీసుకోవడం, ఆ తరువాత ఆ రెండు దేశాల మధ్య అనుబంధం ఎటువంటి మార్పూ లేకుండా కొనసాగడం పరిపాటిగా మారింది. మరి ట్రంప్ హయాంలో పరిస్థితులు ఏమైనా మారుతాయా అన్నది వేచి చూడవలసి ఉంటుంది. అయితే, అమెరికా అధ్యక్షుని ఆగ్రహావేశాల వెల్లడికి మించి ట్రంప్ ట్వీట్‌ను పరిగణనలోకి తీసుకోవచ్చని భావించేందుకు కొన్ని కారణాలు లేకపోలేదు. మొదటిది – క్రితం సంవత్సరం హక్కానీ నెట్‌వర్క్‌కు వ్యతిరేకంగా అమెరికా, పాకిస్తాన్ కలసి పని చేశాయి. దానితో ట్రంప్ అక్టోబర్‌లో పాకిస్తాన్‌పై ప్రశంసలు కురిపించారు.”

పాక్‌కు హెచ్చరిక చాలా?

ఉగ్రవాదులకు, ఉగ్ర సంస్థలకు స్వర్గధామంగా మారిన పాకిస్తాన్‌కు అగ్రరాజ్యం అమెరికా నుంచి మరొక హెచ్చరిక జారీ అయింది. ఉగ్రవాదానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నందుకు పాకిస్తాన్‌ను తీవ్ర స్థాయిలో తూర్పారబట్టుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2018 సంవత్సరానికి స్వాగతం పలికారు. ఉగ్రవాదానికి పాక్‌కు మద్దతుకు నిరసన సూచకంగా ఆ దేశానికి తమ ఆర్థిక సహాయాన్ని నిలిపివేస్తామని ట్రంప్ తన ట్విటర్ ఖాతాలో ప్రకటించారు. గత 15 సంవత్సరాల నుంచి పాకిస్తాన్‌కు తమ దేశం తెలివితక్కువగా నిధులు అందించిందని ఆయన తెలియజేశారు. సుమారు 33 బిలియన్ డాలర్లకు పైగా అమెరికా ఇచ్చిందని, కానీ పాక్ మాత్రం తమ దేశాన్ని మోసం చేస్తూ అసత్యాలు చెప్పిందని ట్రంప్ తన ట్విట్టర్ ఖాతాలో పేర్కొన్నారు. తమ దేశ నేతలను పాక్ అజ్ఞానులని అనుకుంటోందని, పాక్ ఉగ్రవాదులకు స్వర్గధామంగానే ఉందని, ఇక ఆ దేశవు ఆటలు సాగబోవని అన్నారు. ట్రంప్ తాజా హెచ్చరిక అధిక సంఖ్యాక భారతీయులకు ఆనందం కలిగించవచ్చు. కాని ట్రంప్ ట్వీట్‌లకు, వాస్తవ పరిస్థితులలో అమెరికా అనుసరిస్తున్న విధానానికి మధ్య తరచు అంతరం ఉంటుంటుంది. అంతే కాదు. పాకిస్తాన్‌ను అమెరికన్ ప్రభుత్వం వేలెత్తి చూపుతుండడం, ఆ ప్రభుత్వాన్ని బుజ్జగించడానికి పాక్ ప్రభుత్వం సాధ్యమైన కనీస చర్యలు తీసుకోవడం, ఆ తరువాత ఆ రెండు దేశాల మధ్య అనుబంధం ఎటువంటి మార్పూ లేకుండా కొనసాగడం పరిపాటిగా మారింది. మరి ట్రంప్ హయాంలో పరిస్థితులు ఏమైనా మారుతాయా అన్నది వేచి చూడవలసి ఉంటుంది. అయితే, అమెరికా అధ్యక్షుని ఆగ్రహావేశాల వెల్లడికి మించి ట్రంప్ ట్వీట్‌ను పరిగణనలోకి తీసుకోవచ్చని భావించేందుకు కొన్ని కారణాలు లేకపోలేదు. మొదటిది – క్రితం సంవత్సరం హక్కానీ నెట్‌వర్క్‌కు వ్యతిరేకంగా అమెరికా, పాకిస్తాన్ కలసి పని చేశాయి. దానితో ట్రంప్ అక్టోబర్‌లో పాకిస్తాన్‌పై ప్రశంసలు కురిపించారు. కాని హక్కాని నెట్‌వర్క్ రావల్పిండిలో తాలిబన్ అనుబంధ సంస్థలకు అత్యంత సన్నిహితంగా ఉంటుంటుంది. కనుక అమెరికా, పాకిస్తాన్ మధ్య ఆదిలో కనిపించిన ఆ సౌహార్ద్రం ఇప్పుడు మటుమాయమైంది. రెండవది – ఆఫ్ఘనిస్తాన్‌లో తమ సైనికుల సంఖ్యను పెంచాలన్న అమెరికా ప్రభుత్వ నిర్ణయం వల్ల ఆ దేశం తాలిబన్‌కు, తద్వారా తాలిబన్ ప్రధాన మద్దతుదారు పాకిస్తాన్‌కు నేరుగా ప్రత్యర్థి అవుతోంది. మూడవది – పాకిస్తాన్ పట్ల అమెరికన్ విధానాలు విఫలం అయ్యాయని, కఠిన వైఖరి అవలంబించవలసిన అగత్యం ఉందని బాహాటంగా తమ మనోగతాన్ని వినిపించిన సీనియర్ జనరల్‌లు, సిబ్బంది అనేక మంది ట్రంప్ ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్నారు. ఇక చివరగా పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయాన్ని మరింతగా తగ్గించడం అమెరికా ఇటీవలి కాలంలో అనుసరిస్తున్న విధానానికి అనుగుణంగా ఉంటుంది. పాకిస్తాన్‌కు అమెరికా అందజేస్తున్న సైనిక సహాయం 2012లో 849 మిలియన్ డాలర్ల స్థాయిని చేరింది. అది అప్పటి నుంచి 322 మిలియన్ డాలర్లకు పడిపోయింది. మొత్తం మీద పాకిస్తాన్‌కు అమెరికా ఆర్థిక సహాయం 2012లోని 2.6 బిలియన్ డాలర్ల నుంచి క్రితం సంవత్సరం 250 మిలియన్ డాలర్లకు తగ్గిపోయింది. విదేశాలకు ఏవిధంగానైనా ఆర్థిక సహాయం అందజేయడం పట్ల అమెరికన్ అధ్యక్షునికి ఉన్న అయిష్టతను పరిగణనలోకి తీసుకుంటే పాక్‌కు ఆర్థిక సాయం తగ్గింపు కొనసాగుతుందనుకోవచ్చు.

ఇది ఇలా ఉండగా, ట్రంప్ వ్యాఖ్య లపై పాక్ మండిపడింది. దీనిపై స్పందించిన పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ ప్రపంచానికి అసలు వాస్తవాన్ని తెలియజేస్తామని చెప్పారు. ఇదే విషయమై పాక్ రక్షణ శాఖ మంత్రి ఖుర్రమ్ దస్తగిర్ ఖాన్ మాట్లాడుతూ, అమెరికాకు తాము ఉచితంగా భూమిని ఇచ్చామని, సైనిక స్థావరాలను, ఇంటలిజెన్స్ వర్గాలను అమెరికా వాడుకుందని, 16 సంవత్సరాలుగా తమ సాయాన్ని తీసుకుంటూనే, తమపై అపనమ్మకాన్ని పెంచుకున్న అమెరికా ఇప్పుడు దూషణలకు దిగు తోందని ఆరోపించారు. పాకిస్తానీలను హత్యలు చేస్తున్న సీమాంతర ఉగ్రవాద స్వర్గధామాలను అమెరికా విస్మరించిందని, భారత్ పేరు చెప్పకుండా ఖుర్రమ్ ఆరోపించారు. ఆఫ్గనిస్తాన్‌లో విఫలమైన అమెరికా తమ వైఫల్యాన్ని పాక్‌పై నెట్టేందుకు చూస్తోందని మరొక మంత్రి మరియమ్ ఔరంగజేబ్ తీవ్ర ఆరోపణలు చేశారు.

అయితే, ఇస్లామాబాద్‌లో వాషింగ్టన్ మాట చెల్లిన రోజులు గతించాయని గ్రహించడం ముఖ్యం. ఎందుకంటే ఆ విషయంలో అమెరికా స్థానాన్ని చైనా క్రమంగా ఆక్రమిస్తోంది. ప్రస్తుతం పాకిస్తాన్ సైనిక పరికరాలలో 60 శాతం నుంచి 70 శాతం వరకు చైనా సమకూరుస్తోంది. పాకిస్తాన్‌లో చైనా పెట్టదలచిన 60 బిలియన్ డాలర్ల పెట్టుబడితో పోలిస్తే అమెరికా ఇవ్వబోయే సాయం అత్యల్పం అవుతుంది. గత ఏడాదిన్నర కాలంలో పాకిస్తాన్ రూపాయికి దన్నుగా బ్యాంక్ ఆఫ్ చైనా సమకూర్చిన నిధులు 2016లో పాకిస్తాన్‌కు అమెరికా అందజేసిన మొత్తం ఆర్థిక సాయం కన్నా చాలా ఎక్కువ. అంతే కాదు. చైనా ప్రభుత్వం పాకిస్తాన్‌పై ఈగ వాలనివ్వడం లేదు. పాకిస్తాన్‌పై ఎవరు ఆరోపణలు, విమర్శలు చేసినా చైనా వెంటనే రంగంలోకి దిగి ఆ దేశాన్ని సమర్థిస్తోంది. 26/11 ముంబయి ఉగ్ర దాడి సూత్రధారుడు, లష్కరే తాయిబా, జెయుడి అధినేత హఫీజ్ సయీద్‌పై ఐక్యరాజ్య సమితి ఆంక్షలు విధించకుండా చైనా అడ్డుకుని పాకిస్తాన్‌కు మేలు చేసింది. పాక్ విషయంలో అలా వ్యవహరించడంలో చైనాకు స్వార్థం కూడా ఉన్నది. భారీ పెట్టుబడితో సిపిఇసి, ఒబిఒఆర్ వంటి పథకాలను పాకిస్తాన్‌లో చేపట్టిన చైనాకు వాటికి అవరోధం కలగడం ఏమాత్రం ఇష్టం లేదు.

కాగా, అమెరికా, పాకిస్తాన్ మధ్య నెలకొనే ఎటువంటి ఘర్షణ వాతావరణమైనా భారత్‌కు సానుకూలమైనదే. అయితే, రావల్పిండిలోని జనరల్‌లు విజ్ఞతతో వ్యవహరించేలా చేయాలని ట్రంప్ ప్రభుత్వం వాంఛిస్తున్నట్లయితే పాకిస్తాన్‌కు గల ‘నాటోయేతర ప్రధాన మిత్ర పక్షం’ హోదాను తొలగించడం వంటి చర్యలు తీసుకోవడం, ఆర్థిక సాయాన్ని తగ్గించడం మించి కచ్చితమైన వైఖరి అవలంబించడం అవసరం.

గిరిజన తెగల నడుమ విచ్ఛిన్నశక్తులు

గుగులోతు శంకర్‌నాయక్, వ్యవస్థాపక అధ్యక్షుడు.
తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం 9908817986

- ఉద్దేశ పూర్వకంగానే లంబాడీలపై దాడులు
- రాజ్యాంగ హక్కుల్ని కాలరాసే ప్రయత్నాలు
- పదవులు అనుభవించినన్నాళ్లూ గుర్తుకురాని కులాలు
- లంబాడీల అభివృద్ధికి అడుగడుగునా అడ్డంకులు
- షెడ్యూల్డు తెగల నుంచి తొలగించేలా కుతంత్రాలు



ఎన్నో ఏళ్ళుగా లంబాడీలు గోండు, కోయలు కలిసి అన్నదమ్ములుగా ఉన్నారు. అయితే ఇటీవల కాలంలో గిరిజన లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా లంబాడీలు ఎస్టీ జాబితాలో ఏదో అక్రమంగా చేర్చినట్లు, డా.బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఉల్లఘించి నట్లు గోండు, కోయ తెగల నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారు.చట్టసభలలో పని చేసిన మాజీ ఎంఎల్ఏలు సోయాం బావురావు, సక్కు లాంటివారు రాజ్యాంగాన్ని అపహాసము చేసే విధంగా మాట్లాడం సిగ్గుచేటైన విషయం.

ఈ క్రమంలోనే ఈ మధ్యకాలంలో ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్ కొమరం భీం మ్యూజియంలో లంబాడీలు ఎంతో పవిత్రంగా భక్తి శ్రద్ధలతో పూజించే లంబాడీ వేషధారణతో ఉన్న ‘సాంకీమాత’ భవాని విగ్రహాన్ని సాయం బావురావు, ఆత్రసకు దగ్గర వుండి తమ అనుచరులు దగ్ధం చేశారు. నిజానికి ఈ మ్యూజియంను తెలంగాణ ప్రభుత్వం గిరిజన జనాభా ప్రకారం కేటాయించిన బడ్జెట్‌లోనే నిర్మాణం చేయడం జరిగింది. అందులో గిరిజనుల అన్ని తెగల సంస్కృతికి సంబందించిన విగ్రహాలను అధికారులు పెట్టడం జరిగింది. ఏ తెగల విగ్రహా లను ముట్టుకొకుండా లంబాడీలకు అతని గౌరవాన్ని అవమానం జరిగే విధంగా దాడి జరిగిన విధానం చూస్తే, ముందస్తు ప్రణాళికతోనే దాడి చేసారన్నది సుస్పష్టం. తమ రాజకీయ స్వార్ధ ప్రయోజనల కోసం అమాయక గిరిజనుల మధ్య ఐక్యమత్యాన్ని దెబ్బతీయడానికి కృతిమ ఉద్యమాన్ని సృష్టించి ఎస్టీ జాబితల నుంచి లంబాడీల తీసివేయాలనే విధంగా గోండు, కొయ్య నాయకులు ఎలాంటి కార్యకలపాలకు పాలపడుతున్నారు. ఈ కృతిమ ఉద్యమానికి ఎవరి ఎవరి అండదండలు ఉన్నాయి. దీనికి ఆర్థిక సహయసహకారాలు అందిస్తున్నా రు? దీని వెనుక ఎవరు ఉన్నారు? అన్నది లంబాడిలకు తెలియంది కాదు.

ఆనాడు తెలంగాణ రాష్ట్రం మాకు వద్దు, గ్యోడువన్ రాష్ట్రం, మన్యసిమ రాష్ట్రం కావాలి అని శ్రీకృష్ణ కమిటికి ఇదే గోండు, కోయ నాయకులు తీర్మాణం చేసి లేఖ ఇచ్చినది, సమఖ్యారాష్ట్ర నాయకులైన కిశోర్‌చంద్రదేవ్, కె.వి.పి. రామచంద్రరావు, కావురి రాయపాటి, కావురి సాంబశివరావు మాటలు విని ఢిల్లీ వెళిల కాంగ్రెస పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి, అప్పటి ప్రధానమంత్రి మనమోహన్‌సింగ్‌కి, రాష్ట్రపతికి కలిసినది ఈ కోయా, గోండు నాయకులే.ఆనాడు సీమాంధ్ర నాయకుల మోచేతి నీళ్ళుతాగి వాళ్ల ప్రలోభాలకు లొంగి మన్యసీమ రాష్ట్ర తెరమీదికి తీసుకువచ్చిన ఈ నేతలు నేడు తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ నిర్మాణం కోసం గిరిజన అభివృద్ధి కోసం ప్రయత్నంక్క జరుగుతున్న తరుణంలో 10% ఎస్టీ రిజ్వవేషన్ సాధించాలని గిరిజన లంబాడీల పోరాటాన్ని తుంగలో తొక్కడానికి తమ రాజకీయ పార్టీ ప్రయోజనం కోసం తమ రాజకీయ భవిష్యత్ కోసం కోయా, గోండు నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారు. గోండు, కోయ నాయకులు కలిసి మెలసి ఉంటున్న లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తీసివేయాలనే కుట్ర పన్నుతున్నారు. అమాయక గిరిజన తెగల మధ్య పంచాయితీ పెట్టిస్తున్నది గండ్ర సుజాత, మాజీ ఎంఎల్ఎ, విద్యాసాగర్ రావు తమ్ముడు, కంట్రాక్టర్ విశ్వ ప్రసాద్‌రావు, ఎబిడిడిసిసి అధ్యక్షుడు మహేష్వర్ రెడ్డి, కె.వి.పి. రామచంద్రరావు అండదండలతో కాంగ్రెస్ నాయకుడు సోయం బావురావు, సక్కులేనన్నది వాస్తవం. ఈ క్రమంలోనే లంబాడీలే వారి రిజర్వేషన్ ఫలాలు, వారి చదువులు, ఉద్యోగాలు మొత్తం దోచుకునట్లు పూర్తిగ అసత్య ప్రచారం చేస్తున్నారు.ఎన్నో ఏళ్ళుగ నాగరిక సమాజానికి దూరంగా ఉన్న లంబాడీలు, రాజకీయంగా, ఆర్థికంగా, సామూహికంగా, విద్యాపరంగా వెనుకబడిన లంబాడీలు మొదటితరం అనుభవించనే లేదు. ఈ రిజర్వేషన్ కూడా గతంలో ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో సక్రమంగా అమలు చేయకపో వటం వాస్తవమే. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తదుపరే లంబాడీలు తాము రిజర్వేషన్ ఫలాలు అనుభవించే దిశగా అడుగువేస్తున్నారు.

గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులపట్ల నిర్లక్షంగా వ్యవహరించడం వల్ల అరకొర ఎస్టీ రిజర్వేషన్ అమలయ్యింది. అందులో కేవలం ఒక శాతం మాత్రమే లంబాడీ తెలగలు అనుభవిస్తున్నాయి. వాస్తవాలని పరిశీలిస్తే, ఇప్పటి వరకు కోయ, గోండు తెగల నాయకులుతో సహా పలు ఎస్టీ తెగల నేతలు మాత్ర మే చట్టసభలకు ఎన్నికయ్యారు. వాళ్లే ప్రజాప్రతినిధులు, ఎంపీ, ఎంఎల్ఎ మంత్రులుగా పరిపాలించారు. ఆసమయంలో కోయ, గోండు ప్రజలు అభి వృద్ధి వైపు అడుగువేయడం లేదంటే అందుకు కారణం ఆయా ప్రజా ప్రతి నిధుల నిర్లక్ష్యమేనని, చెప్పవచ్చును. ఎందుకంటే లంబాడీలు ఏనాడు రాజకీయ అధికారాలను అందుకోలేదు.

తెలంగాణ ప్రాంతం నిజాం ప్రభువుల ఆధినంలో ఆండేది. ఆనాడు హైదరాబాద్ ప్రాంతంలోని ప్రజలను సామాజికంగా అభివృద్ధి చేయడానికి పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలు, రిజర్వేషన్ అమలు చేయలేదు. ఆనాడు మద్రాస్ ప్రాంతము నుంచి విడిపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రాంతము బ్రిటిష్ ప్రభుత్వం ఆధినంలో వుండేది. తెలంగాణ ప్రాంతంతో కలసి సమైక్య ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడిన తరువాత అక్కడి లంబాడి సుగాలీలను రాజ్యాంగంలో 342 ఆర్టికల్ ప్రకారం ఎస్టీ జాబితాలో చేర్చడము జరిగింది. ఆపై తెలంగాణ లంబాడీ కూడా ఒకటే భాష, ఒకటే సాంస్కృతి అని అప్పటి ప్రభుత్వంతో చేసిన పోరాట ఫలితంగా, కేంద్ర నియమించిన 1955 సం.లో లోకూర్ కమిటీ ప్రకారం గిరిజన తెగలకు వుండవలసిన లక్షణాలు అదిమ తెగల లక్షణాలు, భౌగోళికంగా, ఇతర సమాజానికి దూరంగా జీవించడం, ప్రత్యేక సంస్కృతి, భాషా వేషధారణ ఆచార వ్యవహారాలు భిన్నంగా వుండాలి, ఉమ్మడి జీవన విధానం ఆర్థికంగా వెనుకబడి పైన పేర్కొన్న లక్షణాలు తెలంగాణ రాష్ట్రంలో లంబాడీలకు వున్నాయి. కాబట్టి గిరి జనులుగా గుర్తించడము రాజ్యాంగ ప్రకారం 1976 సంవత్సరం108/76 అమండ్గ మెంట్ ప్రకారము ఎస్టీలుగా గుర్తించిన విషయాన్ని నేతలకు తెలియంది కాదు. 1978 సం.లకు ముందు ఐటిడిఏ లకు ప్రభుత్వం 10 వేల కోట్లు పై నిధులు కేటాయించిన ఆ డబ్బు ఎటుపోయినది అభివృద్ధి ఎటుపోయినది? ఆనాడు ఎంత అభివృద్ధి నోచుకున్నదీ వారికి తెలియదా? లంబీడీలను ఎస్టీ జాబితాలో చేర్చకముందు కోయ, గోండులకు రిజర్వేషన్ ఎంత అనేది ఆత్మపరిశీలన చేసుకోవాలి. కాని గోండు, కోయ ప్రజలు కష్టాపడి అభివృద్ధి దిశగా అడుగువేయకుండా? లంబాడీల హక్కులపై దాడులు చేయటం ఎంతవరకు సమంజసం. నేడు రాష్ట్రంలోని జనాభాతో పాటుగా ప్రభుత్వాలు ఐటిడిఏ లకు కేటాయిస్తున్న బడ్జెట్ పెరిగింది. ప్రత్యేక హక్కులు, చట్టాలు ప్రకారమే గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రాజెక్టులు ఏర్పాటు చేయడానికి నిధులు ఉపయోగిస్తున్నారు. నిజానికి ఐటిడిఏ లకు దూరంగా ఉంటున్న లంబాడీలకు తగిన నిధులు అందుబాటుకి రావటంలేదు. అయినా కేవలం రాజకీయ పరంగా తమకు ఓట్లు కుమ్మరించడంలేదన్న కారణంతోనే లంబాడీ ప్రజలను కించపర్చే విధంగా వ్యహరిస్తూ ఉన్నారన్నది సుస్పష్టం. లంబాడీల ఉద్యోగులపై పిల్లలకు పాఠశాలలో, హాస్టల్‌లో నిర్బంధించి ఇబ్బందులకు గురిచేసి బయటికి నేట్టివేసి దాడి చేస్తున్న ఘటనలు ప్రజాస్వామ్యంలో సిగ్గుచేటు. లంబాడీలు షెడ్యూలు కులాల పరిధిలోని వ్యక్తులే. ఈ విషయంలో మీకు ఏమైన అనుమానాలు వుంటే ప్రభుత్వానికి అడగాలి కాని లేనిపోని ఆరోపణలు చేసి రాష్ట్రంలో లంబాడీలు ఏదో బాగుపడినట్లు పత్రికా ప్రకటనలు చేయటం.

లంబాడీ యువతలో నిస్తేజం నింపేందుకు యత్నించడం బాధకరము. రిజర్వేషన్ ప్రక్రియ లంబాడీ లకు అందుబాటులోకి వచ్చిన నాటి నుంచి నిజంగా మీరు చెప్పినట్లు విద్య, ఉద్యోగ రంగాల్లో లంబాడీలు బాగుపడినట్లు చెప్పడం పూర్తి అవాస్తం. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 32,86,983 మంది ఉన్నారు ఇందులో లంబాడీలు 7శాతం ఉండగా, కోయ 1.33%, గోండు 0.84%, ఎరుకుల 0.40%, మిగిలిన తెగలవారు 0.12% ఉన్నారు. అయితే విద్యా, ఉద్యోగరంగాలలో కోయ, గోండు, ఎరుకుల కంటే తక్కువగా లంబాడీలు 4వ స్థానంలో ఉన్న విషయాన్ని ఆరోపణలు చేస్తున్నవారు గమనించాలి. 2.5% కలిగి ఉన్న ఆదివాసీలకు ఒక ఎం.పీ ఉన్నారు. ఇక లంబాడీల 25 లక్షలు కలిగి ఉన్న జనాభాకు ఒక ఎం.పీ. ఉన్నారు. 2.5% ఉన్న ఆదివాసలకు 5 గురు ఎమ్మేల్యేలు ఉన్నారు. 25 లక్షలు ఉన్న లంబాడీలకు ఎమ్మేల్యే ఉన్నారు. ఇంక ఇక్కడ లంబాడీలు రాజకీయ పదవులు లాక్కుకున్నారు. ఇప్పటికైన నిజానికి గుర్తించారా? రాజ్యాంగ ప్రకారంగా గిరిజనులకు రావలసిన హక్కుల సాధన కోసం కలిసి పోరాడుదాం గోండు, కోయ లంబాడీలు అన్న తమ్ముళ్లు గానే జీవిద్దం.రిజర్వేషన్ అనేది ఒక సామాజిక నేపథ్యం. తరతరాలుగా జాతి వివక్షకు గురవుతూ, ఆర్థిక, రాజకీయ సామాజికాభివృద్ధికి దూరంగా ఉన్నవారి మధ్య అంతరాలను తొలగించి వారి అభివృద్ధికి తోడ్పడానికే రిజర్వేషన్ విధానాన్ని ప్రవేశపెట్టారు. షెడ్యూల్డు ట్రైబ్ అనేది ఎవరూ కూడా తమపేటెంట్ హక్కుగా భావించకూడదు. రాజ్యాంగబద్ధంగా ఎస్.టి జాబితాలో ఉన్న వారిని తొలగిం చండి అనే హక్కు ఎవరికీ లేదు

పునరావాసం లేకుండా పోలవరం పూర్తయ్యేనా?

ఘంటా విజయకుమార్, సీనియర్ జర్నలిస్ట్
రైతు పేటవిజయవాడ

- నిరాశ్రయులకు పరిహారం, పునరావాసం ఎప్పుడు?
- అరకొరగానే కేంద్రం నిధుల కేటాయింపులు
- ఇప్పటికే రెండు లక్షల మంది ఆదివాసీలు నిరాశ్రయులు
- ఆటంకాలు పూరించకుండా ప్రాజెక్టు పూర్తి అసాధ్యం
- పొరుగు రాష్ట్రాల నుంచి అందని సహకారం



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్ట్‌ను నిరాశ్రయులకు పునరావాసం కల్పించకుండానే పూర్తి చేస్తుందా..! అనే మిలియన్ డాలర్ల ప్రశ్న ఇప్పుడు రాష్ట్ర ప్రజలను ఆలోచనలో పడేసింది. ఇప్పటికే ప్రజా సంఘాలు ఈ అంశంపై ఆందోళన చేస్తున్నాయి. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పోలవరం ప్రాజెక్ట్‌ను 2019 నాటికి పూర్తి చేస్తామంటూ ప్రభుత్వం టైంబాండు ప్రకటనలు చేస్తుంది. ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ఎంత వేగంగా చేస్తుందో ఎన్ని అడ్డంకులు ఎదుర్కొంటుంది, కేంద్రం ఈ జాతీయ పథకానికి తన వాటా నిధులను కేటాయించడంలో అరకొర వైఖరిని అవలంబిస్తుందనే విమర్శలు ప్రభుత్వం చేస్తుంది. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల పిచ్చాపాటీ సంభాషణలో కేంద్రం నుంచి తగిన సహకారం లేదంటూ బయటపడ్డారు. కేంద్రం నిలిపివేయమంటే ప్రాజెక్ట్ పనులు ఆపివేస్తామని ఓ సంచలన ప్రకటన చేసి కొత్త చర్చకు దారి తీశారు.

తాజాగా ఆయన దక్షిణ కొరియా నుంచి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మాట్లాడారు. ఆయనేమో 385 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించి, 2019 నాటికి ప్రాజెక్ట్ పూర్తి కావడానికి సహకరిస్తామన్నారు. అంతకు ముఖ్యమంత్రి ప్రాజెక్ట్ 50 శాతం పూర్తయినట్లు అక్కడి నుంచి పనులు చేపట్టడానికి కొత్తవారికి కాంట్రాక్టులు అప్పగించడానికి టెండర్లు పిలుస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చెబుతున్నట్లుగానే జలవనరుల శాఖ మంత్రి దేవినేని ప్రాజెక్ట్ నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేయడానికి అన్ని దిశల్లో యత్నిస్తున్నారు. ప్రభుత్వ ప్రయత్న, సంకల్ప లోపం లేదుగాని నిధుల కొరత ఉంది.

అయితే ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి అంటే కట్టడం జరిపేస్తే సరిపోతుందా..ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వలన రెండు లక్షల మంది ఆదివాసీలు నిరాశ్రయులు అవుతారు. వారికి పునరావాసం చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అంతే కాకుండా 60 వేల ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఇటీవల స్పష్టం చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి కావటానికి ముందే రెండు లక్షల మంది నదీ ప్రాంతం ఆదివాసీలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి, తరాల తరబడి నదీ తీరాన్ని, అటవీ ప్రాంతాన్ని నమ్ముకున్న ఆదివాసీలకు ప్రత్యామ్నాయ ప్రాంతాన్ని వారి జీవన స్థితిగతులకనుగుణంగా ప్రభుత్వం ఇవ్వగలదా..?. ఈ ప్రశ్నకు బదులు లేదు. మొదటినుంచి ఆదివాసీలకు ఇబ్బంది లేని రీతిలో ప్రత్యామ్నాయం కల్పించే విషయంలో ప్రాజెక్ట్ నిర్మాణాలోచన రాకపోవడం ఓ సమస్యగా మారిఉంది. తదనుగుణంగా డిజైనింగ్ ఉండాలనే ప్రతిపాదనలు బలీయంగా వచ్చినా ఆ దిశలో అడుగులు పడలేదు. గోదావరి వృధా జలాలను కృష్ణానదికి మళ్లించడం ద్వారా లక్షలాదిఎకరాల భూమికి సాగునీరు అందించడంతో పాటు జల విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చుననే ఆలోచన నుంచి పోలవరం ప్రాజెక్ట్ వచ్చింది. 1941 మద్రాసు ప్రెసిడెన్సీలో పోలవరం ప్రతిపాదన రావటం..ఈ ప్రాజెక్ట్‌ను సాగునీరు, విద్యుత్ ఉత్పత్తి కోసం వినియోగించాలనే ఆలోచన జరిగింది. దివాన్ బహద్దూర్ ఎల్. వెంకటకృష్ణ అయ్యర్ ప్రాజెక్ట్ డిజైనింగ్ చేశారు. 1946–47 నాటికి రామపాద సాగర్ ప్రాజెక్ట్‌గా పేరు మార్చుకొని నిర్మాణ దశకు చేరుకున్నప్పటికీ అది జరుగలేదు. తరువాత దివంగత ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య కాలంలోనూ ప్రాజెక్ట్ నిర్మాణ యత్నాలు జరిగినా అవి ముందుకు సాగలేదు. 2004 లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పోలవరం నిర్మాణం ఆరంభమయింది. ప్రస్తుతం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసేందుకు సిఎం చంద్రబాబు, జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా స్థిరచిత్తంతో ప్రయత్నం సాగిస్తున్నారు. గోదావరి, కృష్ణా నదుల అనుసంధానాన్ని ఇప్పటికే సిఎం చంద్రబాబు, ఉమాలు ఇప్పటికే పూర్తి చేశారు. పట్టిసీమ పథకం నిర్మాణం ద్వారా నదుల అనుసంధానం అనే ఓ చారిత్రక స్వప్నం సాకారమైంది. ఈ పథకం నిర్మాణానికి పెద్దగా ఇబ్బందులు లేవు. డెల్టా ఆయకట్టు సాగుకు ఈ పథకం ఎంతగానో ఉపకరించింది. పథకం రికార్డు కాలంలో నిర్మాణం పూర్తి కావటం, నిరాటంకంగా నిర్వహించే విషయంలో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం లభించింది. ఇంత వరకు బాగానే ఉంది కాని ఆ పథకం మాదిరిగానే ఒక నిర్దిష్ట వ్యవధిలో పోలవరం పూర్తి చేస్తామ నడమే సరికాదు. కారణం ఒక బృహత్తర పథకం నిర్మాణాన్ని ఏ డెడ్‌లైన్ విధింది పూర్తి చేస్తామ నడం ఎంత వరకు సబబో ప్రభుత్వం ఆలోచించాలి. పథకానికి కేంద్రమే నిధులివ్వాలి. ఆ విషయంలో ప్రభుత్వం సమిష్టి వత్తిడిని కేంద్రంపై తీసుకురావాలి. అయితే మొత్తం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి కీలకాంశం ఆదివాసీలకు పునరావాసం కల్పించటం. పాపికొండలు, ఎగువ ప్రాంతాల్లో కొన్ని గ్రామాలకు గోదావరి పుష్కరాల సమయంలోనూ, అనంతరం ప్రాజెక్ట్ నిర్మాణ పరిధి ప్రాంతం నుంచి ఖాళీ చేయించినా వారి పూర్తి సంతృప్తి లేదు. ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రాజెక్ట్ కారణంగా ముంపుకు గురయ్యే ఆదివాసీ గ్రామాలు తాము అక్కడి నుంచి కదిలేదని లేదని స్పష్టం చేస్తున్నాయి. వారికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలిచాయి. ప్రాజెక్ట్ నిర్మాణానికి ముందే ఈ సమస్య పరిష్కారం కావాల్సి ఉంది. అది జరుగకుండా ప్రాజెక్ట్‌ను నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేయటం సాధ్యం కాదు. ఒక వేళ ప్రభుత్వం చేస్తానన్నా అందుకు అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి వస్తాయా అనే విషయంలో స్పష్టత లేదు. ఈ పరిస్థితుల్లో ప్రాజెక్ట్ నిర్మాణం మధ్యలో ఆగటం అనే సమస్య తలెత్తకుండా ముందు ఆదివాసీలకు ఎక్కడ సురక్షిత పునరావాసం లభిస్తుందో ఓ స్పష్టమైన ఆలోచన చేయాలి. ఈ విషయంలో ఇప్పటికే ప్రజా సంఘాలు చేస్తున్న ఆందోళనలను ప్రభుత్వం గమనించాల్సి ఉంది. ఆదివాసీల్లో ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా తమకు నష్టం కలుగుతుందనే భయం నుంచి సానుకూ లాలోచన కలిగించాలి. అంటే వారి ప్రయోజన దిశలో ఇటు రాష్ట్ర ప్రభుత్వంపైనా, అటు కేంద్ర ప్రభుత్వం పైనా విపక్షాలు వత్తిడి చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ప్రాజెక్ట్ విషయంలో పునరాలోచన చర్యలు, అవసరమైన భూసేకరణ, నిధులపై స్పష్టత వచ్చేంత వరకు ప్రాజెక్ట్ నిర్మాణం విషయాన్ని టైంబాండుకు పరిమితం చేయకూడదు.

చరిత్రలో ఈరోజు


జనవరి 3

మరణాలు
1984: బ్రహ్మ ప్రకాష్, ప్రసిద్ధ మెటలర్జిస్టు. పద్మభూషణ్ పురస్కార గ్రహీత
1986: క్రొవ్విడి లింగరాజు, స్వాతంత్ర్య సమర యోధులు, రచయిత.
1987: కోగంటి రాధాకృష్ణమూర్తి, ప్రముఖ రచయిత, సంపాదకుడు, హేతువాది.
1993: డి.రామలింగం, ప్రముఖ రచయిత.
2000: అల్లం శేషగిరిరావు, ప్రముఖ తెలుగు కథారచయిత.
2002: సతీష్ ధావన్, భారతీయ ఏరోస్పేస్ ఇంజనీరు

బ్రహ్మప్రకాష్


డా.బ్రహ్మ ప్రకాష్ (1912 ఆగస్టు 21–1984 జనవరి 3) ప్రసిద్ధ మెటలర్జిస్టు. భారత్‌లో అణు పదార్థాల విషయంలో ఆయన చేసిన కృషికి గాను ప్రఖ్యాతి గాంచాడు. బ్రహ్మ ప్రకాష్ పాకిస్తాన్‌లోని లాహోరులో జన్మించాడు. రసాయన శాస్త్రంలో డిగ్రీ పుచ్చుకుని, పంజాబ్ యూనివర్సిటీలో పరిశోధన చేసాడు. మరింత ఉన్నత పరిశోధనల సందర్భంగా శాంతి స్వరూప్ భట్నాగర్‌తో కలిసి పనిచేసాడు. 1940–45 కాలంలో అసిస్టెంట్ మెటలర్జిస్టుగా పనిచేసాడు. 1946లో రెండవ ప్రపంచ యుద్ధం ముగియగానే అమెరికా వెళ్ళి ఉన్నత విద్య అభ్యసించాడు. ఎంఐటీలో మెటలర్జీ విభాగంలో చేరాడు. మినరల్ ఇంజనీరింగ్, మెటలర్జికల్ థెర్మోడైనమిక్స్‌లో పి.హెచ్.డి తీసుకున్నాడు. భారత్ తిరిగి రాగానే ముంబైలో అణుశక్తి విభాగంలో మెటలర్జిస్టుగా చేరి 1950 వరకూ పనిచేసాడు.

డి రామలింగం



ఇతడు 1924, జూన్ 8వ తేదీన ఖమ్మం జిల్లా, ఎర్రుపాలెం మండలం, బనిగండ్లపాడు గ్రామంలో జన్మించాడు. 1993 జనవరి 3న మరణించాడు. ఇతడు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఆంగ్ల సాహిత్యం ప్రధాన విషయంగా పట్టభద్రు డయ్యాడు. హైదరాబాద్ స్వాతంత్ర్య సమరంలో స్టేట్ కాంగ్రెస్ తరఫున ఉద్యమంలో పాల్గొన్నాడు. స్టేట్ కాంగ్రెస్ తరఫున సారథి పత్రికకు సహ సంపాదకుడిగా పనిచేశాడు. తర్వాత కొంతకాలం గోలకొండ పత్రికకు పనిచేశాడు. రచనలు: ఆంధ్ర పితామహ మాడపాటి హనుమంతరావు, తెలుగు కథ (సంకలనం), ఒక తరం తెలుగు కథ (సం కలనం), బహుముఖ ప్రజ్ఞాశాలి బూర్గుల, శొంఠి వెంకటరామమూర్తి జీవితచరిత్ర, విశ్వకవి, నేతాజీ, తెలంగాణ సాహిత్యం తెలుగు సాహితీ మూర్తులు, భారతీయ పునరుజ్జీవనము, కాగితపు పడవలు, అడ్డుగోడలు.

సతీష్ ధావన్



సతీష్ ధావన్ (1920 సెప్టెంబరు 25–2002 జనవరి 3) భారతీయ ఏరోస్పేస్ ఇంజనీరు. ఆయన్ను భారత ఎక్స్పెరిమెంటల్ ఫ్లూయిడ్ డైనమిక్స్‌కు పితామహుడిగా పరిగణిస్తారు. శ్రీనగర్లో జన్మించిన ధావన్, భారత్ లోను, అమెరికాలోనూ తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేసాడు. టర్బులెన్స్, బౌండరీ లేయర్స్ రంగాల్లో ఆయన్ను అత్యున్నత స్థాయి పరిశోధకుల్లో ఒకరిగా పరిగణిస్తారు. ఈ రంగాల్లో ఆయన శక్తి సామర్థ్యాలు భారత స్వదేశీ అంతరిక్ష కార్యక్రమ అభివృద్ధికి దోహదపడింది. 1972లో ఎమ్.జి.కె. మీనన్ తరువాత, ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. డా. ధావన్ స్పేస్ కమిషను ఛైర్మనుగా, ఇస్రో ఛైర్మనుగా భారత ప్రభుత్వ అంతరిక్ష శాఖలో సెక్రెటరీగా బాధ్యతలు స్వీకరించాడు. బాధ్యతలు తీసుకోగానే అణుశక్తి కమిషనులో ఉన్న బ్రహ్మ ప్రకాష్‌ను తిరువనంతపురంలో ఉన్న విక్రం సారాభాయ్ అంత రిక్ష కేంద్రానికి ఛైర్మనుగా నియమించాడు. ఇస్రో శీఘ్రగతిన ఎదగడా నికి ఈ చర్య ఎంతో తోడ్పడింది. ఆ తరువాత భారత తొలి ఉపగ్రహ వాహక నౌక ఎస్ఎల్‌వి అభివృద్ధి కార్యక్రమానికి అబ్దుల్ కలాంను నాయకుడిగా నియమించాడు.



ఈ-కామర్స్ మాయాజాలం ఇక చెల్లదు!

న్యూఢిల్లీ: ఈ కామర్స్ సంస్థలు నేటి నుంచి ప్యాకేజ్డ్ ఉత్పత్తుల ఎంఆర్పీ ధరల్ని, గడువు తీరే వివరాలను తప్పనిసరిగా వెల్లడించాల్సి ఉంటుంది. ఈ కామర్స్ సంస్థలు ఉత్పత్తుల ధరల్ని ఎక్కువ చూపించి తగ్గింపులు ఇస్తుండడంతో దీనికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం తాజాగా ఆదేశాలిచ్చింది. లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో 10,000 ఈ కామర్స్ వెబ్ సైట్లకు గాను 41 శాతం సంస్థలు గరిష్ట చిల్లర ధరల్ని కావాలని పెంచేసి వాటిపై తగ్గింపులను ఇస్తున్నట్టు తేలింది.

దీంతో కేంద్రం తీసుకొచ్చిన కొత్త నిబంధనలు ఉత్పత్తుల అసలు ధరల్ని ప్రదర్శించేలా చేయడంతోపాటు మోసపూరిత డిస్కౌంట్లను అడ్డుకుంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రముఖ ఈ కామర్స్ సైట్లు అమేజాన్, ఫ్లిప్ కార్ట్, స్నాప్ డీల్ ఈ నూతన నిబంధనలను అమలు చేసేందుకు ఇప్పటికే చర్యల్ని ప్రారంభించాయి. కొత్త నిబంధనలకు అనుగుణంగా ఈ సంస్థలు విక్రయదారులతో తమకున్న విధానాలను సవరించాల్సి ఉంటుంది. అయితే, మిగిలిన సంస్థలను చూస్తే చాలా వరకు కొత్త నిబంధనలకు సన్నద్ధం కాలేదని తెలుస్తోంది.




29-12-2017 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	33,630.72
గరిష్ఠం	33,750.21
కనిష్ఠం	33,621.67
ముగింపు	**33,812.26**
మార్పు (పా)	-0.49
మార్పు (శా)	-0.01

నిఫ్టీ	
ఆరంభం	10,477.55
గరిష్ఠం	10,495.20
కనిష్ఠం	10,404.65
ముగింపు	**10,442.20**
మార్పు (పా)	6.65
మార్పు (శా)	0.06

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,891.20	-11.40	-0.10
S&P BSE SENSEX Next 50	36,679.27	-77.34	-0.21
S&P BSE 100	10,947.17	-13.40	-0.12
S&P BSE Bharat 22 Index	3,751.92	-16.71	-0.44

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
ADVENZYMES	310.55	+32.10	+11.53
NMDC	148.60	+7.85	+5.58
VIDEOIND	21.50	+1.00	+4.88
REDINGTON	185.45	+7.85	+4.42
DISHTV	85.05	+3.50	+4.29

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
RCOM	32.35	-3.05	-8.62
RNAVAL	59.65	-5.50	-8.44
RPOWER	57.00	-3.65	-6.02
UNITECH	10.70	-0.60	-5.31
IFCI	28.75	-1.55	-5.12

టాప్ టర్నోవర్


కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
MARUTI	9545.15	332.04	347632
RELIANCE	911.40	161.40	1763025
RNAVAL	59.65	118.54	18384756
RELCAPITAL	595.70	109.65	1827482
RPOWER	57.00	109.32	18544467

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	64.1577	యూరో	76.2258
యన్	56.6800	పౌండ్	85.8366

సంస్కరణలతో రెండింతల అభివృద్ధి

● భారత్ ఆర్థిక పరిస్థితి గణనీయంగా మెరుగుపడుతోంది ● 2018-19లో 7.5 శాతం వృద్ధికి చేరనున్న భారత్ ● ప్రపంచ దేశాలలో ఇండియా మిన్న ● ఎఫ్‌డీఐలపై ప్రభావం చూపనున్న కొత్త దివాలా చట్టం ● హీరో మోటో కార్ప్ లిమిటెడ్ చైర్మన్ పవన్ ముంజల్



ముంబై: గడచిన కొన్ని త్రైమాసికాలను పరిశీలించి చూస్తే భారత్ ఆర్థిక పరిస్థితి గణనీయంగా మెరుగుపడుతున్నదని తెలుస్తున్నదని హీరో మోటో కార్ప్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ పవన్ ముంజల్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అంచనా వేస్తే 2018-19లో జీడీపీ 7.5శాతం వృద్ధి చెందే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. తగ్గిన వడ్డీ రేట్లు, స్థిరమైన ఆర్థిక విధానాలు, ప్రస్తుత అంతర్జాతీయ ముడి చమురు ధరలు, అదుపులో ఉన్న ద్రవ్యలోటు మొదలైనవన్నీ భారత్ ఆర్థికాభివృద్ధిని సూచిస్తున్నాయన్నారు. దీనికి జీఎస్టీ లాంటి ఆర్థిక సంస్కరణలు ఊతమిస్తున్నాయని తెలిపారు. దేశంలో ఆర్థిక వ్యవస్థకు ఆలంబనగా నిలిచిన వ్యవసాయం, సేవా ఉత్పత్తుల రంగాలు మరింత వృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. కాగా జపాన్‌లో 1960లో, కొరియాలో 1980లో, చైనాలో 1990లో అత్యధికంగా 10 నుంచి 12 శాతం మేర జీడీపీ అభివృద్ధి జరిగింది. ఇప్పుడు వాటితో భారత్ పోటీపడుతోంది. దీనికితోడు ఇన్సాల్వెన్సీ బ్యాంకింగ్ కోడ్ విధానంలో మార్పులు ఎఫ్‌డీఐలపై సానుకూల ప్రభావం చూపించాయి. అలాగే సులభతర వాణిజ్య సూచిలో భారత్‌కు చోటు దక్కడంతో గత కొన్ని త్రైమాసికాలుగా భారత ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆర్థికాభివృద్ధితో పోలిస్తే భారత్‌లో గ్రోత్ రేటు మెరుగైన స్థితిలో ఉంది. భారత్‌లో ఇటీవల చోటుచేసుకున్న ఆర్థిక సంస్కరణల ఫలితంగా రాబోయే ఆర్థిక సంవత్సరంలో రెండింతల అభివృద్ధి కానవచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. దీనికితోడు పలు కీలకరంగాల్లో ఉత్పాదకత, సేవల విస్తరణ పెరిగినపుడు ఇతర రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏర్పడతాయి. ప్రధాన నరేంద్ర మోడీ ఇప్పటికే మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా నినాదాలతో వ్యవస్థల విస్తరణకు అవకాశం కల్పించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కార్పొరేట్ సంస్థలన్నీ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న పారిశ్రామిక వ్యవస్థలతో అధునాతన శాస్త్ర సాంకేతికత అనుసంధానం కావాల్సి ఉంది. అప్పుడే స్టార్టప్‌లు అభివృద్ధి చెందిన అది దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. ముఖ్యంగా ఆటో పరిశ్రమ భారత్‌లో కీలకపాత్ర పోషిస్తోంది. అధునాతన సాంతకేతికత అందిపుచ్చుకోవడం ద్వారా ఈ రంగంలో మరింత అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుంది. కాగా డిజిటలైజేషన్ అనే నిరంతర ప్రక్రియ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. దీని విస్తరణతో రాబోయే రోజుల్లో వ్యాపార వాణిజ్యాలు మరింత సులభతరం కానున్నాయి.


75 వేల మంది భారతీయులపై ట్రంప్ ఎఫెక్ట్

● తిరిగి స్వదేశానికి రావాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్న యూఎస్ ఎన్ఆర్ఐలు ● పెండింగ్‌లో వేల కొద్దీ గ్రీన్ కార్డులు



న్యూఢిల్లీ: 'బై అమెరికన్, హైర్ అమెరికన్' విజన్ కోసం ట్రంప్ కార్యాలయం తీసుకునే నిర్ణయాలతో భారీ మొత్తంలో భారతీయ ఉద్యోగులు వెనక్కి తిరిగి రావాల్సి వస్తుందని అంచనా. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ(డీహెచ్ఎస్) ప్రతిపాదనలతో, హెచ్-1బీ వీసాలు కఠినతరం కావడం, గ్రీన్ కార్డు అప్లికేషన్లు పెండింగ్‌లో పడటం వంటివి చోటుచేసుకుంటున్నాయి. దీంతో వేలకొద్దీ భారతీయ ఉద్యోగులు అమెరికా నుంచి భారత్‌కు వచ్చేయాల్సిన పరిస్థితి వస్తుందని తెలుస్తోంది. ఎక్కువగా ఐటీ రంగంపై ఈ ప్రభావం ఉండనున్నట్టు రిపోర్టులు పేర్కొంటున్నాయి. భారతీయ వర్కర్లకు హెచ్-1బీ వీసాల అప్లికేషన్లకు గడువు పొడిగింపు కష్టతరం కావడంతో పాటు, శాశ్వత సభ్యత్వం కోసం పొందే గ్రీన్‌కార్డులు దరఖాస్తులు పెండింగ్‌లు పడుతున్నట్టు తెలిసింది. ఇప్పటివరకున్న నిబంధనలతో గ్రీన్ కార్డు ఆమోదం పొందలేని పక్షంలో హెచ్-1బీ వీసాలకు రెండు మూడేళ్ల పొడిగింపును ట్రంప్ కార్యాలయం చేపడుతోంది. కానీ డీహెచ్ఎస్ ప్రతిపాదనలతో హెచ్-1బీ వీసాల పొడిగింపు కష్టతరంగా మారుతోంది. దీంతో 50వేల నుంచి 75 వేల వరకు భారతీయ హెచ్-1బీ వీసా హోల్డర్స్ తిరిగి స్వదేశానికి రావాల్సి వస్తుందని అంచనాలు వెలువడుతున్నాయి. వీసా సంబంధిత సమస్యలపై సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రి బాడీ నాస్కామ్, అమెరికా సెనేటర్లు, కాంగ్రెస్‌మెన్, అడ్మినిస్ట్రేషన్‌తో ఎప్పుడికప్పుడూ చర్చలు జరువుతూనే ఉంది.

దూసుకుపోయిన రూపాయి



న్యూఢిల్లీ: 2018 కొత్త ఏడాది ఆరంభంలోనే అదరగొట్టిన దేశీయ కరెన్సీ రూపాయి మరింత దూసుకుపోతోంది. జనవరి 1న డాలర్ మారకంలో 5నెలల గరిష్టాన్ని నమోదు చేసిన రూపాయి మంగళవారం కూడా తన హవా కొనసాగించింది. వరుసగా రెండో రోజూకూడా బాగా వుంజుకుని 63.48 డాలర్ల వద్ద జూన్22, 2015నాటి (రెండున్నరేళ్ల)అత్యధిక స్థాయిని నమోదు చేసింది. 15పైసలు లాభపడి 63.54 వద్ద ఉంది. ఫెడ్ వడ్డీ రేట్లపెంపు అంచనాలతో డాలర్‌కు డిమాండ్ క్షీణించినట్టు మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

కార్తీ చిదంబరానికి ఈడీ సమన్లు



న్యూఢిల్లీ: కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరానికి తాజాగా ఈడీ సమన్లు జారీచేసింది. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. ఈ మేరకు ఆయన ఈ నెల 11న తమ ఎదుట హాజరు కావాలని సమన్లు ఇచ్చింది. ఈ కేసుకు సంబంధించి కార్తి నుంచి స్టేట్‌మెంట్ తీసుకోనున్నారు. గతేడాది మే నెలలో మనీల్యాండరింగ్ చట్టం కింద కార్తితో పాటు ఐఎన్ఎక్స్ మీడియా, డెరెక్టర్లు పీటర్, ఇంద్రాణి ముఖర్జియా తదితరులపై కేసు నమోదైన విషయం తెలిసిందే.

ఎఫ్‌బీలో హుందాయ్‌కి 10 మిలియన్ల అభిమానులు



న్యూఢిల్లీ: దేశంలో కార్ల ఉత్పత్తిలో రెండవ అతిపెద్ద సంస్థగా గుర్తింపు పొందిన హుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్‌కు సోషల్ మీడియా వేదిక ఫేస్‌బుక్‌లో 10 మిలియన్లకు మించిన అభినానులున్నారని సంస్థ తెలిపింది. దీంతో సంస్థ భారత్‌లో అతిపెద్ద ఆటోమోటివ్ సోషల్ కమ్యూనిటీగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా హుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ జనరల్ మేనేజర్, గ్రూప్ హెడ్ పునీత్ ఆనంద్ మాట్లాడుతూ హుందాయ్ సంస్థ నిత్యం ఆధునికరణను సంతరించుకుంటూ డిజిటలైజేషన్ దిశగా పయనిస్తున్నదన్నారు. అలాగే వినియోగదారులకు అత్యుత్తమ అనుభూతినివ్వడమే సంస్థ లక్ష్యమన్నారు. కాగా హుందాయ్‌కి ఫేస్‌బుక్‌లో 10 మిలియన్లు దాటిన అభిమానులండటం ఆనందదాయకమన్నారు.

వచ్చే ఐదేళ్లలో ఉద్యోగ మార్పులు

● నైపుణ్యం ఉంటేనే కొత్త ఉద్యోగాల్లో అవకాశాలు ● మిగతా వాళ్లకు ఉద్వాసనే ● 2020 నాటికి మార్పులు



న్యూఢిల్లీ: ఏ దేశమైనా సాంకేతికంగా శరవేగంగా అభివద్ధి చెందుతుంటే దాని ప్రభావం కచ్చితంగా ఉద్యోగులపై ఉంటుందనేది తెల్సిందే. ఫలితంగా ఉన్న ఉద్యోగాలు పోతాయి. కొత్త ఉద్యోగాలు వుట్టుకొస్తాయి. పర్యవసానంగా పాత ఉద్యోగాల్లో అత్యంత నైవుణ్యం కలిగిన ఉద్యోగులే కొత్త ఉద్యోగాల్లో కుదురుకోగలరు. మిగితా వాళ్లకు ఉద్వాసన చెప్పక తప్పదు. 2022 నాటికి భారత్‌లో కూడా ఈ పరిణామాలు సంభవిస్తాయని యర్నెస్ట్ అండ్ యంగ్ అనే మేనేజ్‌మెంట్ కన్సెల్టింగ్ సంస్థ డిసెంబర్‌లో నిర్వహించిన ఓ సర్వేలో తేలింది. పలు రకాల పరిశ్రమలు, 130 మంది వ్యాపారవేత్తలు, పలువురు విద్యావేత్తల అభిప్రాయలను తెలుసుకోవడం ద్వారా ఈ సర్వే నిర్వహించారు. సర్వే ప్రకారం ఈ నాలుగేళ్ల కాలంలో ప్రస్తుతమున్న ప్రైవేట్ ఉద్యోగాల్లో 20 నుంచి 35 శాతం వరకు ఉద్యోగాలు పోతాయి. ప్రతి మందిలో ఒకరికి కొత్త ఉద్యోగం వస్తుంది. ప్రస్తుతం ఉనికిలోనే లేని ఆ ఉద్యోగం రేవు ఎక్కడా ఉంటుందన్నది ఇప్పుడే చెప్పలేం. ముఖ్యంగా భారత టెక్ సెక్టార్‌లో ఉద్యోగాల నియామకం క్రమంగా మందగిస్తుంది. ప్రస్తుతం ఈ రంగంలో ప్రత్యక్షంగా 38 లక్షల మంది పనిచేస్తుండగా, పరోక్షంగా 1.30 మంది పనిచేస్తున్నారు. ఈ రంగంలో ఈ నాలుగేళ్ల కాలంలో ఎంతో ఆధునిక సాంకేతిక జ్ఞానం అవసరం అవుతోంది. కొత్త సాంకేతిక పరిజ్ఞానంను సమకూర్చుకోవడం వల్ల పాత ఉద్యోగులు పోతారు. కొత్త నియామకాలు తగ్గుతాయి.

ఐటీబీపీఎం వురోభివద్ధి శాతం ఆరు శాతం ఉంటే నియమకాలు మూడు నుంచి మూడున్నర శాతం వరకు ఉంటాయి. 2022 నాటికి మూడొంతుల ఉద్యోగాలకు కొత్త నైవుణ్యం అవసరం అవుతుంది. ఐటీబీపీఎం రంగంలోనే 2022 నాటికి 45 లక్షల ఉద్యోగాలు అందుబాటులో ఉంటాయి. వాటిలో నాలుగున్నర లక్షల నుంచి తొమ్మిది లక్షల ఉద్యోగాలు కొత్తవి ఉంటాయని సర్వేలో అంచనా వేశారు. వచ్చే ఐదేళ్ల కాలంలో క్లౌడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్, ఆటోమేషన్ రంగాల్లో కొత్త స్కిల్స్ అవసరం అవుతాయని, ఒక్క ఐటీబీపీఎంలోనే కాకుండా వెలుపలున్న ఐటీ రంగంలో కూడా భారీగా ఉద్యోగావకాశాలు పెరుగుతాయి.

చిన్నారుల ప్రతిభను వెలికితీసిన ఐటీసీ



హైదరాబాద్: ప్రముఖ ఐటీసీ ఫుడ్స్ ఇటీవల క్యాండీమాన్ చాకో డబుల్ ఎక్లియర్స్(సీసీడీఈ) టాటూ టూ అడ్వెంచర్ కంటెస్ట్‌ను నిర్వహించింది.దీనిలో ముంబైకి చెందిన చిన్నారి విశ్వ జర్సానియా విజేతగా నిలిచినట్లు ప్రకటించింది. చిన్నారులలోని ప్రతిభను వెలికితీయడమే ధ్యేయంగా ఈ పోటీని నిర్వహించినట్లు తెలిపింది. విజేతకు తన కుటుంబంతోపాటు దుబాయ్ ప్రయాణించే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొంది. ఈ సందర్భంగా ఐటీసీ ఫుడ్ డివిజన్ లిమిటెడ్ చీఫ్ డివిజినల్ ఆఫీసర్ హేమంత్ మాలిక్ మాట్లాడుతూ చిన్నారులకు క్యాండిమాన్ అంటే అమితమైన ఇష్టమని తమ ఉత్పత్తుల విక్రయాలవలన తెలుస్తున్నదన్నారు. చిన్నారులకు మరింత ప్రోత్సాహాన్ని అందించేందుకే ఈ పోటీ నిర్వహించినట్లు తెలిపారు.

ఎస్ 10 స్మార్ట్‌ఫోన్‌ను ఆవిష్కరించిన జియోనీ



న్యూఢిల్లీ: ప్రముఖ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ జియోనీ ఇండియా తాజాగా సెల్ఫీ ప్రేమికుల కోసం ఎస్ 10 స్మార్ట్ ఫోనును ఆవిష్కరించింది. భారతీయ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా జియోనీ ఫోన్లకు రూపకల్పన చేస్తుంటుంది. దీనిలో భాగంగానే ఈ ఎస్ 10 ఫోనును మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. దేశంలోని అన్ని జియోనీ రిటైల్ దుకాణాలలో లభ్యమయ్యే ఈ ఫోను ధర రూ. 15,999 అని సంస్థ పేర్కొంది. దీనిలో 16 ఎంపీ సెల్ఫీ కెమెరా ఉంది. అలాగే 3100 ఎంఏహెచ్ బ్యాటరీ, లైటింగ్ ఫాస్ట్ ఫింగర్ ప్రింట్ సెన్సార్ మొదలైన సదుపాయాలున్నట్లు తెలిపింది.

ఎస్‌బీఐ వసూలు చేసింది రూ. 1771 కోట్లు

● కనీస బ్యాలెన్స్ లేని ఖాతాలపై ఎస్‌బీఐ వడ్డింపులు ● ఏప్రిల్, నవంబర్ మధ్య కాలంలో భారీగా జరిమానాల వసూలు



హైదరాబాద్: ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో కనీస నగదు నిల్వ (మినిమమ్ బ్యాలెన్స్) ఉండాలి. అలా లేకపోతే ఏ బ్యాంకు అయినా కచ్చితంగా రుసుములు వసూలు చేస్తుంది. అలా కనీస నగదు నిల్వలేని ఖాతాలపై అపరాధ రుసుము విధించడం ద్వారా ప్రభుత్వ రంగ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ)కు రూ.1771కోట్లు వచ్చాయి. 2017 ఏప్రిల్-నవంబరు మధ్య ఆయా ఖాతాల నుంచి ఎస్‌బీఐ ఈ ఛార్జీలను వసూలు చేసిందని నివేదికల ద్వారా వెల్లడైంది. జులై-సెప్టెంబరు త్రైమాసికానికి బ్యాంకు నికర లాభం రూ.1,581.55 కోట్ల కన్నా ఇది ఎక్కువ కాగా, ఏప్రిల్-సెప్టెంబరు మధ్య వచ్చిన నికరలాభం రూ.3,586 కోట్లలో సగం రుసుముల ద్వారా వచ్చినట్లైంది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో కనీస నగదు నిల్వపై ఎస్‌బీఐ ఎలాంటి ఛార్జీలను వసూలు చేయలేదు. దాదావు ఐదేళ్ల విరామం తర్వాత ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఛార్జీలను వసూలు చేయాలని ఎస్‌బీఐ నిర్ణయించింది.

ఎస్‌బీఐలో మొత్తం 42కోట్ల పొదువు ఖాతాలు ఉండగా, అందులో 13కోట్లు సాధారణ పొదువు ఖాతాలు, ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన ఖాతాలే కావడం గమనార్హం. అయితే వీటిపై ఎలాంటి ఛార్జీలను ఎస్‌బీఐ వసూలు చేయలేదు. కొత్త సంవత్సర కానుకగా సోమవారం ఎస్‌బీఐ 30 బేసిస్ పాయింట్లను తగ్గించిన సంగతి తెలిసిందే. దీని వల్ల వడ్డీరేటు బీపీఎల్ఆర్ విధానంలో కొనసాగుతున్న 80లక్షల మంది రుణ గ్రహీతలకు కొంత భారం తగ్గనుంది.

మియర్స్క్ లైన్‌కు దీర్ఘకాలిక భాగస్వామిగా నేపాల్

ముంబై: ప్రముఖ కంటైనరైజ్‌డ్ డివిజన్ మియర్స్క్ గ్రూపునకు చెందిన మియర్స్క్ లైన్ తాజాగా నేపాల్‌లోని ఖాట్మాండూలో వాణిజ్య సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నేపాల్‌లో తన వ్యాపార విస్తరణను సాగించనున్నట్లు ప్రకటించింది. గడచిన 5 సంవత్సరాల్లో మియర్స్క్ నేపాల్‌లో రెండింతల దిగుమతుల వాణిజ్యాన్ని సాధించింది. మియర్స్క్ తొలిసారిగా విశాఖపట్నం నుంచి నేపాల్‌కు కంటైనర్ షిప్‌మెంట్‌ను నిర్వహించింది. ఈ నూతన సేవా విభాగానికి కాట్మాడూ ఎక్స్‌ప్రెస్ అని నామకరణం చేసింది. ఈ సందర్భంగా మియర్స్క్ లైన్ ఎండీ స్టీవ్ ఫెడరల్ మాట్లాడుతూ నేపాల్ మార్కెట్‌లో అమోఘ విజయం సాధించిన నేపథ్యంలో ఇక్కడ మరింతగా వ్యాపారాన్ని విస్తరించాలనుకుంటున్నామని తెలిపారు.

న్యూ ఇయర్ వేడుకల్లో ఉబెర్ భాగస్వామ్యం



హైదరాబాద్: ప్రపంచలోనే అతిపెద్ద ఆన్ డిమాండ్ రైడ్ షేరింగ్‌గా పేరొందిన ఉబర్ నూతన సంవత్సర వేళ ప్రయాణికులకు మరింతగా సేవలు అందించినట్టు తెలిపింది. ఈ సందర్భంగా ఉబర్ ఇండియా అండ్ దక్షిణ ఆఫ్రికా మార్కెటింగ్ విభాగం అధిపతి సంజయ్ గుప్తా మాట్లాడుతూ నూతన సంవత్సరం వేళ విస్తృతంగా సేవలు అందించినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపే ఘటనలు తగ్గించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే రెస్టారెంట్లు, డ్రైవర్ల భాగస్వామ్యంతో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించినట్లు తెలిపారు. నూతన సంవత్సర రాత్రివేళ 90 వేల మంది ఉబర్ సేవలు అందుకున్నారని అన్నారు. ఉబర్ సేవల కారణంగా రోడ్లపై రద్దీ తగ్గిందని తాము సేకరించిన డేటా ద్వారా తేలిందన్నారు.

ఎండ్ ఆఫ్ సీజన్‌ను ప్రకటించిన మ్యాక్స్ ఫ్యాషన్



హైదరాబాద్: వన్ స్టాప్ ఫ్యామిలీ షాపింగ్ డెస్టినేషన్‌గా పేరొందిన మ్యాక్స్ ఫ్యాషన్ ఈ సీతాకాలం సమయంలో ఎండ్ ఆప్ సీజన్ రూపంలో అద్భుతమైన ఆఫర్లను ప్రకటించింది. మ్యాక్స్ ఫ్యాషన్‌లోని మెన్, ఉమెన్‌కు సంబంధించిన 60 వేల ఉత్పత్తులన్నాయని వీటిని 50 శాతం డిస్కౌంట్‌కు అందిస్తున్నట్లు తెలిపింది. ఫార్మల్, పార్టీవేర్, కుర్తాస్, కిడ్స్, బాయిస్, గర్ల్స్ వేర్ మొదలైనవి అందుబాటులో ఉంచినట్లు సంస్థ తెలిపింది. మ్యాక్స్ ఫ్యాషన్ ఉత్పత్తులు కేవలం షోరూంలలో మాత్రమే కాకుండా మ్యాక్స్ ఫ్యాషన్ డాట్ కాంపై కూడా లభ్యమవుతాయని సంస్థ పేర్కొంది. క్లాతింగ్, యాక్ససిరీస్, ఫుట్‌వేర్ మొదలైన అన్నింటిపైనా ఆఫర్లు అందిస్తున్నట్లు వెల్లడించింది.


స్థిరమైన అభివృద్ధి దిశగా టయోటా కిర్లోస్కర్



జనవరి: ప్రముఖ టయోటా కిర్లోస్కర్ మోటార్ తాజాగా 2017కు సంబంధించిన సంస్థాగత వార్షిక నివేదికను వెలువరించింది. సంస్థ స్థిరమైన అభివృద్ధి దిశగా పయనిస్తున్నదని దీనిలో టయోటా పేర్కొంది. ఈ వార్షిక నివేదికను టయోటా కిర్లోస్కర్ మోటార్ వైస్ చైర్మన్ విక్రం కిర్లోస్కర్, డైరెక్టర్ కిరణ్ అసైన్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అకితోషి టకేమురా తదితరులు విడుదల చేశారు. గ్లోబల్ ఎన్విరాన్‌మెంటల్ ఛాలెంజెస్ 2050ను ధీటుగా ఎదుర్కొనేందుకు వీలుగా సంస్థాగత ప్రణాళికను సిద్ధం చేసినట్లు టయోటా తెలిపింది. కర్బన ఉద్గారాలను నియంత్రించే దిశగా ప్రయత్నాలు సాగిస్తున్నట్లు వెల్లడించింది. ఎకో ఫ్రెండ్లీ విధానం వేదికగా టీకేఎం ముందుకు సాగుతున్నట్లు నివేదికలో పేర్కొన్నారు.

రెండున్నర రూపాయల నోటుకి వందేళ్లు పూర్తి

● 1918, జనవరి 2న విడుదలైన నోటు ● రెండు రూపాయల ఎనిమిది అణాల నోటును తయారు చేసిన బ్రిటీష్ ఇండియా ప్రభుత్వం ● అప్పట్లో ఒక డాలర్‌కు సమానం



న్యూఢిల్లీ: 1918, జనవరి 2న అప్పటి బ్రిటిషిండియా ప్రభుత్వం ఓ అరుదైన కరెన్సీ నోటును ముద్రించింది. రెండు రూపాయల ఎనిమిది అణాల నోటు అది. అంటే రెండున్నర రూపాయలు అన్నమాట (ఒక రూపాయికి పదహారు అణాలు). ఈ నోటు నేటితో వందేళ్లు పూర్తిచేసుకుంది. 1917లో మొదటిసారిగా బ్రిటిషిండియా ప్రభుత్వం రూ. 1 నోటును ముద్రించింది. తర్వాత ఏడాది ఈ రెండున్నర నోటును ముద్రించింది. ఈ నోటును బ్రిటన్లో ముద్రించారు. దీని మీద బ్రిటన్ చక్రవర్తి ఐదో జార్జి బొమ్మతో పాటు, అప్పటి బ్రిటిష్ ఆర్థిక కార్యదర్శి ఎమ్ ఎమ్ ఎస్ గబ్బే సంతకం ఈ నోటు మీద ఉన్నాయి. అప్పట్లో వాడకంలో ఉన్న సర్కిల్ కోడ్ను కూడా ఈ నోటు మీద చూడొచ్చు. ఈ కోడ్ల ప్రకారం 'సి' అనే అక్షరం కలకత్తా సర్కిల్ని సూచిస్తుంది.

ఈ కోడ్ ప్రకారం ఎ అంటే కాన్పూర్, బి అంటే బాంబే, కె అంటే కరాచీ, ఎల్ అంటే లాహోర్, ఎమ్ అంటే మద్రాస్, ఆర్ అంటే రంగూన్ సర్కిళ్లు అన్నమాట. అప్పట్లో ఈ రెండున్నర రూపాయల నోటు ఒక డాలర్కి సమానమట. 2015లో ఈ నోటు ఓ వేలంలో రూ. 6,40,000 పలికింది.

నూతన ధరలో మోటరోలా మోటో జీ ప్లస్



హైదరాబాద్: ప్రముఖ ఫోన్ల ఉత్పాదక సంస్థ మోటరాలా తాజాగా మోటో జీ ప్లస్ స్మార్ట్‌ఫోనుపై రూ. 1000 ధర తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఫోనులో అద్భుతమైన ఫీచర్లతో పాటు అందమైన డిజైన్, డ్యూయల్ 13 ఎంపీ, 13 ఎంపీ రేర్ కెమెరా మొదలైనవి ఉన్నట్టు సంస్థ తెలిపింది. దీని సాయంతో వినియోగదారులు అద్భుతమైన ఫోటోలను కెమెరాలో మరింత అందంగా బంధించవచ్చని పేర్కొంది. రూ. 15,000 కేటగిరీలో ఉన్న ఈ ఫోను ఇకపై రూ 14,999 కే లభ్యమవుతుందని తెలిపింది. దేశవ్యాప్తంగా ఉన్న మోటో హబ్ స్టోర్స్‌లో లభ్యమవుతుందని వెల్లడించింది. ఈ ఫోను సుదీర్ఘ జీవితకాలాన్ని అందించడంతోపాటు మన్నికకు మారుపేరుగా నిలుస్తుందని సంస్థ హామీనిస్తోంది.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు



నెల్లూరు, సూర్య బ్యూరో : సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండలం సర్వేపల్లిలో మంగళవారం ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజు గారు, సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. 35 ఎన్టీఆర్ గృహాల ప్రారంభోత్సవం చేశారు.
ఈ సందర్భంగా గిరిజనుల బాలుర వసతి గృహం ఆకస్మిక తనిఖీ చేయడంతోపాటు వసతులపై ఆరా తీశారు. చిన్నారులకు అన్నప్రాసన, బాలింతలకు సీమంతాలు, పౌష్టికాహారం పంపిణీ చేశారు. పలు అభివృద్ధి పనుల కోసం నిధుల మంజూరుకు జన్మభూమి వేదికపైనే మంత్రి సోమిరెడ్డి చర్యలు చేపట్టారు.
రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్న రాజకీయాలకు అతీతంగా ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఈనెల 11న కొత్త లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేయడంతోపాటు హౌసింగ్ లబ్ధిదారుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామన్నారు.
ఐఏబీ తీర్మానం మేరకు జిల్లాలో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని, రైతులు సమన్వయంతో మందుకు సాగి ఆరు తడులు పెట్టుకోవాలని మంత్రి సోమిరెడ్డి పిలుపునిచ్చారు.

హైకోర్టు విభజనకు కేంద్రం ఓకే

- హైకోర్టు విభజనకు కేంద్ర న్యాయ శాఖ గ్రీన్ సిగ్నల్
- త్వరలోనే దీనిపై రాష్ట్రపతి నోటిఫికేషన్
- దానికనుగుణంగా ప్రధాన న్యాయమూర్తి చర్యలు
- ఏపీ హైకోర్టును అమరావతికి తరలించేందుకు ఏర్పాట్లు
- ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు శాశ్వత భవనం లేకపోవడంతో జాప్యం
- భవనాన్ని లీజుకు తీసుకోవాలని చంద్రబాబు నిర్ణయం
- శాశ్వత భవనాన్ని నిర్మించుకోవడానికి మరింత సమయం



న్యూఢిల్లీ: ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి ఉమ్మడి హైకోర్టు విభజన జరగనుంది. అలాగే రాబోయే 6 నెలల్లో హైకోర్టు విభజన ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం హైకోర్టు విభజనకు కేంద్ర న్యాయశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించి త్వరలో రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. అలాగే ఏపీలో హైకోర్టు ఏర్పాటుకు చర్యలు, కమిటీని నియమించనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు విభజనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ ఆవిర్భావం రోజైన జూన్ 2 నుంచి రెండు రాష్ట్రాలకు వేర్వేరు హైకోర్టులు ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం హైకోర్టు విభజనకు కేంద్ర న్యాయశాఖ అంగీకరించింది.
త్వరలోనే దీనికి సంబంధించి రాష్ట్రపతి నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. దానికనుగుణంగా ప్రధాన న్యాయమూర్తి చర్యలు తీసుకుంటారు. ఏపీ హైకోర్టును అమరావతికి తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు మొదలయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన ప్రక్రియలో మరో కీలక ఘట్టానికి తెరలేచింది. రెండు రాష్ట్రాలకు వేర్వేరు హైకోర్టులు ఏర్పాటు కానున్నాయి.
నవ్యాంధ్రకు సొంత గడ్డమీదే ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు కానుంది. రాష్ట్ర విభజన నేపథ్యంలో హైకోర్టును కూడా విభజించాల్సి ఉంది. కానీ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు శాశ్వత భవనం లేకపోవడంతో విభజన వాయిదా పడుతూ వస్తోంది. ఏపీ సీఎంచంద్రబాబు ప్రభుత్వం కూడా శాశ్వత భవనాన్ని నిర్మించుకునేంత వరకూ ఉమ్మడి హైకోర్టును హైదరాబాద్‌లోనే కొనసాగించాలంటూ కేంద్రానికి పలుమార్లు విజ్ఞప్తి చేసింది. కానీ, స్థానిక ప్రజల నుంచి వస్తున్న డిమాండ్ల కారణంగా సాధ్యమైనంత త్వరగా ఉమ్మడి హైకోర్టును విభజించి, ఏపీ హైకోర్టును అమరావతిలో ఏర్పాటు చేయడానికి చంద్రబాబు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.
ఇందుకు భవనాన్ని లీజుకు తీసుకోవాలని ఆయన నిర్ణయించారు. ప్రస్తుతానికి అమరావతిలో భవనాన్ని లీజుకు తీసుకొని హైకోర్టును ఏర్పాటు చేయించాలని నిర్ణయించినట్లు సమాచారం. శాశ్వత భవనాన్ని నిర్మించుకోవడానికి ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉన్నందున చంద్రబాబు ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

నేషనల్ మెడికల్ కౌన్సిల్ బిల్లును ఉపసంహరించుకోవాలి

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : భారతీయ వైద్యమండలి(ఎంసీఐ) స్థానంలో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టనున్న నేషనల్ మెడికల్ కౌన్సిల్ కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ గుంటూరులో వైద్యులు ఆందోళన బాట పట్టారు. అత్యవసర సేవలు మినహా ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యసేవలను నిలిపివేశారు. ఐఎంఏ ఆధ్వర్యంలో గుంటూరు సర్వజనాస్పత్రిలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి జూనియర్ డాక్టర్లు సైతం మద్ధతు పలికారు. ప్రతిపాదిత నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లులో వైద్యుల పాత్రను పరిమితం చేయడంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర దేశాల్లో చదివి ఇక్కడొచ్చేవారికి స్క్రీనింగ్ టెస్ట్ ఎత్తివేసి, ఇక్కడ కష్టపడి ఎంబీబీఎస్ చేసేవారికి మళ్లీ స్క్రీనింగ్ టెస్టు చేస్తామనడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.ఆయుర్వేదం, యునాని, హోమియో చేసేవారు ఏడాది బ్రిడ్జ్ కోర్సు చేస్తే ఎంబీబీఎస్ వైద్యులతో సమానంగా పరిగణించాలన్న కేంద్ర నిర్ణయం పట్ల వైద్యులు, జూడాలు నిరసన వ్యక్తం చేశారు. కేంద్రం ఈ బిల్లును ఉపసంహరించుకోకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని వైద్యుల సంఘం హెచ్చరించింది.

హామీలను నిలబెట్టుకున్న వ్యక్తి చంద్రబాబు

ఏపీ విద్యుత్ శాఖ మంత్రి కళా వెంకట్రావు



శ్రీకాకుళం, సూర్య బ్యూరో : ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి కళా వెంకట్రావు అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం ఎంతో కష్టపడుతున్నారని, ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు టీడీపీని గెలిపించాలని ఆయన కోరారు. తండ్రి వైఎస్ అధికారాన్ని అడ్డం పెట్టుకుని జగన్మోహన్ రెడ్డి కోట్లు సంపాదించారని కళా వెంకటరావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రతి శుక్రవారం కోర్టుకు వెళ్లే నేత మాటలను ప్రజలు నమ్మొద్దని మంత్రి రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రవేశ పరీక్షల కన్వీనర్ల నియామకం

ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నత విద్యామండలి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: వివిధ ప్రవేశ పరీక్షల కన్వీనర్లను నియమిస్తూ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఇవాళ ఉత్తర్వులు వెలువరించింది. ఎంసెట్ కన్వీనర్‌గా జేఎన్‌టీయూ(హెచ్) రిజిస్ట్రార్ ఎన్. యాదయ్య, ఈసెట్ కన్వీనర్‌గా జేఎన్‌టీయూ(హెచ్) ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. గోవర్ధన్, ఐసెట్ కన్వీనర్‌గా కేయూ ప్రొఫెసర్ ఎం. సుబ్రహ్మణ్యశర్మ, పీఈసెట్ కన్వీనర్‌గా ఎంజీయూ ప్రొఫెసర్ వి. సత్యనారాయణ, పీజీఎల్‌సెట్, లాసెట్ కన్వీనర్‌గా ఓయూ ప్రొఫెసర్ ద్వారకానాథ్, పీజీఈసెట్ కన్వీనర్‌గా ఓయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సమీన్ ఫాతిమా, ఎడ్‌సెట్ కన్వీనర్‌గా ఓయూ ప్రొఫెసర్ సి. మధుమతిని నియమిస్తూ ఉన్నత విద్యామండలి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం కోసం వివిధ కోర్సులకు నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను ఉన్నత విద్యా మండలి ఇప్పటికే ఖరారు చేసిన విషయం తెలిసిందే.

అమరావతికి ప్రపంచ బ్యాంకు రుణం



న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : నవ్యాంధ్ర రాజధాని అమరావతికి ప్రపంచ బ్యాంకు రుణంపై కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ రాజ్యసభలో ప్రకటన చేశారు. రూ.3,324 కోట్ల రుణం అంశం ప్రపంచ బ్యాంకు పరిశీలనలో ఉందని తెలిపారు. సంప్రదింపుల ప్రక్రియ పూర్తయిన వెంటనే రుణం మంజూరవుతుందని జైట్లీ వెల్లడించారు. ఏదైనా నిర్మాణానికి అయ్యే ఖర్చులో ప్రపంచ బ్యాంకు 70శాతం నిధులు ఇస్తుందని, మిగిలిన 30శాంతం రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన చట్టంలో ప్రకటించిన విధంగా ఇప్పటి వరకూ అమరావతికి రూ.1500 కోట్లు ఇచ్చామని కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి పి.రాధాకృష్ణన్ ర్యాజసభలో వెల్లడించారు. ఏపీ అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు లిఖిత పూర్వకంగా తెలిపారు. అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ భవనాల నిర్మాణానికి ఇప్పటి వరకూ రూ.1580 కోట్లు ఖర్చు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీతిఆయోగ్‌కు తెలిపిందని పేర్కొన్నారు. అలాగే అమరావతికి ప్రపంచ బ్యాంకు రుణంపై కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ కీలక ప్రకటన చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి రూ. 3,324 కోట్ల రుణం ఇచ్చే అంశం ప్రపంచ బ్యాంకు పరిశీలనలో ఉందని చెప్పారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే.

మందకృష్ణ మళ్లీ అరెస్ట్

- ఉపవాస దీక్షకు అనుమతి లేదంటూ
- జైలుకు తరలింపు
- దళితులం కాబట్టే కేసులు:మంద



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మరోసారి అరెస్ట్ అయ్యారు. ఎస్సీ వర్గీకరణ కోసం మంగళవారం పార్శీగుట్టలో ఉపవాస దీక్ష ప్రారంభించిన ఆయన్ని పోలీసులు అరెస్ట్ చేశారు. అనుమతి లేకుండా ఉపవాస దీక్షకు దిగడంతో పోలీసులు మందకృష్ణని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులుకు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. మందకృష్ణ అరెస్టును తీవ్రంగా ఖండించారు. పోలీసుల జీపుకు అడ్డంగా నిల్చొని వాహనాన్ని నిలుపుదలచేశారు. అయితే ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను బలవంతంగా పోలీసులు అక్కడి నుంచి తరలించి మందకృష్ణను తరలించారు.

దళితులం కాబట్టే మాపై కేసులు: మందక్రూఎష్ణ

తాము చేపట్టే ఉపవాస దీక్షకు అనుమతి కోరితే హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ ఇవ్వలేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందక్రూఎష్ణ మాదిగ అన్నారు. ఇందిరాపార్కు, బాపూఘాట్ వద్ద అనుమతి కోరినా ఇవ్వలేదని... ఎవరు అడ్డుకున్నా తమ దీక్ష ఆగదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల కంటే ఇప్పుడు అణచివేత ఎక్కువగా ఉందన్నారు. సమస్యల పరిష్కారంలో భాగంగా చేసే ఉద్యమాలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం దారుణమన్నారు. భారతి సంస్మరణ సభ పెట్టకపోతే భాగుండేదని చాలామంది అంటున్నారని.. తాము శాంతియుత ర్యాలీ చేశామే తప్ప పోలీసులపై దాడులు చేయలేదని స్పష్టం చేశారు. మిలియన్ మార్చ్‌లో అంత విధ్వంసం చేసిన కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు , కోదండరామ్‌లను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ ప్రజలు సమస్యల మీద హైదరాబాద్‌లో కాకుండా కరీంనగర్‌లో ధర్నా చేయాలా? అని ప్రశ్నించారు. ఉద్యమంలో కేసీఆర్, కేసీఆర్, హరీష్‌రావులపై పెట్టిన 307కేసులు ఏమైనాయని ప్రశ్నించారు. దళితులం కాబట్టే తమపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు.

రాజధాని నిర్మాణానికి రూ.1500 కోట్లు ఇచ్చాం

కేంద్ర మంత్రి పి.రాధాకృష్ణన్

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ః అమరావతిలో అసెంబ్లీ, రాజ్‌భవన్, హైకోర్టు, సెక్రటేరియట్ తదితర సదుపాయాల నిర్మాణం కోసం గత మూడేళ్ళ కాలంలో రూ.1500 కోట్లను విడుదల చేసినట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పి.రాధాకృష్ణన్ వెల్లడించారు. రాజ్యసభలో విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఏపీ విభజన చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా నూతన రాజధాని నగరంలో సదుపాయాల కల్పన కోసం ప్రత్యేక సహాయం కింద కేంద్రం ఈ నిధులను విడుదల చేసిందన్నారు. రాజ్‌భవన్, అసెంబ్లీ భవనాల నిర్మాణం కోసం 2014-15లో రూ.500 కోట్లు, 2015-16లో నూతన రాజధాని నిర్మాణానికి రూ.350 కోట్లు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.200 కోట్లు, 2016-17లో రూ.450 కోట్లు విడుదల చేసినట్లు వివరించారు. కేంద్రం ఇప్పటివరకు విడుదల చేసిన రూ.1500 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు సమర్పించిందని, ఆయా నిర్మాణాల కోసం రూ.1,583 కోట్లు ఖర్చు చేసినట్లు నీతి అయోగ్‌కు వినిమయ పత్రాలు సమర్పించినట్లు మంత్రి రాధాకృష్ణన్ వెల్లడించారు

మొదటి పేజీ తరువాయి

రాజకీయ విరాళాల్లో పారదర్శకత

నెలల్లో పది రోజుల పాటు ఈ బాండ్లను ఎస్‌బీఐ నుంచి కొనుగోలు చేయొచ్చని జైట్లీ వివరించారు. ఇలా వెయ్యి, పది వేలు, లక్ష, పది లక్షలు, కోటి రూపాయలు.. ఇలా ఎంత విలువైన బాండ్‌నైనా కొనుగోలు చేయొచ్చని తెలిపారు. అలాగే ఈ బాండ్లపై విరాళం ఇస్తున్న వారి పేర్లు ఉండవు. కానీ ఈ బాండ్లను కొనుగోలు చేసే వ్యక్తి తన కేవైసీ వివరాలను ఎస్‌బీఐకి చెప్పాల్సి ఉంటుందని జైట్లీ స్పష్టంచేశారు. పేరుకు బాండ్లే అయినా వీటికి వడ్డీ ఉండదు. ఒక రకంగా ప్రామిసరీ నోటు లాంటిది. ఆ విరాళాలు సంబంధిత రాజకీయ పార్టీకి చేరేవరకు ఎస్‌బీఐ బాధ్యత వహిస్తుంది. వీటి కాలపరిమితి 15 రోజులు. ఈ గడువులోపు సంబంధిత రిజిస్టర్డ్ రాజకీయ పార్టీ పేరిట ఉన్న బ్యాంక్ అకౌంట్ ద్వారా వీటిని నగదు రూపంలోకి మార్చుకునే వీలుంటుంది.ఈ ఎన్నికల బాండ్ల ద్వారా ఎంత డబ్బు సంపాదించిందో ఎన్నికల కమిషన్ రిటర్న్‌లో ప్రతి రాజకీయ పార్టీ దాఖలు చేయాలని ఆర్థికమంత్రి చెప్పారు. సార్వత్రిక ఎన్నికలు ఉన్న ఏడాదిలో ప్రతి నెలా 30 రోజుల పాటు ఇస్తారని ఆర్థిక మంత్రి జైట్లీ వెల్లడించారు.

మొదటి పేజీ తరువాయి

లైంగిక వేధింపుల కేసులో జైలుకు గజల్ శ్రీనివాస్

శ్రీనివాస్‌దే కావడం గమనార్హం. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు.. ప్రాథమిక దర్యాప్తు జరిపిన వెంటనే శ్రీనివాస్‌ను అరెస్టు చేశారు. ఆలయవాణి సేవా సంస్థలో 8నెలల క్రితం ఉద్యోగంలో చేరా. ఉద్యోగంలో చేరిన రెండు నెలలు బాగానే ఉంది.నాలుగు నెలల నుంచి వేధింపులు మొదలయ్యాయి. సైగలు చేయడం, కాళ్లు పట్టమని చెప్పడం.. పలు విధాలుగా లైంగికంగా తీవ్ర వేధింపులకు గురిచేసేవాడు. చివరి రెండు నెలలు పరిస్థితి కత్తిమీద సాములా తయారైంది. చెప్పిన మాట వినకపోతే ఉద్యోగంలో నుంచి తీసేస్తా. ఎక్కడా నీకు ఉద్యోగం రాకుండా చేస్తా అని బెదిరించాడు. పెద్ద మనిషి ముసుగులో ఆకృత్యాలకు పాల్పడుతున్న గజల్ శ్రీనివాస్ ముసుగు తొలగిపోయింది. మరో మహిళకు నాలాగా జరక్కూడదనే ఉద్దేశంతో పోలీసులను ఆశ్రయించా. పోలీసులకు అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేశా అని బాధితురాలు తనకు జరిగిన అన్యాయాన్ని మీడియాకు వివరించింది. వీడియో ఆధారాలు?: ఆధ్యాత్మికత, దేశభక్తి, మహిళల భద్రత తదితర అంశాలపై ఎన్నో కళారూపాలు చేసిన గజల్ శ్రీనివాస్ లైంగికవేధింపుల కేసులో అరెస్టు కావడం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. కేసుకు సంబంధించి వీడియోలు, ఆడియోలు వంటి పూర్తి ఆధారాలతోనే బాధితురాలు ఫిర్యాదుచేసినట్లు తెలిసింది. మహిళా రేడియో జాకీని లైంగికంగా వేధించిన కేసులో అరెస్టైన గజల్ శ్రీనివాస్ అలియాస్ కేసిరాజు శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. యాక్సిడెంట్ గాయాలతో బాధపడుతున్న తనకు ఆ అమ్మాయే ఇష్టపూర్తిగా మసాజ్ చేసిందని, అయితే ఆమె పట్ల తనకు ఎలాంటి చెడు ఉద్దేశం లేదని చెప్పుకొచ్చారు. ఆత్మసాక్షిగా చెబుతున్నాను : ఆత్మసాక్షిగా చెబుతున్నాను. నేను మహిళల్ని గౌరవిస్తాను. ఆ అమ్మాయి మా సంస్థలోనే పనిచేస్తుంది. నామీద ఎందుకు ఫిర్యాదు చేసిందో అర్థం కావడంలేదు. కొద్ది రోజుల కిందట నాకు యాక్సిడెంట్ అయింది. అందువల్ల బాడీలో కొన్నిచోట్ల కాల్షియమ్ పేరుకుపోయింది. దాన్ని నియంత్రించడానికి రెగ్యులర్‌గా మసాజ్ చేయించుకుంటాను. ఒకరోజు ఫిజిషియన్ రాకపోయేసరికి ఆ అమ్మాయే ముందుకొచ్చి.. మసాజ్ చేస్తానంది. నేను వద్దన్నా వినకుండా మసాజ్ చేసింది. నాకు ఆమెపట్ల ఎలాంటి బ్యాడ్ ఇంటెన్షన్‌లేదు.. అని గజల్ శ్రీనివాస్ చెప్పుకొచ్చారు.
పక్కాగా ఆధారాలు.. అందుకే అరెస్ట్ :ఏసీపీ విజయ్‌కుమార్... : సాధారణ ఫిర్యాదులకు భిన్నంగా నేరానికి సంబంధించిన పూర్తి ఆధారాలు లభించడంతోనే గజల్ శ్రీనివాస్‌కు నోటీసులు లాంటివి ఇవ్వకుండా నేరుగా అరెస్టు చేశామని పంజాగుట్ట ఏసీపీ విజయ్ కుమార్ తెలిపారు. బాధితురాలు బయటి ఊరి నుంచి వచ్చి ఇక్కడ(హైదరాబాద్‌లో) ఓ హాస్టల్‌లో ఉంటూ గజల్ శ్రీనివాస్‌కు చెందిన రేడియోలో పనిచేస్తోంది. తాను లైంగిక, మానసిక వేధింపులకు గురయ్యానంటూ ఫిర్యాదుఇవ్వడమేకాక.. సంబంధిత వీడియో, ఆడియో రికార్డులను కూడా బాధితురాలు అందించారు. నిందితుడిపై ఐపీసీ సెక్షన్లు 354, 354ఏ, 509ను అనుసరించి కేసులు నమోదుచేశామని చెప్పారు. బుధవారం మధ్యాహ్నం గజల్ శ్రీనివాస్‌ను నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టారు.



జగన్ హాఫ్ సెంచరీ



చేపట్టిన పాదయాత్ర 50వ రోజుకి చేరుకుంది. మంగళవారం ఉదయం చిత్తూరు జిల్లా మదనపల్లి మండలం సీటీఎం నుంచి వైఎస్ జగన్ తన పాదయాత్రను ప్రారంభించారు. పాదయాత్ర పులవండ్ల పల్లి, కాశీరావు పేట, వాల్మీకిపురం, ఐటీఐ కాలనీ, పునుగుపల్లి, విఠలం, టీఎమ్ లోయ మీదుగా జమ్మిలవారిపల్లి వరకు కొనసాగింది

పేదలకు ఉచిత విద్య

సమస్యలపైచర్చించివెంటనేపరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. రాష్ట్రంలో రైతులకు ఇబ్బంది లేకుండా 24వేల కోట్ల రూపాయలతో రైతు రుణ మాఫీచేసి రైతులను ఆదుకున్నామని అన్నారు. డ్వాక్రా రుణాల 16వేలకోట్లరుణాలను రద్దు చేశామన్నారు. 6 వేలకోట్ల రూపాయలతో కొత్తపింఛనులు పంపిణీ చేశామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 50 లక్షలమందికి వివిధ రకాల పెన్షన్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. దీని వలనప్రభుత్వానికి 1500 కోట్ల ఆర్థిక భారం అయినప్పటికి పాదయాత్రలో వృద్ధులకు ఇచ్చిన మాట కోసం పెద్దకొడుకుగా ప్రతినెలపెన్షన్ పంపిణీచేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఆహార భద్రతపథకం కింద 1.42 కోట్ల రేషన్ కార్డుదారులకునిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. జనవరి నెల నుంచి అరకేజి చక్కెర ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో రుణ మాఫీ పథకాన్ని అమలనుచూసి మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శంగా తీసుకున్నాయన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని విషయల్లో ముందుకు వెళుతున్నామన్నారు. రైతాంగాన్ని ఆదుకోవడానికే వ్యవసాయానికి ఒక పంటకునీరు అందిస్తున్నామని తెలిపారు. గతప్రభుత్వాలురైతులు పండించిన శనగపంటను కొనుగోళ్లుచేయనప్పటికి తమ ప్రభుత్వంరైతులకు మద్దతు ధర కల్పించిశనగలు కొనుగోళు చేశామన్నారు. రాష్ట్రంలో స్వయం సహాయసంఘాలసభ్యులను ఆదుకోవడానికి 650కోట్ల రూపాయలవడ్డీలేనిరుణాలకు వడ్డీ మాఫీచేశామన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలు ధనిక వర్గాల ప్రజలతో సమానంగా పండుగచేసుకునేందుకు క్రిస్మస్‌కానుక, సంక్రాంతి, రంజాన్ తోఫాలను పంపిణీచేశామన్నారు. రాష్ట్రంలోఎన్‌టిఆర్ భరోసా కింద 46 లక్షల 16 వేల రూపాయల పెన్షన్లు ఇస్తున్నామని అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో లక్ష 50 వేల మందికి కొత్తరేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంకా అర్హులు ఉన్నట్లయితే వారికి కూడా రేషన్‌కార్డులు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్రంలో చంద్రన్న బీమా కార్యక్రమం కింద ప్రమాదంలో మరణించిన వారికి 5 లక్షలరూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 50 సంవత్సరాలలోపు వారు సహజ మరణం అయితే 2 లక్షల వరకు చంద్రన్న భీమా పథకం కింద నగదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వికలాంగులు అయితే 3.60 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిద్దన్నారు. చంద్రన్నబీమాలో నమోదు అయిన వారి పిల్లల చదువు కోసం 12 వందల రూపాయలు స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నామని తెలిపారు. స్కాలర్‌షిప్ డబ్బులు నేరుగా విద్యార్థుల ఖాతాలలో జమ చేస్తామని అన్నారు. పేదవిద్యార్థుల విదేశీ విద్యకోసం 10 లక్షల రూపాయలవంతున ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. విద్యోన్నతి పథకం ద్వారా పేదవిద్యార్థులకు కోచింగ్ ఇప్పిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 19 లక్షలగృహాలను నిర్మించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. గత ఏడాది అక్టోబర్‌లో లక్షగృహాలు ప్రారంభోత్సవాలు చేశామన్నారు. సంక్రాంతినాటికి మరో 2 లక్షల గృహాలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. వెలుగు గొండప్రాజెక్టును మొదట టన్నెల్ జులై నాటికి, రెండవ టన్నెల్ డిశంబర్ నాటికి పూర్తిచేసి ప్రకాశం జిల్లాకు సాగు, తాగు నీరు అందిస్తామన్నారు. సోమశిలప్రాజెక్టు నుంచి రాళ్లపాడు ప్రాజెక్టుకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గోదావరి, పెన్న అనుసంధానం చేస్తామన్నారు. ఒంగోలులో ట్రిపుల్ ఐటి నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి అయ్యిందని త్వరలో పనులుప్రారంభిస్తామన్నారు. నాగార్జున సాగర్ కాలువను 150 కోట్లరూపాయలతో ఆదునీకరణపనులు ప్రారంభిస్తామన్నారు. ప్రకాశం జిల్లాలో మైనింగ్ యూనివర్సిటి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు అలాగే పప్పు, చిరు ధాన్యాలపరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దొనకొండలో పారిశ్రామిక కారిడర్‌నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే 10 వేల ఎకరాలభూమిని గుర్తించడం జరిగిందని ఎయిర్‌ఫోర్స్ ట్రైనింగ్ సెంటర్, హెలికాప్టర్ మరమత్తులకంపెనీలు ఏర్పాటుకు ముందుకు వచ్చాయన్నారు. ప్రజలు సహకరిస్తే దొనకొండ పారిశ్రామిక వాడలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.
ఈ సందర్భంగా సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతిజ్ఞను ప్రజలతో ముఖ్యమంత్రిచేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్ధా రాఘవరావు, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ, శాసనమండలి సభ్యులు కరణం బలరాం కృష్ణమూర్తి, ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మెన్ జూపూడి ప్రభాకర్‌రావు, జడ్పీ ఛైర్మెన్ ఈదర హరిబాబు, పంచాయతీరాజ్ కమీషనర్ ఏ రామాంజనేయులు, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్,కలెక్టర్ వి. వినయ్‌చంద్, జెసి ఎస్. నాగలక్ష్మి, మార్కండేయులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాహ్... వెంకయ్య!



మార్పులు చేపట్టిన ఆయన తాజాగా ఎంపీలకు మరో సూచన చేశారు. సంతాప సందేశం చదువుతున్నప్పుడు ఎంపీలు మాట్లాడరాదనీ.. అలా చేయడం వల్ల తప్పుడు సంకేతాలు వెళతాయని పేర్కొ న్నారు. ఛైర్మన్ వెంకయ్యనాయుడు సంతాప సందేశం చదువుతుండగా సభ్యులు ఒకరితో ఒకరు మాట్లాడుకుంటూ కనిపించారు. దీంతో వెంకయ్యనాయుడు కలుగజేసుకుని సభ్యులంతా సైలెంట్‌గా ఉండాలని సూచించారు.

అట్టుడుకుతున్న ముంబై దళితులు X మరాఠాలు

స్పందించారు. సోషల్ మీడియాలో వదంతులు వ్యాపింపజేయవద్దని సూచించారు. సోమవారం ఘట నపై న్యాయ విచారణకు ఆదేశించారు. మరో వైపు బుధవారం మహారాష్ట్ర బంద్‌కు భారిప బహుజన్ మహాసంఘ్ (బీబీఎం) నేత ప్రకాశ్ అంబేద్కర్ పిలుపు ఇచ్చారు. బంద్‌కు మహారాష్ట్ర డెమోక్రటిక్ ఫ్రంట్, మహారాష్ట్ర లెఫ్ట్ ఫ్రంట్, మరి 250 సంఘాలు మద్దతు ప్రకటించాయి.



24 గంటల విద్యుత్ సరఫరా చరిత్రాత్మక ఘట్టం

దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : వ్యవసాయానికి 24 గంటలు కరెంట్ ఇవ్వడం ఓ చరిత్రాత్మక ఘట్టమని, దేశ చరిత్రలోనే ప్రథమమని గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. దేశంలోనే వ్యవసాయానికి 24 గంటల పాటు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందిస్తూ, తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన ఆరునెలల్లోనే కోతల్లేని కరంటునిచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఇప్పుడు నిరంతర విద్యుత్ సరఫరాతో వ్యవసాయాన్ని సుసంపన్నం చేయబోతున్నారని వెల్లడించారు. దేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రం కూడా చేయలేని పనిని సీఎం కేసీఆర్ చేసి చూపిస్తున్నారన్నారు. వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్ ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించబోతుందని తెలిపారు. కొత్త సంవత్సరం పూట రైతుల జీవితాల్లో ఆనందాల వెలుగులు విరజిమ్మాలన్న సీఎం కేసీఆర్ సంకల్పం సాకారమైందన్నారు.

ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు దూరదృష్టి, పారదర్శకత, సమర్థత వల్లే ఇదంతా సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి, ట్రాన్స్‌కో,జెన్కో సీయండీ ప్రభాకర్ రావు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అభినందనలు తెలిపారు.

అజయ్ పద్మవ్యూహాన్ని ఛేదిస్తాడా?

- డైనమిజం పని చేస్తుందా?
- కృష్ణార్జునులుగా నిలబడతారా?
- ఖమ్మం ప్రజలు తిరిగి ఆదరిస్తారా?
- రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయుడుగా నిలుస్తారా?





ఖమ్మం, మేజర్‌న్యూస్ : ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్‌డుగా నిలుస్తారా? పద్మవ్యూహంలో చిక్కుకుంటారా? అనే సందేహాలు కలుగుతున్నాయి. విజయం కోసం ఆయన వేస్తున్న ఎత్తులు ఏమిటి? ఖమ్మంలాంటి అర్బన్ ప్రాంతంలో ప్రజలకు ఉన్న సమస్యలు ఏ మేరకు తీర్చగలరు? గత నాలుగు సంవత్సరాలుగా ఆయన ఎంతవరకు ప్రజల మనుసులను గెలుచుకున్నారు? పార్టీ మారిన తరువాత ఆయన సాధించింది ఏమిటి? పార్టీలో పొసుగుతున్నాడా? మంత్రితో సఖ్యత ఉందా? ఉంటే ఏమేరకు? తనకు వ్యతిరేకంగా సొంతపార్టీలోనే పొగపెడుతున్నారా? సమన్వయం ఏవిధంగా ఉంది? తనటీమ్‌ను ఎన్నికల కోసం ఏ విధంగా సన్నద్ధం చేస్తున్నారనే దానిపై ఆశక్తచర్చలు జరుగుతున్నాయి. అవినీతి మరక లేకుండా ప్రజలకోసం ఎదో చేయాలనే తపనతో కొద్ది కాలంలోనే ఆయన డైనమిక్ లీడర్‌గా గుర్తింపు పొందారు. ఇదే ఆయనకు మైనస్ పాయింట్ అయిందేమోననే అభిప్రాయాలు ఉన్నాయి. సిపిఐ సీనియర్ నాయకుడు పువ్వాడ నాగేశ్వర రావు కుమారుడిగా కమ్యూనిస్టు కుటుంబం నుంచి వచ్చిన ఆయన సామాజిక స్పృహ రాజకీయాలపట్ల మెండైన అవగాహన కలిగి ఉన్నారు. మంచి వాగ్దాటి, ముక్కుసూటి తనం.. ఇవి అన్ని ఆయనకు ప్లస్‌పాయింట్లు కావాలి. కాని కాలేదు... పైగా ఆయనకు సిఎం కేసీఆర్ కుమారుడు రాష్ట్ర ఐటి శాఖ మంత్రితో మంచి స్నేహం ఉంది. సమకాలీన రాజకీయాల్లో ఇవన్నీ ఆయనకు కలిసిరావల్సిన ఆంశాలు అయితే ఇవి ఎంతవరకు ఉపయోగపడ తాయి. ఈయన డైనమిజాన్ని జిల్లా మంత్రి అంగీకరిస్తారా? జిల్లా కేంద్రమైన ఖమ్మం నుంచి మొదటి సారి ఎమ్మెల్యేగా విజయం సాధించినప్పటికి తొణుకు బెణుకు లేకుండా దూసుకు పోతున్నారు.

విద్యార్థి దశలో చురుకుగా వ్యవహరించినా అనంతరం ఆయన ఇంటికి వ్యాపారాలకే పరిమితమైయ్యారు. రాజకీయ రంగ ప్రవేశం వైకాపాలో జరిగినా కొద్దికాలానికే ఆయన రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ప్రజల్లో కలివిడిగా తిరగటం ప్రజల సమస్యలను తెలుసు కోవటం అక్కడ నుంచే ప్రారంభమైంది. కేవలం మెడికల్ కళాశాలకే పరిమిత మైనప్పటికి రాజకీయాల్లో ప్రవేశించిన అనంతరం ప్రజలకు అందుబాటు లోకి వచ్చారు. అనంతరం జరిగిన రాజకీయ పరి ణామాల్లో కాంగ్రెస్‌లో చేరి ఖమ్మం సీటు దక్కించు కున్న అజయ్‌కుమార్ టిడిపిలో తిరుగులేని నాయకుడుగా ఉన్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఓడించటం ద్వారా శాసనసభలోకి అడుగు పెట్టారు. తన వాగ్ధాటి, విషయ పరిజ్ఞానంతో అజయ్‌కుమార్ శాసనసభలో తనవాణిని వినిపించటం ద్వారా, భవిష్యత్ ఉన్న మంచి నాయకుడుగా గుర్తింపు తెచ్చుకున్నారు. కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావటం, ఇక్కడ టిఆర్ యస్ అధికారంలోకి రావటంతో శాసన సభ్యునికిగా ప్రజలకు ఏమిచేయలేక పోతున్నాననే అభిప్రాయంతో టిఆర్‌యస్‌లో చేరారు. అంతకు ముందే ముఖ్యమంత్రి కేసీఆర్ కుమారుడైన రాష్ట్ర ఐటి, మున్సిపల్ వ్యవహారాల మంత్రి కేటీఆర్‌తోఉన్న స్నేహంతో ఖమ్మం నగరం అభివృద్ధి పథంలో పయనింప చేసేందుకు శక్తివంచిన లేకుండా కృషిచేస్తున్నారు.

కాంగ్రెస్‌లో ఉండగానే ఖమ్మం కార్పొరేషన్‌కు ఎన్నికలు వచ్చాయి. ఆ సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ లో కాంగ్రెస్ నుంచి 10 మంది కార్పొరేటర్లు ఎన్నిక య్యేందుకు ఆహరాం కష్టపడ్డారు. టిఆర్‌యస్‌లో చేరిన తరువాత జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నుంచి ఆశించిన స్థాయిలో సహకారం లభించటం లేదనే అభిప్రాయంతో ఉన్నారు. ఇప్పటికే ఖమ్మం గ్రైయిన్ మార్కెట్ తరలింపులో ఆయన మూడవ పట్టణ ప్రజలకు దూరమైయ్యారు. అయితే కంచె ఐలయ్య ఆంశం ఆయనకు కలిసొచ్చినా ఎంతవరకు ఉపయోగ పడుతుందనేది చూడాలి. కలెక్టర్ కార్యాలయం తరలింపుపై ఆయన మంత్రితో విభేదించారు. గతంలో నిర్ణ యించిన ఎన్నెస్పీ స్థలంలోరు కలెక్టరేట్ కార్యాలం నిర్మాణం జరగాలని ఆయన కోరుకుంటున్నారు. కార్పొరేటర్లపై మంత్రి తుమ్మల ఫైర్ కావటంపై కూడా మంత్రి ఎమ్మెల్యే మధ్య తేడాలు ఉన్నాయి.

ఇద్దరు మధ్య కొంత గ్యాప్ రావటంతో టిఆర్‌యస్‌లో గ్రూపు రాజకీ యాలు ప్రారంభమైయ్యాయి. ఖమ్మం కార్పొరేషన్ నుంచి గెలిచిన కార్పొరేటర్లు అందరు అజయ్ దగ్గరకు రావటం ఇష్టలేని తుమ్మల ఆయన పలకుబడిని తగ్గించే ప్రయత్న చేస్తున్నారనే అభిప్రాయాలు ఉన్నాయి. దీంతో ఇద్దరు మధ్య ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభ మైంది. దీనికి తోడు వైకాపా నుంచి ఎంపిగా గెలుపొంది టిఆర్‌యస్‌లో చేరిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా మంత్రికి దూరంగా ఉండటంతో టిఆర్‌యస్ శ్రేణుల్లో అయోమయం నెలకొన్నది. ఎమ్మెల్యే అజయ్, ఎంపి పొంగులేటిలు మంత్రి దూరంగా ఉండటం తెల్సిందే. హోం మంత్రి నాయిని నర్సింహరెడ్డి ఖమ్మం పట్టణ పర్యటనలో ఇద్దరి మధ్య విభేదాలే బహిర్గతం అయ్యాయి. జిల్లాలో టిఆర్‌యస్ రెండు శిభిరాలుగా ఉండటంతో పార్టీ కార్యకర్తలు ఆలోచనలో పడ్డారు. రానున్న ఎన్నికల్లో జిల్లాలో టిఆర్‌యస్ కు అనుకుల వాతావరణం ఉంటుందని సర్వేలు చెబుతున్నప్పటికి ఆ పార్టీలో నెలకొన్న విభేదాలు పుట్టి ముంచుతాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ వ్యూహలో ఖమ్మం ఎమ్మెల్యేగా ఉన్న అజయ్ ఇరుక్కుం టాడా? ఆయన ఏ విధంగా తనవ్యూహన్ని అమలు చేస్తారు. మంత్రితో సఖ్యత కొనసాగిస్తారా? లేదా? ఇప్పటికే ఖమ్మం కార్పొరేషన్‌పై అవినీతి ఆరోపణల నేపధ్యంలో మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేయటంపై అజయ్ అసంతృప్తిగా ఉన్నారు. ఎంతో కష్టపడి పనిచేస్తున్న కార్పొరేటర్లపై అవినీతి ముద్ర వేయటం తగదనే అభిప్రాయంతో ఉన్నారు.

ఖమ్మం నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని 2018 సంకల్ప సంవత్సరంగా ఉంటుందని మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా చెప్పారు. ఇందుకు మంత్రి తాము కలిసి పనిచేస్తామని అంటున్నారు. తాము ఇంతకు ముందు లేమని ఇకనుంచి కృష్ణార్జునులమేనని అంటున్నారు. ప్రత్యేకించి తన ప్రాధాన్యతాంశాలలో ఇళ్ల స్థలాల సమస్య అంటూ జర్నలిస్టు లకు కూడా ఇళ్ల స్థలాలు కోసం ఇప్పటికే మంత్రితో మాట్లాడినట్లు తెలిపారు. కార్పొరేటర్లపై వస్తున్న వదంతులు నమ్మవద్దని కోరారు ఒకకో అరో చెడ్డవారు ఉంటే మొత్త చెడ్డవారు కాదని అన్నారు. వారు కష్టపడి పనిచేయబట్టే నగరం కొంత అభివృద్ధి చెందుతుందన్నారు.

కేసీఆర్, పవన్ భేటీకి రాజకీయ ప్రాధాన్యం లేదు



మండలి విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, జనసేన పార్టీ అధినేత, సినీ హీరో పవన్ కల్యాణ్‌ల భేటీకి ఎలాంటి రాజ కీయ ప్రాధాన్యత లేదని మండలి విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సరం రోజున ముఖ్యమంత్రి కేసీఆర్ అపాయింట్‌మెంట్ పవన్ కల్యాణ్ కోరినట్లు తెలిపారు. రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ సరఫరా విధానం గురించి అడిగి తెలుసుకున్న పవన్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రశంసించారని గుర్తు చేశారు. ఇరవై నాలుగు గంటల కరెంట్ సరఫరా పూర్తిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనతేనని పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. కాగా పవన్ నిన్న సాయంత్రం కేసీఆర్‌తో ప్రగతి భవన్‌లోని సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పవన్ తొలిసారిగా ప్రగతి భవన్‌కు రావటం, సీఎంతో భేటీ కావటం రాజకీయ వర్గాల్లో హాట్‌టాఫిక్‌గా మారింది. అయితే ఈ భేటీకి ఎలాంటి ప్రాధాన్యత లేదంటూ టీఆర్ఎస్ నేతలు కొట్టిపారేసుండగా, కాంగ్రెస్‌నేతలు మాత్రం పవన్, కేసీఆర్ బుట్టలో పడ్డారంటూ ఎద్దేవా చేస్తున్నారు.

హవ్వా! కేసీఆర్ పాలనకు పవన్ కితాబు ఇవ్వడమా?



ఏఐసీసీ కార్యదర్శి వీహెచ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : జనసేనాని పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు కితాబు ఇవ్వడాన్ని ఏఐసీసీ కార్యదర్శి హన్మంతరావు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. 24 గంటల విద్యుత్ సరఫరా ప్రారంభం కాకమునుపే పవన్, కేసీఆర్‌ను ప్రశంసించడంలో అంతర్యమేమిటనీ ప్రశ్నించారు. కేసీఆర్ బుట్టలో పవన్ పడినట్లు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. 24 గంటల కరెంట్ సరఫరా గురించి రైతులు ఏమనుకుంటున్నారో తెలుసుకుని పవన్ మాట్లాడాలని వీహెచ్ సూచించారు. రైతు ఆత్మహత్యలపై పవన్ ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. వైస్సార్సీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి అవినీతి పవన్‌కు కనిపించింది కానీ కేసీఆర్ అవినీతి కనిపించలేదా? అని నిలదీశారు.అవినీతి రహిత పాలన కోసం పార్టీ పెడుతున్నట్లుగా ప్రకటించిన పవన్, అవినీతి సీఎంను ప్రశంసించడం చూస్తుంటే ఆయన చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తుందన్నారు. తెలంగాణలో పర్యటించిన తరువాత పవన్, కేసీఆర్ పాలన గురించి మాట్లాడితే బాగుటుందన్నారు. కేసీఆర్ పవన్ పొగడడం దారుణమని ఆయన అన్నారు. డ్రగ్స్ మాఫియాను కాపాడేందుకే పవన్ కేసీఆర్ ను కలిశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రపతి కార్యక్రమంలో ఇద్దరు కలినప్పుడే అనుమానం వచ్చిందని వీహెచ్ అన్నారు. కెల్విన్ పై ఎందుకు చార్జిషీట్ నమోదు చేయలేదని వీహెచ్ ప్రశ్నించారు.

ఇది నారా వారి అభివృద్ధి నామ సంవత్సరం

ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథ్ రెడ్డి



చిత్తూరు, సూర్య బ్యూరో : చిత్తూరు జిల్లా పాకాల మండలం గాదంకి జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి గ్రామ సభలో మంత్రి ఎన్. అమరనాథ్ రెడ్డి ప్రసంగించారు. ప్రభుత్వ అధికారులను గ్రామానికి, ప్రజల చెంతకు పంపి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ప్రజలు జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సమస్యలను ధైర్యంగా అధికారులకు వివరించి పరిష్కరించుకోవాలని కోరారు. రాష్ట్రంలో 16 వేల కోట్లు లోటు బడ్జెట్ ఉన్నా వేల కోట్ల ఖర్చుతో ముఖ్యమంత్రి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామంలో చేపట్టారన్నారు. గత మూడున్నర సంవత్సరాల్లో ఒక్క గాదంకి గ్రామంలోనే 6కోట్ల రూపాయలతో సంక్షేమాభివృద్ధి పనులను చేశామని, గ్రామంలో 23 లక్షలతో సిసి రోడ్డును ప్రారంభించినట్లు వివరించారు. అన్ని వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు కార్పొరేషన్ల ద్వారా ఈనెల 11న మండల కేంద్రాల్లో మెగా ఋణమేళా నిర్వహించి పెద్ద ఎత్తున 23వేల మందికి ప్రభుత్వ సబ్సిడీ రుణాలను పంపిణీ చేస్తామన్నారు. రూ.24 వేల కోట్లతో రైతు రుణ మాఫీ, డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ ద్వారా రుణ ఉపశమనం చేశామన్నారు. త్వరలో బీసీలకు చంద్రన్న పెళ్లి కానుక, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతిని అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. 46 లక్షల పెన్షన్లు, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి నెలకు 5 కేజీల బియ్యం, అడిగిన ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులను, దీపం కనెక్షన్లను అందిస్తున్నామన్నారు. గతంలో కరెంటు సరిగా ఉండేది కాదని, ప్రస్తుతం ముఖ్యమంత్రి రూ.4000ల కోట్లు ఖర్చు పెట్టి రైతులకు 7 గంటల నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నారని, జిల్లాలో 600 కోట్లు ఖర్చుతో నీరు-చెట్టు పనులు జరుగుతున్నాయన్నారు. ఆత్మగౌరవం పేరుతో ప్రతి ఇంటా వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మాణం చేసుకుని ఈ మార్చ్ నెల లోపు జిల్లాను సంపూర్ణ ఒడిఎఫ్ గా తీర్చిదిద్దాలని మంత్రి కోరారు. అంతకు ముందే గాదంకి ఒడిఎఫ్ గ్రామంగా ప్రకటించడంతో గ్రామస్థులను, సర్పంచ్ శాంతిని మంత్రి అభినందించారు. గాదంకి జన్మభూమి గ్రామ సభలో కలెక్టర్ శ్రీ పీఎస్ ప్రద్యుమ్న మాట్లాడుతూ ఈ సారి జన్మభూమి లో వినూత్నంగా 1365 గ్రామ పంచాయితీలలో ప్రతి రోజు 10 రోజుల పాటు గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఆద్వర్యంలో జన్మభూమి గ్రామ సభలు, ఒక్కో అంశంపై చర్చ ఉంటుందన్నారు. జన్మభూమికి ముందు, జన్మభూమి తర్వాత అనే విధంగా ఇంపాక్ట్ వచ్చేలా అధికారులు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం గ్రామ సభలను నిర్వహించాలని, ప్రతి గ్రామం టెన్ స్టార్ గ్రామంగా ఎదగాలని, ప్రతి అంగన్‌వాడీ కేంద్రం 9 స్టార్ సాధించాలని, మన ఊరి పండుగలా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని, ఈ జన్మభూమి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 13వేలు రేషన్ కార్డులు, 37 వేలు పెన్షన్లు, 23 వేల మందికి సంక్షేమ కార్పొరేషన్ ల ద్వారా సబ్సిడీ రుణాల పంపిణీ చేస్తున్నాము. 30 వేల పంట సంజీవని కుంటలు తవ్వుకోవాలన్నారు. ప్రతి గ్రామాన్ని ఒడిఎఫ్ స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని, ప్రతివారు తమ స్వంత గ్రామం కోసం కొంత సేవ చేయాలన్నారు. జడ్పి చైర్మన్ గీర్వాణి చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ ప్రజాలవద్దకే ప్రభుత్వ యంత్రాంగం వచ్చి పండుగలా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. అందరికీ ఆరోగ్యం, ఆనందం, ఆదాయం (ప్రతి కుటుంబానికి నెలకు 10 వేల ఆదాయం) కల్పనకు ముఖ్యమంత్రి, ప్రభుత్వం కృషి చేస్తోందని, జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కలెక్టర్ కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను, చంద్రన్న బీమా లబ్దిని, రైతు రుణ ఉపశమన పత్రాలను, కొత్త రేషన్ కార్డులను, పెన్షన్లను మంత్రి అమరనాథ్ రెడ్డి పంపిణీ చేసి , గ్రామానికి సేవ చేసిన పెద్దలను, అంగన్వాడీ కేంద్రాలకు 7 ఎల్ ఈ డి టివిలను డొనేట్ చేసిన మునీశ్వర రెడ్డిని మంత్రి సన్మానం చేశారు. తిరుపతి డివిజన్ జన్మభూమి స్పెషల్ ఆఫీసర్ రాష్ట్ర బిసి కార్పొరేషన్ ఎండి హర్షవర్ధన్, జెసి గిరిషా, జెసి2 చంద్రమౌళి, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్ శాంతి తదితరులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఉదయం9.30 గంటలకు పాకాల మండలం నేంద్రగుంట శ్రీవెంకటేశ్వర స్వామిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎన్. అమరనాథ రెడ్డి దర్శించుకున్నారు. జిల్లాపరిషత్ చైర్మన్ గీర్వాణి, తుడ చైర్మన్ నరసింహ యాదవ్, ఆలయ అర్చకులు, ధరణీ పతి చౌదరి ఆలయమర్యాదలతో స్వాగతం పలికి, దర్శనానంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం గాదంకిలో జరగనున్న జన్మభూమి-మావూరు కార్యక్రమంలో పాల్గొనడానికి బయలు దేరారు. స్వాగతం పలికిన వారిలో ఆలయ అర్చకులు, ధరణీ పతి చౌదరి, సర్పంచ్ బాలనాగేష్, జెడ్పిటిసి సురేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగరాజ నాయుడు, విశ్రాంత ఉద్యోగ సంఘాల సెక్రటరీ బాలాజీ, తదితరులు ఉన్నారు. పాకాల మండలం గాదంకిలో 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా లాంఛనంగా మంత్రి అమరనాథ్ రెడ్డి ప్రారంభించారు. రూ.23 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ను మంత్రి, కలెక్టర్ ప్రారంభించారు. గాదంకి వినోద్ కుమార్ రైతు పొలంలో పంట సంజీవనికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎన్. అమరనాధ రెడ్డి, జిల్లాపరిషత్ చైర్మన్ గీర్వాణి, జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న, తుడ చైర్మన్ నరసింహ యాదవ్ తదితరులు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గోపూజ చేసి పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు. ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. జన్మభూమి మావూరు లో సీఎం సందేశాన్ని ప్రజలకు వినిపించి, జన్మభూమి ప్రతిజ్ఞను మంత్రి చేయించారు. కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను మంత్రి లబ్దిదారులకు మంత్రి పంపిణీ చేశారు. గాదంకి గ్రామంలో గత మూడున్నర సంవత్సరాలలో సాధించిన ప్రగతిని, గత జన్మభూమిలో ప్రజా సమస్యలపై చేపట్టిన చర్యల నివేదికను ఎంపిడిఒ చదివి వినిపించారు. విద్యార్థులు, గ్రామ మహిళలు ప్రదర్శించిన సాంస్కృతిక, కోలాటం కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పెషల్ అధికారి సీనియర్ ఐఏఎస్ అధికారి హర్షవర్ధన్, జెసి గిరీష, జెసి2 చంద్రమౌళి, సబ్ కలెక్టర్ నిశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజ్‌గిరిలో సైనిక పాఠశాల ఏర్పాటు చేయాలి

ఎంపీ మల్లారెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో సైనిక పాఠశాలను ఏర్పాటు చేయాలని లోక్‌సభలో ఎంపీ మల్లారెడ్డి కోరారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో రెండు సైనిక పాఠశాలలు ఉండగా, రాష్ట్ర విభజన అనంతరం అవి ఏపీ పరిధిలోకి వెళ్లిపోయానన్నారు. ప్రస్తుతం సైనిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్థానికేతరులు అవుతున్నారని ఆయన సభ దృష్టికి తీసుకు వచ్చారు. అత్యున్నత ప్రమాణాలతో విద్యను అభ్యసించే విధంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో సైనిక పాఠశాలను ఏర్పాటు చేయాలని మల్లారెడ్డి సభకు విజ్ఞప్తి చేశారు.

సిఎం కెసిఆర్‌కు టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డి అభినందనలు




కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శశిధర్ రెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా సిఎమ్ కెసిఆర్‌ను క్యాంపు కార్యాలయంలొ కలిసి శుభా కాంక్షలు తెలిపారు.ఈ సంధర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతు సంక్షేమ పథకాల ఆరాధ్య దైవం సిఎమ కెసిఆర్ అన్నారు. దేశంలో ఏ ముఖ్య మంత్రి అమలు చేయని సంక్షేమ పథకాలు కెసిఆర్ అమలు చేస్తున్నారన్నారు. బంగార తెలంగాణ సాధన కెసిఆర్ తోనే సాధ్యమవుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు సిఎమ్ కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారన్నారు.

పశ్చిమ గోదావరిలో వాడవాడలా జన్మభూమి



ఏలూరు, సూర్య బ్యూరో : పశ్చిమ గోదావరి జిల్లాలో మంగళవారం తొలి రోజు జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ఊరూరా జరిగింది. జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారుల బృందాలు, ప్రభుత్వం నియమించిన ప్రత్యేకాధికారులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ కాటంనేని భాస్కర్ నియమించిన జిల్లా స్థాయి అధికారులు, మంత్రులు, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, అధికార పార్టి సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు. తొలిరోజు 110 గ్రామాల్లో, 9 పట్ట ణాల్లోని, 34 డివిజన్, వార్డుల్లో మొత్తం 144 చోట్ల గ్రామ సభలు జరిగాయి. ఈ సభల్లో జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు పితాని సత్యనారాయణ తణుకు మున్సిపాల్టిలో, కెఎస్ జవహర్ కొవ్వూరు మున్సిపాల్టి, చాగల్లు మండలంలో, పైడికొండల మాణిక్యాలరావు తాడేపల్లిగూడెం మున్సిపాల్టిలో పాల్గొన్నారు. ఎంపి మాగంటి బాబు ఏలూరు, కామవరపుకోట, కొయ్యలగూడెం మండలాల్లో పాల్గొన్నారు. భీమవరం ఎమ్మెల్యే వులపర్తి రామాంజనేయులు భీమవరం మున్సిపాల్టితో పాటు వీరవాసరం మండలంలో, చింతలపూడి ఎమ్మెల్యే పీతల సుజాత జంగారెడ్డి గూడెం నగర పంచాయితీలో, ప్రభుత్వ విప్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దెందులూరు మండలంలో పాల్గొన్నారు. గోపాలపురం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ద్వారకా తిరుమల మండలంలో, ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జి ఏలూరు మున్సిపల్ కార్పోరేషన్‌లో, నరసాపురం ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు నరసాపురం మునిసిపాలిటీతోపాటు మొగల్తూరు మండలంలో పాల్గొన్నారు. నిడదవోలు ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, పెరవలి మండలంలో, పాలకొల్లు ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు పాకొల్లు మున్సిపాల్టిలో, పోలవరం ఎమ్మెల్యే మొడి యం శ్రీనివాసరావు కొయ్యలగూడెం మండలంలో, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తణుకు మున్సిపాల్టిలో, ఉండి ఎమ్మెల్యే వి.శివరామరాజు, ఆకివీడు, కాళ్ళ, పాలకోడేరు మండలాల్లో ఉంగుటూరు ఎమ్యెల్యే గన్ని వీరాంజనేయులు భీమడోలు, గణపవరం మండలాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్సీలు రాము సూర్యారావు ఏలూరు మండలంలో, అంగర రామ్మోహనరావు ఉండి మండలంలో జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో పాల్గొన్నారు.

16న శ్రీవారి పార్వేట ఉత్సవం



తిరుమల, సూర్య ప్రతినిధి : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పార్వేట ఉత్సవం సంక్రాంతి కనుమ పండుగనాడైన ఈ నెల 16న అత్యంత ఘనంగా జరగనుంది. అదే రోజున గోదాపరిణయోత్సవం విశేషంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం 1 గంటకు శ్రీ మలయప్పస్వామి వారు, శ్రీకృష్ణ స్వామి వారు పార్వేట మండపానికి వేంచేవు చేస్తారు. అక్కడ ఆస్థానం, పారువేట కార్యక్రమాలు నిర్వహిస్తారు.

పురందరదాస ఆరాధనోత్సవం :

ప్రముఖ కన్నడ సంగీత పదకవితా పితామహుడైన శ్రీ పురందరదాస ఆరాధన మహోత్సవాన్ని ఈ నెల 16న తిరుమలలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 6 గంటలకు నారాయణగిరి ఉద్యానవనాలకు శ్రీవారి ఆలయం నుంచి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్ళి ఊంజల్‌సేవ నిర్వహిస్తారు. ఇందులో ప్రముఖ కళాకారులు పాల్గొని శ్రీ పురందరదాస కీర్తనలను గానం చేస్తారు. టిటిడి దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు.

ఆర్జిత సేవలు రద్దు : ఈ ఉత్సవాల కారణంగా ఈ నెల 16వ తేదిన శ్రీవారి ఆలయంలో నిర్వహించే తోమాలసేవ, అర్చన అష్టదళపాదపద్మారాధన, కల్యాణోత్సవం. ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.

అభివృద్ధి ఫలాలు అందించేందుకే జన్మభూమి

ఎమ్మెల్యే జలీల్‌ఖాన్



ప్రజల సమస్యల పరిష్కారంలో పేదలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందించటంలో జన్మభూమి కార్యక్రమం ఒక ముఖ్య భూమికను పోషిస్తుందనడంలో సందేహం లేదని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ తెలియజేశారు. మంగళవారం స్థానిక 27 వ డివిజన్ భవానీపురంలో గల మసీదు సెంటర్‌లో ఏర్పాటు చేసిన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న తోడ్పాటుతో పశ్చిమ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గత జన్మభూమి కార్యక్రమంలో వివిధ సమస్యలపై పెట్టుకున్న అర్జీలను అధికారులు పరిశీలించి వాటిని పరిష్కరిస్తున్నారన్నారు. స్థానికంగా ఉన్న రోడ్ల నిర్మాణాలను కోట్ల రూపాయలతో పూర్తిచేసి స్థానికులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలో గల పట్టాల ఇళ్లకు రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని రాబోయే 2,3 నెలల్లోవు పూర్తిచేసి వారికి న్యాయం చేస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో పెన్షన్లను మంజూరు చేస్తున్నామని, వారికి త్వరలోనే అ డబ్బులను అన్‌లైన్‌లో వేస్తామన్నారు. పేదలకు పెద్ద కొడుకుగా ఉంటూ రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయదుకే దక్కుతుందన్నారు. అలాంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజలు పట్టం కట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాబోయే కాలంలో పశ్చిమ నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు అందించనున్నామన్నారు. అభయ హస్తం స్కాలర్‌షిప్స్ మంజూరైన విద్యార్థినికి స్కాలర్‌షిప్ చెక్కును అందించారు. ప్రజలు సంతోషంగా ఉండటానికి తన కుటుంబం గురించి ఆలోచించకుండా ప్రజల అభివృద్ధే తన సంతోషంగా భావిస్తూ ప్రజల కోసం ముఖ్యమంత్రి అనునిత్యం కష్టపడుతున్నారన్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ఏడున్నర కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని, ఆయన చేసే మంచి పనులను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రజలపై ఉంద న్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో పేదల సంక్షేమానికి ఎన్నో అభివృద్ధి పనులు చేస్తూ పేదల పెద్దన్నగా నిలుస్తున్నారన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆరు వస్తువుల గల సంక్రాంతి కానుకల కిట్‌ను అందించారు. చంద్రన్న బీమా ద్వారా రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు అసరాగా ఉంటూ భరోసా కల్పిస్తున్నామన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్లు, వృద్ధాప్య ఫించన్లు, వితంతు ఫించన్లు, వికలాం గుల ఫించన్లు, చేనేత ఫించన్లు అందిస్తూన్నామన్నారు. పశ్చిమ నియోజక వర్గంలో ఉన్న స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా రుణాలు మంజూరు చేయిస్తున్నామన్నారు. మహిళా సమాఖ్యలకు రివాల్వింగ్ ఫండ్ అందిస్తూ చేయూతను అందిస్తున్నామన్నారు. 27వ డివిజన్ 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ హబిబుల్లా, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షేక్ కాజా, నోడల్ అధికారి కోటేశ్వర రావు, టీమ్ లీడర్ డి.ఈ రవికుమార్, మెడి కల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఇనాం భూముల విషయంలో ప్రభుత్వానికి ఉదయ భాను హెచ్చరిక

విజయవాడ, సూర్య బ్యూరో : కృష్ణా జిల్లాలో 15900 ఎకరాలు జగ్గయ్యపేట పట్టణం పరిధిలో 1500 ఎకరాలు మరియు మండల పరిధిలో 2000ఎకరాల ప్రవేటు భూములను ప్రభుత్వ నిషిద్ధ జాబితాలో దేవాదాయ శాఖ వారు ఇనాం భూములు అని ప్రకటించడంతో గత సంవత్సరన్నర కాలంగా సంబంధిత భూ యజమానులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని ప్రైవేటు భూములను ప్రభుత్వమే కబళించాలని చూడటం దారుణం అని వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయవాడ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు సామినేని ఉదయభాను తెలిపారు. జగ్గయ్యపేట పట్టణంలో మంగళవారం 5వ విడత జన్మభూమి కార్యక్రమం జరిగే వేదిక వద్ద వై.యస్.ఆర్.సి.పి నాయకులతో కలసి ప్రభుత్వ నిర్లక్షాన్ని, ప్రజాప్రతినిధుల అసమర్ధతను నల్లజండాలు,ప్లేకార్డుల ద్వారా నిరసన తెలిపారు. ముఖ్యంగా 50, 60సంవత్సరల నుండి భూములను కొనుక్కుని లేఔటులను చేయించుకొని భవనాలను నిర్మించిన వారితోపాటు ఒక్కో ఆస్థి పదుల సంఖ్యలో చేతులు మారిందని ఇంతకాలం నుండి అనుభవిస్తున్నా ప్రభుత్వం నిషిద్ధ జాబితాలో పెట్టడంతో ఈ భూముల అమ్మకాలు కొనుగోళ్లు నిలిచిపోయాయి అని, బ్యాంకు వారు లోన్ ఇవ్వడం లేదని, తనఖాకు కూడా ఈ భూములు పనికిరాకుండా పోయాయని, కనీసం మున్సిపల్ ప్లానులు కూడా ఇవ్వకపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళన మానసిక ఒత్తుదులకు గురయ్యారని, ఈ భూములు కట్నంగా ఇచ్చినవారు కొందరు ఐతే, పై చదువులకు లోన్స్ కోసం కొందరు, అమ్ముకొని అప్పులు తీర్చుకుందామని కొందరు, ఈ ఇనాం భూముల వ్యవహారంతో వారి కుటుంబాలలో గందరగోళ పరిస్థితి ఏర్పడిందని, ఆస్తులు వుండి కూడా వూట గడవని స్థితిలో రోడ్డెక్కిన ప్రజలకు వై.యస్.ఆర్.సి.పి బాసటగా నిలువుట కోసం ముందుకు వచ్చిందని ప్రభుత్వం దీని మీద పరిష్కారం చూపకపోతే ప్రజల మద్దతుతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో1వ వార్డు కౌన్సిలర్ వేముల పద్మావతి వేంకటేశ్వరరావు, వై.యస్.ఆర్.సి.పి జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షులు తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ చిన్నా, తుమ్మల ప్రభాకర్, చౌడవరపు జగదీష్, మారిశెట్టి కోటేశ్వరరావు, నీలం నరసింహా రావు, శేషం ప్రసాద్, మండలపార్టీ అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు



జన్మభూమి-మా ఊరు సరైన వేదిక

- ఏ సమస్య అయినా వెంటనే పరిష్కరిస్తారు
- 1100 కాల్ సెంటర్ ద్వారా సమస్యలు సత్వర పరిష్కారం
- పేద ముస్లిం యువతుల వివాహానికి దుల్హన్ పథకం
- ఇళ్లులేని పేదలు దరఖాస్తులు చేసుకోవాలి స్పీకర్
- జన్మభూమి - మా ఊరు సరైన వేదిక : స్పీకర్ కోడెల

అమరావతి, సూర్య బ్యూరో : పజా సమస్యలు తెలుసుకోని వెంటనే పరిష్కరించడానికి జన్మభూమి మాఊరు సరైన వేదిక అని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో భాగంగా నరసరావు పేట డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం, నరసరావుపేట మండలం ములకలూరు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ కోడెల మాట్లాడుతూ



ప్రజా సమస్యలు తెలుసుకోని పరిష్కరించడానికి 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమం సరైన వేదికని, ప్రభుత్వంలోని అన్ని శాఖలు ఈ కార్యక్రమంలో ఉన్నందున ఏ సమస్య అయినా వెంటనే పరిష్కరిస్తారని ఆయన అన్నారు. నరసరావుపేటలో గత 70 సంవత్సరాల కాలంలో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప మిగతా ప్రభుత్వాలు ఏమైనా చేశాయా? ప్రజలు అధికారం ఇచ్చింది అనుభవించడానికి కాదు అభివృద్ధి, ప్రజాసేవ చేయడానికి అని అన్నారు. నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక లోటులో సైతం అభివ ద్ధి, సంక్షే మంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్నదని ఆయన పేర్కొన్నారు. అభివ ద్ధి, సంక్షేమం విషయంలో రాజధాని, పోలవరం, పట్టిసీమ, సచివాలయం, 24గంటల విద్యుత్, దేశంలోనే మొదటిసారిగా కృష్ణా, గోదావరి కలయిక, పెద్ద ఎత్తున విదేశీ పెట్టుబడులు, జాతీయ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ఇలా అనేక విషయాలలో ప్రపంచ బ్యాంకే పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రం ఏపీని ప్రకటించిందంటే అది సీఎం చంద్రబాబు పరిపాలనా దక్షిత అని స్పీకర్ కోడెల శివప్రసాదరావు స్పష్టం చేసారు. రూ. 200 ఉన్న పెన్షన్ 1000 రూపా యల పెంపు, గ్రామాల్లో 80 శాతం సీసీ రోడ్లు, శ్మశానవాటికలు, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, పంట కుంటలు, వ్యవసాయానికి రైతు రథం ట్రాక్టర్లు, ఆయిల్ ఇంజన్లు, తైవాన్ స్పేయర్లు, సకాలంలో నాణ్యమైన ఎరువులు పంపిణి ఇలా ఎన్నో కార్యక్రమాలను ఈ ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు.

అంత్యోదయ మిషన్ కింద దేశ వ్యాప్తంగా ఎంపికైన 83 అత్యుత్తమ గ్రామాల్లో 33 మన గ్రామాలే. దేశంలోనే మొదటిసారిగా ఆర్థిక లోటులో సైతం రాష్ట్ర బడ్జెట్లో రైతులకు 24వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే. బడికొస్తా పథకం కింద 66.81కోట్లతో 1,81,556 విద్యార్థినులకు సైకిళ్ళు. 1100 కాల్ సెంటర్ ద్వారా సమస్యలు సత్వర పరిష్కారం. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొన కరెంట్ సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే రూపుమాఫి 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే. గతంలో రైతులు ఎరువుల కోసం క్యూ లైన్‌లో



ఉండి పోలీస్ లాఠీచార్జి తిన్నారు. కాని నేడు రైతులకు అటువంటి పరిస్థితులు లేకుండా చేశామన్నారు. పేద ముస్లిం యువతుల వివాహానికి దుల్హన్ పథకం కింద ప్రభుత్వం చేయూత నిస్తుంది. ప్రజలు తమ తమ పిల్లలను స్కూలుకు పంపించ డం, మొక్కలు నాటడం, కట్టుకున్న మరుగుదొడ్లు వాడుకోవడం, పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాల న్నారు. నరసరావుపేట నియోజకవర్గం పరిధిలో ఇళ్లులేని పేదలు దరఖాస్తులు చేసుకోవాలని స్పీకర్ కోరారు. ఇప్పటికే దాదావు 80శాతం రోడ్లు పూర్త య్యాయి. మిగిలినవి రానున్న సంవత్సర కాలంలో పూర్తి చేసుకోబోతున్నాం అని ఆయన అన్నారు. ప్రపంచం లో ఎవ్వరూ ఊహించని విధంగా, ఆదర్శంగా తీసుకునే విధంగా శ్మశాన వాటికలు, మరుగు దొడ్లు నిర్మించి రికార్డు సృష్టించాం అని స్పీకర్ కోడెల అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం కోడెల శివప్రసాదరావు స్టేడియంలో జరిగిన జన్మభూమి మావూరు కార్యక్రమంలో పిల్లలకు అక్షారాభ్యాసం, అన్నప్రాసన, ములకలూరులో జరి గిన జన్మభూమిలో లబ్దిదారులకు చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులు, పిల్లలకు స్కాలర్ షిప్స్ లను స్పీకర్ కోడెల శివప్రసాదరావు, ఎమ్మెల్సీ షరీఫ్‌లు అందజేశారు.

ఫార్మా డీ చేసిన వారికి పోస్టులు భర్తీ చేయాలి

ఎమ్మెల్సీ సోము వీర్రాజు



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రం లోని ఫార్మా డీ పూర్తిచేసిన వారికి ఆసువత్రు ల్లో ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, కొత్తగా ఉద్యోగావకాశాలు కల్పించాలని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. 2008లో కేంద్ర ప్రభుత్వం పార్మా డీ కోర్సును ప్రవేశపెట్టిం దన్నారు. ఆరేళ్ల పాటు జరిగే ఈ కోర్సును ఫార్మా కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఫార్మసీ యాక్ట్ 1948 సెక్షన్ 10 ప్రకారం గుర్తించా రన్నారు. అ కోర్సు వల్ల ఫార్మాస్యూటికల్ టెక్నా లజి, ఫార్మకాలజి, ఫార్మాకోర్ థరోపి, పాసాలజి, టాక్సికాలజి, క్లినికల్ రీసెర్చి, ఫార్మా కోక్ననటీస్, థెరవ్యూటిక్ గ్రడ్ మానిటరేటింగ్ తదితర విషయాల్లో నైపుణ్యం సాధించిన కారణంగా నాణ్యమైన చికిత్స అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ వైద్య విద్యను అభివృద్ధి చెందిన దేశాలు, ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించా రన్నారు. ఈ డిగ్రీ పొందిన వారిని ప్రభుత్వం రాష్ట్రంలోని ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులు, హెల్త్ కేర్ ప్రోగ్రాములు, టీబీ నియంత్రణ, మలేరియా నియంత్రణ, ఎయిడ్స్ నియంత్రణలకు వినియోగించవచ్చని కేంద్ర ఆరోగ్య శాఖమంత్రి జగత్ ప్రకాష్ నడ్డాకు పంపిన నివేదికలో పేర్కొన్నారు. వైద్యుల కొరత అధికంగా ఉండటం వల్ల ఫార్మాడీకోర్సు చేసిన వారిని వైద్యు నిపుణులగా వినియో గించుకోవచ్చని కోరారు. వీరి సేవల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు, మెటర్నిటీ, పిల్లల వైద్యంలో అయ్యే ఖర్చులను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. ప్రతి ఆసుపత్రిలో ఫార్మసిస్ట్ తప్పక ఉండాలని కోరారు.

ఫార్మా డి కోర్సు చేసిన వారికి స్వయం ఉపాధి అందించేలా రుణ సదుపాయం కల్పించాలి. అన్ని జిల్లాల్లో డ్రగ్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌లు స్థాపించి వాటిలో 24 గంటలు అందు బాటులో ఉండేలా వీరి సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పేషెంట్ కౌన్సిలింగ్ సెంటర్లను ప్రతి ఆసుపత్రిలో ప్రారంభించాల న్నారు. ఫార్మా డీ కోర్సు చేసిన వారిని డ్రగ్ ఇన్స్పెక్టర్లు, మలేరియా ఇన్స్పెక్టర్లు, ఫుడ్ ఇన్స్పెక్టర్లు, హెల్త్ ఇన్స్పెక్టర్లుగా కూడా నియమించుకోవాలని కోరారు. 1977 హాథీ కమిటి, 1999 ఎన్‌హెచ్‌ఆర్‌సీ నివేదిక ప్రకారం ఆసువత్రుల్లో ఫార్మసీ కోర్సుచేసిన వారిని నియమించుకోవాలనే నిబంధనను పాటించేలా చేయించాలని ఫార్మా డీ కోర్సు చేసిన వారిని ఉపయోగించుకోవాలని చెప్పారు. ఫార్మా డీ కోర్సులు చేసే వారికి ఇంటర్న్‌షిప్ కాలంలో స్టైఫండ్ ఇవ్వాలని కోరారు

వాడవాడలా 5వ విడత జన్మభూమి

విజయవాడ, సూర్య బ్యూరో : పేదలకు అభివృద్ధి, సంక్షేమాలు అందించటంలో జన్మభూమి కార్యక్రమం ఒక పండుగ వాతావరణంలో నిర్వహించడంతోపాటు స్థానిక సమస్యల పరిష్కారానికి ఒక వేదికగా నిలుస్తుందని ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు ఛైర్మన్ వర్ల రామయ్య తెలిపారు. మంగళవారం పశ్చిమ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హౌసింగ్ బోర్డు ఛైర్మన్ వర్ల రామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి కాళ్ల వద్దకు ప్రభుత్వాన్ని దగ్గరగా తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. అనాడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు స్థానిక సమస్యలపై దృష్టి పెట్టి ప్రజల వద్దకు పాలనను తీసుకువచ్చారన్నారు. అధికారులు ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి మీ ముందుకు వచ్చారని, మీ సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. సామాన్యుడు పడుతున్న కష్టాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గమనించి చంద్రన్న భీమాను తీసుకువచ్చారన్నారు. ఏ.పి. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్ మీరా మాట్లాడుతూ పేదలకు పెద్ద కొడుకుగా ఉంటూ రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయడుకే దక్కుతుందన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలు సంతోషంగా ఉండటానికి తన కుటుంబం గురించి

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు ఛైర్మన్ వర్ల రామయ్య

కూడా ఆలోచించకుండా ప్రజల అభివృద్ధే తన సంతోషంగా భావిస్తూ కష్టపడుతున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రజలు పడుతున్న కష్టాలను తన కష్టాలుగా భావించి పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వడంలో ముందు చూపుతో వ్యవహరిస్తున్నా రన్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ఏడున్నర కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. రెండు నెలలలోవు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనే కాలనీలకు పట్టాల స్థానంలో రిజిస్ట్రేషన్స్ చేస్తామన్నారు. చంద్రన్న భీమా, అభయ హస్తం స్కాలర్‌షిప్స్ లబ్దిదారులకు అందించారు. అర్జీదారుల వివిధ రకాల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తూర్పు నియోజకవర్గంలో 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షానే పార్టీలకు అతీతంగా అమలు చేయడం జరుగుతోందని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. మొగల్‌రాజపురంలో 5వ విడత జన్మభూమి సంక్షేమం సంతృప్తి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ మౌలిక వసతుల కోసం, ఇళ్లు నిర్మించుకునేందుకు రుణం మంజూరు చేయిస్తామన్నారు. జన్మభూమిని ఒక కార్యక్రమంలా కాకుండా ఒక వేడుకగా పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణి స్త్రీలకు సామూహిక శ్రీమంతాల వేడుకను, లబ్దిదారులకు



రేషన్‌కార్డులు ఫించన్ల పంపిణీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు హబీబుల్లా, రామయ్య, దోమకొండ జ్యోతి, నోడల్ అధికారి కోటేశ్వరరావు, టీమ్ లీడర్ డి.ఈ రవికుమార్, మెడికల్ ఆఫీసర్, పత్తి నాగేశ్వరరావు, పి.వి. సుబ్బయ్య, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షేక్ ఖాజా, ఎమ్మెల్సీ ఆఫీసు ఇంచార్జి కాంద్రేగుల రవీంద్ర, మల్లిఖార్జునరావు, తిరుమలేష్, మైలవరపు కష్ణ, బెనర్జీ, మహేంద్ర, జోషి, రమేష్, రాంపిళ్ళ శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గ ప్రత్యేక అధికారి కె. కోటేశ్వరరావు, ఎఎస్‌వొ శివరామ ప్రసాదు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే విద్యాభివృద్ధి



విజయవాడ, సూర్య బ్యూరో : క్రీడలతోనే విద్యాభివృద్ధి సాధ్యపడుతుందని ఎపి రాష్ట్ర క్రీడల ప్రత్యేకాధికారి పత్తిపాటి రామకృష్ణ అన్నారు. ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న అంతర్ పాఠశాలల క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం మంగళవారం హిందూ హైస్కూల్‌లో ముగిసింది. ఈ సందర్భంగా పత్తిపాటి రామకృష్ణ మాట్లా డుతూ ప్రతి విద్యా సంస్థలోను రోజుకు గంటపాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. క్రీడలతో శారీరక ఉల్లాసంతోపాటు మానసికోల్లాసం కలిగి తద్వారా విద్యావ్యాప్తికి దోహదపడుతుందన్నారు. కమిటీ అధ్యక్షులు రావిక్రింది రామస్వామి మాట్లాడుతూ తమ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలు క్రీడల్లో అంతర్ జాతీయ స్థాయిలో అనేకసార్లు ప్రతిభ కనబర్చిన విషయాన్ని గుర్తు చేశారు. కమిటీ ప్రథమ కార్యదర్శి కెఎల్‌వి.మోహనరావు మాట్లాడుతూ తమ అనుసంధానంగా నడుస్తున్న పాఠశాలలు అన్నింటిని ఏకత్రాటిపైకి తీసుకొచ్చి టగ్ ఆఫ్ వార్, కబడ్డీ పోటీలను విద్యార్థులతో నిర్వహించినట్లు చెప్పారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గొల్లబాబా విజయ్‌కుమార్, కొత్త నాగేశ్వరరావు, మద్ది సుబ్బారావు, శ్రీరాం రాధాకృష్ణమూర్తి, కొత్త వెంకటేశ్వరావు, కనిగిచర్ల శంకరరావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బర్ధన్ స్ఫూర్తితో రాజ్యాంగ, లౌకికవాద పరిరక్షణ

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ

విజయవాడ, సూర్యబ్యూరో : దేశంలో లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, దివంగత నేత అర్ధేందు భూషణ్ బర్ధన్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ప్రతిజ్ఞ చేశారు. విజయవాడలోని దాసరిభవన్‌లో సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో ఏబీ బర్ధన్ ద్వితీయ వర్ధంతి కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా బర్ధన్ చిత్రపటానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీ యూసీ) జాతీయ ప్రధాన కార్యదర్శిగా, దీర్ఘకాలంపాటు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బర్ధన్ ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. విద్యార్థి దశలోనే నాగపూర్‌లో జరిగిన స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని అనేక కష్ట నష్టాలను ఎదుర్కొని విద్యార్థి, యువజనుల్లో వామపక్షభావాల్ని పెంపొందింప చేసేందుకు కృషి చేసారన్నారు. నాగపూర్ శాసనసభ్యునిగా ఎన్నికై అసెంబ్లీలో కష్టజీవుల సమస్యల పరిష్కారానికి పాటుపడ్డారన్నారు. తన పూర్తి జీవితాన్ని పార్టీ నిర్మాణం, అభ్యున్నతికి అంకితం చేసారని కొనియాడారు. బర్ధన్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా చేస్తున్న సమయంలో దేశంలో అనేక రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయన్నారు. యూపీఏ ప్రభుత్వానికి వామపక్ష పార్టీలు బయట



నుంచి మద్దతు తెలియచేసిన సమయంలో ఏర్పాటైన సమన్వయ కమిటీలో బర్ధన్ కీలకమైన ప్రాను పోషించారన్నారు. దేశంలోని శ్రమజీవులకు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం మందుకు రావడానికి, సమాచార హక్కు చట్టం రూపకల్పన, అమలుకు విశేషమైన కృషి చేసారని తెలిపారు. ముఖ్యంగా సీపీఐసీపీఎం ఐక్యతను ఆకాంక్షిస్తూ, కమ్యునిస్టు ఉద్యమం పునరేకీకరణ కోసం పరితపించారన్నారు. ఆ మహనీయుని మరణం తర్వాత ఆయన గదిలో ఉన్న అతి కొద్ది వస్తువులే కమ్యునిస్టు ఆస్తిగా, నిస్వార్థ ప్రజాసేవకునిగా జాతీయ మీడియా కీర్తించిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో లౌకివాదాన్ని పరిరక్షించేందుకు అనేక పోరాటాలు చేయడమే కాకుండా కష్టజీవుల కోసం అహర్నిశలూ కష్టించా రన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్నే మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని, సాక్షాత్తు కేంద్రమన్త్రులే అంబేద్కర్‌ను అవమానపరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో లౌకికవాదానికి పెనుముప్పు ఏర్పడుతోందన్నారు. ఒకవైపు కార్పోరేట్లకు కొమ్ముకాస్తూ మరో వైపు మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు. అవినీతి, లంచగొండితనం విచ్చలవిడిగా పెరిగిపోతోందన్నారు.

కేంద్రంలో, రాష్ట్రాల్లో పార్టీ ఫిరాయింపులు పెద్దఎత్తున జరుగుతున్నాయని, రాజకీయ నైతిక విలువలకు పాతరేస్తున్నారని తెలిపారు. దళితులు, మైనార్టీలపై దాడులు చేస్తున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా ప్రతి కమ్యునిస్టు బర్ధన్‌ను ఆదర్శంగా తీసుకొని సమాజ పురోగతిలో పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు. దళితులు, మైనార్టీలకు అండగా నిలుస్తామని సీపీఐ ప్రతిజ్ఞ పూనుతున్నట్లు ఆయన వివరించారు. రాజకీయ విలువలను కాపాడేందుకు, ప్రజాతన్త్రవాదాన్ని బలపరచే పద్ధతుల్లో కార్యక్రమాలను కొనసాగిస్తామని రామకృష్ణ స్పష్టం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, రావుల వెంకయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేసు, ఏపీ రైతు సంఘం నేతలు కేవీవీ ప్రసాద్, ఎం యలమదరావు, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి దుర్గాభవానీ, సీపీఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వనజతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి


వెలంపల్లి శ్రీనివాసరావు



విజయవాడ, సూర్య బ్యూరో : పార్టీ ఇచ్చిన పదవులకు కట్టుబడి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో వైకాపా గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కష్టపడి పని చేయాలని వైకాపా నగర అధ్యక్షులు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. వైకాపా నగర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా అమర్లపూడి రాజసుకుమార్ నియమితులైన సందర్భంగా పశ్చిమ నియోజక వర్గంలో వైకాపా నగర అధ్యక్షులు వెలంపల్లి శ్రీనివాసరావును మంగళవారం పార్టీ కార్యాలయంలో కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి, వెలంపల్లి శ్రీనివాసరావులు తమను నియామకం చేసినం దుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి మైలవరపు దుర్గారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బూదాల శ్రీనివాస రావు, నగర కార్యదర్శులు పూనూరి సతీష్‌రాజు, టి.ఇంద్ర, వెన్నం రజనీ, కంపా గంగాధర్‌రెడ్డి, బట్టిపాటి శివ, కనిశెట్టి లక్ష్మణరావు, విక్రం అమర్లపూడి, ఎం. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వస్తేనే

రైతులకు స్వర్ణ యుగం



అమరావతి, సూర్య బ్యూరో : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు స్వర్ణ యుగం వస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని ఆ పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తిప్పారెడ్డి రామ కృష్ణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సంకల్ప యాత్రలో జగన్ రైతులకు అనేక వరాలు ఇచ్చారని ఆ వరాలన్ని నెరేవేర్ రోజు సగ్గరలో ఉందని ఆయన అన్నారు. కర్నాటకలో మాదిరిగా ఏపీలో కూడా పడు పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు జగన్ సిద్ధమయ్యారు. కర్నాటకలో లీటరు పాల కు నాలుగు రూపాయలు సహకార సంఘ సభ్యులకు అందిస్తున్నారని అన్నారు. అదే తరహాలో ఏపీలో కూడా లీటరుకు 4 రూపాయలు ఇచ్చే విధంగా చేస్తానని జగన్ హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఏటా సన్న చిన్న కారు రైతులకు 12 500 ఇస్తామని చెప్పారు. పంట వెయ్యక ముందే గిట్టుబాటు ధర ఇస్తామని చెప్పారు. దీని వల్ల రైతుకు ఎంతోలాభదాయకంగా మారుతుంది. రైతులను ఆదుకునేందుకు ధరల స్థిరీకరణ నిధి మూడు కోట్లతో ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ హామీలను అమలు చేయడం శ్రీ జగన్ గారికి సాధ్యమవుతుంది. రైతన్న రాజ్యం రావాలంటే జగన్ అన్నను ఈ రాష్ట్ర రైతన్నలు ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధమయ్యారని ఆయన అన్నారు. జగన్ గారు చేపట్టిన సంకల్ప యాత్రకు రైతులు పెద్ద సంఖ్యలో వస్తున్నారని వారి సంజీలను సావధానంగా జగన్ గారు వింటున్నారని ఆయన అన్నారు. వ్యవసాయ అనుబంధమైన పాడి పరిశ్రమను అభివ ద్ధి చేసేందుకు జగన్ గారు కంకణం కట్టుకున్నారని ఆయన అన్నారు. కొంతమంది టిడిపి నేతలకు జగన్ యాత్ర చూసి బెంబేలెత్తున్నారని ఆయన ఆరోపించారు. జగన్ చేస్తున్న హామీలు చూసి టిడిపి లో కలవరం మొదలైందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా టిడిపి నేతలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిదని ఆయన హితవు పలికారు.


కనకదుర్గమ్మను దర్శించుకున్న హీరోయిన్ తమన్నా



విజయవాడ, సూర్య బ్యూరో : ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత కనక దుర్గమ్మను ప్రముఖ హీరోయిన్ తమన్నా ఆమె తల్లి రజనీ భాటియాతో కలిసి దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రైవేటు సెక్యూరిటీ వచ్చినప్పటికీ తమన్నాను గుర్తించిన పలువురు ఆమెతో మాట్లాడేందుకు, సెల్ఫీలు దిగేందుకు పోటీ పడటంతో తోపులాట చోటు చేసుకుంది. అతి కష్టంమీద ఆమెను మల్లికార్జున మహా మండపం లిఫ్ట్ మార్గం వద్దకు చేర్చారు. తొలుత దేవస్థానం సిబ్బంది కూడా ఆమెను దర్శనం చేయిం చేందుకు పోటీపడ్డారు. దుర్గగుడి విశిష్టతను వైదిక కమిటీ సభ్యుడు శంకర శాండిల్య ఆమెకు వివరించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వ చనం చేయగా ఆలయ సిబ్బంది అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

వాడవాడలా 5వ విడత జన్మభూమి

విజయవాడ, సూర్య బ్యూరో : జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు విజయవాడ రూరల్ గొల్లపూడి, చందర్లపాడు మండలం కూనయ్య పాలెం, కంకిపాడు మండలం పునాది పాడు తదితర ప్రాంతాలలో పాల్గొని అర్హులైన లబ్దిదారులకు పెన్షన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న బీమా క్లైమ్స్ అందించారు. న్యాయ, యువజన, క్రీడా శాఖల మంత్రి కొల్లు రవీంద్ర మచిలీ పట్నం మున్సిపాలిటిలోని 1, 2, 3, 4 వార్డులలోను, మచిలీపట్నం రూరల్ పెద్దపట్నం, విజయవాడ రూరల్ కానూరులలో జరిగిన జన్మభూమి కార్యక్రమాలలో పాల్గొని వివిధ పథకాల క్రింద అర్హులైన లబ్దిదారులకు వాటిని అందించారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ కైకలూరు మండలం



వామవర ప్పాడు, తామరకొల్లు, మండవల్లి గ్రామాలలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న పథకాలను వివరించారు.



కాపు కార్పొరేషన్ ఛైర్మన్ సి.హెచ్ రామాను జయ కలిదిండి మండలం కోచెర్ల గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ బి. లక్ష్మీకాంతం పెనమలూరు, నందిగామలలో నిర్వహించిన జన్మభూమి - మాఊరులో పాల్గొని పథకాల విశిష్టతను ప్రజలకు వివరించారు. జాయింట్ కలెక్టర్ విజయ్‌కృష్ణన్ అడవి నెక్కలం గ్రామం లోను, నూజీవీడు మున్సిపాలిటీ పరిధిలో 1, 30 వార్డులలోను జరగగా, సెంట్రల్ నియోజక వర్గంలో శాసనసభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు భాగస్వామ్యం అయ్యారు.



సూర్య



ధీర
VOICE OF WOMEN



మీ అందానికి
బ్రౌన్ స్పాట్స్ ఆటంకమా?

బ్రౌన్ స్పాట్స్ అనేవి హానీకరమైనవి కాకపోయినా ఇవి చర్మ సౌందర్యాన్ని దెబ్బతీస్తాయి. అందుకే, బ్రౌన్ స్పాట్స్ కలిగి ఉండటం వలన అమ్మాయిలు కాస్త ఇబ్బందికి గురవుతారు. ఈ బ్రౌన్ స్పాట్స్ ని తొలగించాలని అనుకుంటే మీరు ఖచ్చితంగా సాంప్రదాయ సౌందర్య చిట్కాలపై ఆధారపడవలసిందే. ఈ సాంప్రదాయ సౌందర్య చిట్కాలు నేటి కెమికల్ బ్యూటీ ప్రోడక్ట్స కన్నా అద్భుతమైన ఫలితాలను అందిస్తాయని మీరు గుర్తించాలి. ఈ రెమెడీస్ గురించి మీకు వివరించే ముందు ఏయే కారకాల వలన చర్మంపై బ్రౌన్ స్పాట్స్ ఏర్పడతాయో తెలుసుకుందాం.

కొన్ని అంతర్గత కారకాలు కాగా మరికొన్ని బాహ్య కారకాలు. విపరీతమైన ఎండలో బయటికి వెళ్లడం, విటమిన్ లోపాలు, ఒత్తిడి వంటివి కొన్ని సాధారణ కారణాలు. ఇక్కడ, బ్రౌన్ స్పాట్స్ నుంచి మీకు ఉపశమనం కలిగించే అద్భుతమైన చిట్కాలను పొందుబరిచాము.

1. ఆపిల్ సిడర్ వినేగార్

కాస్తంత ఆపిల్ సిడర్ వినేగార్ ని డిస్టిల్డ్ వాటర్ తో కలపండి.
ఈ మిశ్రమంలో కాటన్ బాల్ ని ముంచి దాంతో చర్మంపైనున్న బ్రౌన్ స్పాట్స్ పై రుద్దండి.
ఈ మిశ్రమాన్ని ప్రభావిత ప్రదేశంపై కనీసం పది నుంచి పదిహేను నిమిషాల వరకు ఉండనిచ్చి ఆ తరువాత చల్లటి నీటితో చర్మాన్ని శుభ్రపరచండి.
ఈ హోమ్ ట్రీట్మెంట్ ను కనీసం వారానికి మూడు నుంచి నాలుగు సార్లు పాటిస్తే చర్మంపైనున్న మొండి మచ్చల నుంచి విముక్తి లభిస్తుంది.





2. మజ్జిగ

తాజాగా తయారుచేసిన మజ్జిగలో కాటన్ ప్యాడ్ ని ముంచండి.
ఈ కాటన్ ప్యాడ్ని పదిహేను నిమిషాల వరకు ప్రభావిత ప్రదేశంపై ఉండనివ్వండి.
ఆ తరువాత, మీ చర్మాన్ని గోరువెచ్చటి నీటితో శుభ్రపరచండి.
ఈ రెమెడీని వారానికి రెండు మూడు సార్లు పాటించినట్లయితే ఆశించిన ఫలితం మీ సొంతమవుతుంది.

3. క్యాస్టర్ ఆయిల్

కాస్తంత క్యాస్టర్ ఆయిల్ ను తీసుకుని చర్మంపైన ప్రభావిత ప్రదేశంపై రుద్దండి.
ఈ ఆయిల్ ని పదిహేను నిమిషాల వరకు మీ చర్మముపై ఉండనివ్వండి.
ఆ తరువాత, గోరువెచ్చటి నీటితో మీ చర్మాన్ని శుభ్రపరుచుకోండి.
వారానికి మూడు సార్లు ఈ రెమెడీని పాటించినట్లయితే చర్మంపైనున్న బ్రౌన్ స్పాట్స్ మటుమాయం అవుతాయి.





4. టమాటో

తాజా టమాటో గుజ్జుని తీసుకుని ప్రభావిత ప్రదేశంపై సున్నితంగా రుద్దండి.
ఈ టమాటో గుజ్జుని మీ చర్మంపై కనీసం 20 నుంచి 25 నిమిషాల వరకు ఉండనివ్వండి.
ఆ తరువాత, గోరువెచ్చటి నీటితో చర్మాన్ని శుభ్రపరచండి.
ఈ ప్రాసెస్ ని రోజూ పాటించడం వలన చర్మంపైనున్న బ్రౌన్ స్పాట్స్ తొలగిపోతాయి.

5. నిమ్మరసం

రెండు టీస్పూన్ల తాజా నిమ్మరసాన్ని తీసుకుని చర్మంపైనున్న బ్రౌన్ స్పాట్స్ పై రుద్దండి.
పది నుంచి పదిహేను నిమిషాల తరువాత గోరువెచ్చటి నీటితో మీ చర్మాన్ని శుభ్రపరుచుకోండి.
వారంలో నాలుగైదు సార్లు ఇలా చేస్తే అద్భుతమైన ఫలితాలను పొందవచ్చు.



6. శాండల్ వుడ్ పౌడర్

ఒక టీస్పూన్ శాండల్ వుడ్ పౌడర్ ని ఒక టేబుల్ స్పూన్ రోజ్ వాటర్ తో కలిపండి.
ఈ మిశ్రమాన్ని బ్రౌన్ స్పాట్స్ పై రుద్దండి.
పదిహేను నిమిషాల వరకు మీ చర్మంపై నున్న ఈ మిశ్రమాన్ని కదపవద్దు. ఆ తరువాత గోరువెచ్చటి నీటితో మీ చర్మాన్ని శుభ్రపరచండి.
ఈ సాంప్రదాయ సౌందర్య చిట్కాని వారానికి రెండు మూడుసార్లు పాటిస్తే మెరుగైన ఫలితాలను గమనించవచ్చు.



7. పెరుగు

తాజా పెరుగుని చర్మంపైన సమస్యాత్మక ప్రదేశంపై రుద్దండి.
పది నుంచి పదిహేను నిమిషాలవరకు అలాగే ఉంచండి.
ఆ తరువాత, చల్లటి నీటితో చర్మాన్ని శుభ్రం చేసి తేలికపాటి మాయిశ్చరైజర్ ను అప్లై చేయండి.
ఈ అద్భుతమైన రెమెడీని రోజూ పాటించడం ద్వారా గొప్ప ఫలితాలను పొందవచ్చు.



8. అలో వెరా



తాజా అలో వెరా జెల్ ను తీసుకుని చర్మంపైన ప్రభావిత ప్రదేశంపై రుద్దండి. ఈ సహజ సిద్ధమైన పదార్థాన్ని ప్రభావిత ప్రదేశంపై పదిహేను నిమిషాల పాటు ఉండనివ్వండి. ఆ తరువాత, గోరువెచ్చటి నీటితో మీ చర్మాన్ని శుభ్రపరచండి. ఈ రెమెడీని రోజులో అనేకసార్లు పాటిస్తే వేగవంతంగా ఆశించిన ఫలితాలను గమనించవచ్చు.

క్రాన్ బెర్రీ జ్యూస్ మహిళలకు ఆరోగ్యం

సాధారణంగా పురుషులతో పోల్చితే, మహిళలు చాలా త్వరగా ఇన్ఫెక్షన్స్ కు గురి అవుతుంటారు. అందుకోసమే, మహిళల తీసుకొనే రెగ్యులర్ ఆహారంలో బెటర్ అండ్ హెల్తీ డైట్ ఉండాలని కోరుకుంటారు . ముఖ్యంగా ప్రతి పది మందిలో నలుగు యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్స్ తో బాధపడుతుంటారు. ఈ యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్స్ ను నివారించుకోవడానికి , క్రాన్ బెర్రీ జ్యూస్ ఒక బెస్ట్ హోం రెమెడీ. ఈ రెడ్ కలర్ లిటిల్ బెర్రీ మహిళకు చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది మరియు క్యాన్సర్ రాకుండా నివారిస్తుంది మరియు బరువు తగ్గిస్తుంది. వారంలో రెండు సార్లు క్రాన్ బెర్రీ జ్యూస్ ను త్రాగడం వల్ల మహిళల ఆరోగ్యం మెరుగ్గా మరియు యాక్టివ్ గా ఉండగలుగుతారు. ఒక గ్లాసు క్రాన్ బెర్రీ జ్యూస్ ను పీరియడ్స్ సమయంలో తీసుకోవడం మరింత ఆరోగ్యకరమైనది . ముఖ్యంగా రక్తహీనతతో బాధపడేవారికి క్రాన్ బెర్రీ జ్యూస్ ఒక బెస్ట్ ఆప్షన్. మరి క్రాన్ బెర్రీ జ్యూస్ మహిళ ఆరోగ్యానికి ఏవిధంగా తోడ్పడుతుందో ఈ క్రింది వివరాల్లోకెళ్లి తెలుసుకుందాం...

క్రాన్ బెర్రీ జ్యూస్ మహిళలకు చాల మేలు చేస్తుంది . ముఖ్యంగా యూటీఐ సమస్యలను నివారిస్తుంది . క్రాన్బెర్రీ జ్యూస్ లో ప్రోయాంథోసైలనిడిన్స్ ఉండటం వల్ల బ్లాడ్ వాల్ వద్ద చేరి బ్యాక్టీరియాను నిర్మూలిస్తుంది. ఇది వాల్ మీద తిరిగి బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా నివారిస్తుంది మరియు శరీరంలోని టాక్సిన్స్ ను యూరిన్ ద్వారా బయటకు నెట్టివేస్తుంది. అవును, క్రాన్ బెర్రీ జ్యూస్ హార్ట్ కు చాలా మంచిది. ఈ లిటిల్ బెర్రీస్ లో కనుగొన్న లక్షణాలు హార్ట్ లోని ఉన్న ఎలాంటి క్లాట్స్ (రక్తం గడ్డలను)కరిగించేస్తుంది . దాంతో హార్ట్ అటాక్ రిస్క్ నుండి ప్రాణాలను కాపాడుతుంది. క్రాన్ బెర్రీ జ్యూస్ లో అధిక శాతంలో ఆర్గానిక్ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి . అందుకే మహిళల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది . మరియు బరువు తగ్గించుకోవాలనుకొనే వారు క్రాన్ బెర్రీ జ్యూస్ ను రెగ్యులర్ గా తీసుకోవచ్చు . ఈ క్రాన్ బెర్రీ జ్యూస్ లో ఉండే ఎముల్సిఫయింగ్ ఎఫెక్ట్స ఫాట్ ను విచ్ఛిన్నం చేయడంలో మరియు వేగంగా బరువు తగ్గించడానికి సహాయపడుతుంది. క్రాన్ బెర్రీ జ్యూస్ లో ఉండే రసాయనిక అంశాలు, బ్రెస్ట్ క్యాన్సర్ సెల్స్ ను నివారించడంలో సహాయపడుతుంది. కాబట్టి 20ఏళ్ళ దాటిన మహిళలు ఈ రెడ్ జ్యూస్ ను త్రాగడం ఒక అలవాటుగా మార్చుకొని, బ్రెస్ట్ క్యాన్సర్ దరిచేరనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. క్రాన్ బెర్రీ జ్యూస్ లో విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల , మహిళకు ఇది తప్పనిసరి, అలాగే గర్భిణీ మహిళలు దీన్నిత్రాగడం వల్ల ప్రీమెచ్యూర్ బర్త్ ను నివారించుకోవచ్చు. క్రాన్ బెర్రీ జ్యూస్ లోని మరో ముఖ్యమైన ప్రయోజనం ఎక్కువ ఎనర్జీని అందిస్తుంది. కాబట్టి, వర్కింగ్ మహిళలు, మమ్మీలు, డైలీ డైట్ లో తప్పనిసరిగా చేర్చుకోవల్సిన ఒక హెల్తీ మరియు నేచురల్ బూస్టర్ . మహిళలకు క్రాన్ బెర్రీ జ్యూస్ వల్ల మరో గొప్ప ప్రయోజనం మోనాపాజ్ లో కానీ, మోనోపాజ్ ముందు లేక తర్వాత కాని వచ్చే ఓస్టిరియోపోసిస్ వ్యాధిని నివారించడంలో గ్రేట్ గా సహాయపడుతుంది. . ఈ పండ్లలో క్యాల్షియంకు మూలధారాలు ఉండటం వల్ల ఓస్టిరియోఫోసిస్ ను నివారించడంలో గ్రేట్ గా సహాయపడతాయి..





ఏడువారాల నగలుతెల్సా



భారత దేశంలో పూర్వ కాలం నుంచి బంగారానికి ఎంతో విలువ ఉంది. ముఖ్యంగా బంగారంతో మహిళలకు ఎన్నో రకాల ఆభరణాలు చేయిస్తారు.. అవి ధరించి తమ హోదాను ప్రకటిస్తుంటారు. పూర్వ కాలంలో మహరాణులు ఏడు వారాల నగలు ధరించే వారని చెబుతుంటారు. ఈ పేరు వినటమే గాని అసలు ఇవి ఏంటో చాలామందికి తెలియదు .

ఆదివారము :
సూర్యుడికి ఇష్టమయిన ఈరోజున కెంపులకమ్మలు ,హారాలు ధరించాలి .
సోమవారము :
చంద్రుడికి ఇష్టమయిన ఈరోజున ముత్యాలహారాలు ,గాజులు పెట్టుకోవాలి .
మంగళవారము :
కుజుడికి ఇష్టమయిన ఈరోజున పగడాల దండలు ,ఉంగరాలు అలంకరించుకోవాలి
బుధవారము :
బుధునికి ఇష్టమయిన ఈరోజున పచ్చల పథకాలు ,గాజులు దరించాలి .
గురువారము :
బృహస్పతికి ఇష్టమయిన ఈరోజున పుష్పరాగపు కమ్మలు ,ఉంగరాలు దరించాలి .




శుక్రవారము :
శుక్రునికి ఇష్టమయిన ఈరోజున వజ్రాలహారము ,ముక్కుపుడక ధరించి లక్ష్మీదేవిలా మీ వాళ్లకి దర్శనం ఇవ్వాలి .
శనివారము :
శనికి ఇష్టమయిన ఈరోజున నీలమణితో తయారు చేయించుకున్న కమ్మలు హారాలు ,ముక్కుపుడక ధరించాలి .

ఇవి ఏడువారాల నగలు యారోజుల్లో ఆయా నవరత్నములతో పాపిడిబిళ్ళ ,వంకీలు ఇలా ఎన్నైనా చేయించుకోవచ్చు .ఆ రొజు ఆ రత్నం సంబందించినవి బంగారంతో చేయించి పెట్టుకోవటం అంటే అంతకు మించి వైభోగం ఏమిఉండదు . కావున మహిళలు .ఏడువారాల నగలంటే ఇవి .



సంసార జీవన సౌందర్యం!



జీవితాన్ని సరదాల పందిరి మధ్య గడపడం.. లేదా కష్టాల పాన్పు చేసుకోవడం మన చేతుల్లోనే ఉంటుంది. విధి వైపరీత్యాలు ఎలానూ మన చేతుల్లో ఉండవు. అవి ఎదురైనప్పుడు కూడా కుంగిపోకుండా బతకాల్సిన మనం.. అవి లేనప్పుడు కూడా చిన్న చిన్న విషయాలకే మనసు చిన్నబుచ్చుకుంటూ.. చిన్నవి పెద్దవిగా ఊహించేసుకుంటూ కష్టాల కడలిలో ఉన్నట్లుగా ఫీలైపోతుంటాం. అటువంటి వారంతా సమంతను చూసి ఎంతైనా నేర్చుకోవాలి. ఆమె తన కెరీర్‌నే కాదు జీవితాన్ని కూడా ఎంతో బ్యూటిఫుల్‌గా డిజైన్ చేసుకొంటోంది. ఒకవైపు ఎడతెరిపి లేకుండా తెలుగు, తమిళ భాషల్లో సినిమాలు చేస్తూనే.. చైతన్యతో తన సంసారం జీవితం సాఫీగా వెళ్లేట్లు చూసుకుంటోంది. అంతేనా తన హబ్బీ చైతు కెరీర్ కూడా ఇకపై సమంత కనుసన్నల్లో ఉండనుందని తెలుస్తోంది!

మా శ్రమకు సాక్ష్యంగా నిలిచే చిత్రం




అరంగేట్ర చిత్రం 'అల్లుడు శీను'తో అదరగొట్టి.. 'జయ జానకి నాయక'తో జయకేతనమెగురవేసిన యువ కథానాయకుడు బెల్లంకొండ శ్రీనివాస్ నటుడిగా తన సత్తాకు 'సాక్ష్యం' ఇచ్చేందుకు సమాయత్తమవుతున్నాడు. విడుదలైన మూడు చిత్రాల్లో రెండు చిత్రాలతో హిట్స్ సొంతం చేసుకొని మూడో హిట్ కోసం శ్రమిస్తున్న శ్రీనివాస్ నేడు తన జన్మదినం జరుపుకుంటున్నాడు. ఈ సందర్భంగా మీడియాతో ముచ్చటించాడు.

వి.వి.వినాయక్ వంటి సూపర్ సెన్సషనల్ డైరెక్టర్ సినిమా ద్వారా హీరోగా పరిచయమై.. బోయపాటి శ్రీను వంటి మరో సూపర్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్‌తో సినిమా చేయడం చాలా గర్వానిస్తుంది. అయితే నేను చేసే ప్రతి సినిమాలోనూ నా ముద్ర కూడా ఉండాలని నేను ఎంతగానో కష్టపడతాను. ఆ విషయాన్ని మన దర్శకులతోపాటు, ప్రేక్షకులు కూడా గుర్తిస్తున్నారు. అందుకే ప్రముఖ దర్శకులు నాతొ సినిమాలు ప్లాన్ చేస్తున్నారు. ఉదాహరణకు.. నా రెండో సినిమా 'స్పీడున్నోడు' క్లైమాక్స్ లో నా పెర్ఫార్మెన్స్ చూసి 'జయ జానకి నాయక' కథ రాసుకున్నానని బోయపాటి చెప్పినప్పుడు.. ఆ సినిమా మిగిల్చిన డిజప్పాయింట్ మెంట్ మటుమాయమైపోయింది. ఇక ప్రస్తుతం శ్రీవాస్ దర్శకత్వంలో నేను చేస్తున్న 'సాక్ష్యం' విషయానికొస్తే.. మన తెలుగు సినిమా రంగంలో ఇదొక ట్రెండ్ సెట్టర్ అవుతుందని కచ్చితంగా చెప్పగలను. తన తొలిచిత్రం 'లక్ష్యం' తర్వాత శ్రీవాస్ సొంతంగా తయారుచేసుకున్న సబ్జెక్టు ఇది. పీటర్ హెయిన్స్ సారథ్యంలో చిత్రీకరిస్తున్న ఫైట్స్ కోసం 60 రోజులు షూట్ చేశామంటే దాన్నిబట్టి మీరు అర్థం చేసుకోవచ్చు. అలా అని ఫైట్స్ కోసం ఫైట్స్ అన్నట్లుగా కాకుండా కథలో అంతర్లీనంగా ఫైట్స్ ఉంటాయి. దాదాపు 80 శాతం షూటింగ్ పూర్తయ్యింది. న్యూయార్క్ లో జరిగే షెడ్యూల్ తో షూటింగ్ ముగుస్తుంది. పూజ హెగ్డే ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. జగపతిబాబు, శరత్ కుమార్, మీనా వంటి గ్రేట్ ఆర్టిస్టులతో పని చేయడం చాలా సంతోషంగా ఉంది. సమ్మర్ లో రిలీజ్ చేసేందుకు మా నిర్మాత అభిషేక్ నామా సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రం తర్వాత నేను చేసే సినిమా ఏమిటన్నది ఇంకా డిసైడ్ కాలేదు. ప్రస్తుతానికి మా ఫాదర్ స్టోరీస్ వింటున్నారు. ఆయనకు నచ్చితే నాకు చెబుతారు. ప్రతి సినిమా పేరున్న దర్శకులతోనే చేయాలనీ నియమంగా ఏమీ పెట్టుకోలేదు. కథ నచ్చితే కొత్తవాళ్లతో చేయడానికి కూడా నేను సిద్ధంగానే ఉన్నాను!

అజ్ఞాతవాసి అరెస్టయిన వేళ!



అజ్ఞాతవాసి సెన్సార్ పూర్తయ్యింది. పెద్దలతో కలిసి పిల్లలు కూడా చూడదగిన సినిమాగా ఈ చిత్రానికి యు/ఎ సర్టిఫికెట్ లభించింది. సరే సెన్సార్ నుంచి అయితే తప్పించుకున్నాడు మన అజ్ఞాతవాసి. కానీ ప్రేయసి సంకెళ్ళ నుంచి మాత్ర తప్పించుకునేలా లేడు. ఒకానొక భారీ లక్ష్యంతో అజ్ఞాతవాసం చేస్తూ ముందుకు సాగుతున్న కథానాయకుడికి.. కీర్తి సురేష్ రెండు చేతులతో ఎందుకు సంకెళ్లు వేసిందో తెలియాలంటే జనవరి 10 వరకు ఆగాల్సిందే!




సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన దర్శక దిగ్గజం

సూర్య దినపత్రిక ఆకర్షణీయంగా రూపొందించిన 2018 సంవత్సరం కేలండర్ని దర్శక దిగ్గజం, కళాతపస్వి కాశీనాథుని విశ్వనాథ్ ఆవిష్కరించారు. కేలండర్ చాలా బావుందంటూ సూర్య దినపత్రిక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కూనిరెడ్డి శ్రీనివాస్‌ను కె.విశ్వనాథ్ ఈ సందర్భంగా అభినందించారు.

ఇద్దరిదీ ఒకే కథ!




షూటింగ్ పూర్తి అయిన దగ్గర నుంచి 'చాలా బాగా వచ్చిందంటగా' అనే మౌత్ టాక్‌తో ఇండస్ట్రీ సర్కిల్‌లో ఇప్పటికే హిట్ టాక్ తెచ్చుకున్న చిత్రం 'నీదీ నాదీ ఒకే కథ'. 'అప్పట్లో ఒకడుండేవాడు' చిత్రంతో హీరోగా గుర్తింపు తెచ్చుకొని.. 'మెంటల్ మదిలో'తో తన రేంజ్‌ని పెంచుకున్న శ్రీవిష్ణు 'నీదీ నాదీ ఒకే కథ'లో హీరోగా నటించాడు. రైటర్ వేణు ఊడుగుల ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. నారా రోహిత్ సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఆరన్ మీడియా బ్యానర్ పై ప్రశాంతి-కృష్ణ విజయ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. జనవరి 6న ఈ చిత్రం టీజర్ విడుదల కానుంది!



సంక్రాంతి సంబరం రంగుల రాట్నం

2017లో 'రారండోయ్ వేడుక చూద్దాం', 'హలో' వంటి సూపర్‌హిట్ చిత్రాలను అందించిన అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించిన 'రంగుల రాట్నం' సంక్రాంతి రిలీజ్‌కి రెడీ అవుతోంది. రాజ్ తరుణ్, చిత్రా శుక్లా జంటగా నటించిన ఈ చిత్రానికి శ్రీరంజని దర్శకత్వం వహిస్తున్నారు. 'ఉయ్యాలా జంపాలా' వంటి సూపర్‌హిట్ చిత్రాన్ని నిర్మించిన అన్నపూర్ణ స్టూడియోస్ మళ్ళీ రాజ్ తరుణ్‌తో చేస్తున్న చిత్రం 'రంగుల రాట్నం' కావడం విశేషం.సితార, ప్రియదర్శి ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: శ్రీచరణ్ పాకాల, సినిమాటోగ్రఫీ: ఎల్.కె.విజయ్, ఎడిటింగ్: శ్రీకర్ ప్రసాద్, ఆర్ట్: పురుషోత్తం ఎం.

జో జీతా వహీ శామా సికందర్




ఏం.. సినిమా వాళ్ళవేనా అందాలు? మావి కావా? అని ప్రశ్నించకుండానే ప్రశ్నిస్తోంది టీవీ స్టార్ శామా సికందర్. బాలీవుడ్ హీరోయిన్లకు ఏ మాత్రం తీసిపోని రీతిలో బికినీ పోజిచ్చి ఛాలెంజ్ విసురుతోంది ఈ అమ్మడు. 'ఏ మేరి లైఫ్ హై' అనే టెలివిజన్ షో ద్వారా బాగా పాపులర్ అయిన శామా సికందర్ సినిమా అవకాశాల కోసం పెద్ద గేలమే వేస్తోంది. వయసుపరంగా 'ముదురు భామ' క్యాటగిరీలోకి వచ్చే శామా ఇలాంటి స్టిల్స్ ఇవ్వడం చూసి అభిమానులు నోరెళ్ళబెడుతున్నారు. నిజానికి శామా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది సినిమా ద్వారానే. 'ప్రేమ్ అగ్గన్'తో పరిచయమైన శామా అది అట్టర్ ఫ్లాప్ అయినా కొన్ని సినిమాలు చేసింది కానీ అవేవీ వర్కవుట్ కాలేదు. అయితే 2003లో సోనీ టీవీలో టెలికాస్ట్ అయిన ఏ మేరి లైఫ్ ద్వారా లైఫ్ అందుకుంది. డాన్స్ సిరీస్ - వెబ్ సిరీస్ - మ్యూజిక్ వీడియోస్ - రియాలిటీ షోస్ ద్వారా బాగా పాపులర్ అయిన శామాని ఇలా చూడటం నిజంగా వింతే. అయితే ఇదంతా శామా చేయించుకున్న ప్లాస్టిక్ సర్జరీ మహిమ! సిడ్నీలోని మ్యాన్లీ బీచ్ ఒడ్డున వైట్ అండ్ వైట్ టూ పీస్ బికినీలో శామా స్టిల్ చూస్తే తన వయసు 38 అంటే నమ్మడం కష్టం. పడుచు హీరోయిన్లకుండే బాడీ ఫిట్‌నెస్‌తో, కైపెక్కించే ఒంపులతో, ఫిదా చేసే మెలికలతో ఇలా పోజిస్తున్న శామాని చూసి బాలీవుడ్ దర్శక నిర్మాతలు క్యూ కట్టడం ఖాయం. చాలా పద్ధతి గల పాత్రలు పోషిస్తూ ఫ్యామిలీ ఆడియన్స్‌కి బాగా దగ్గరైన శామాని ఇలా బికినీ అవతారంలో చూసినవాళ్ళు మాత్రం అంత తొందరగా జీర్ణించుకోవడం కష్టమే!

నవ్వుల పువ్వులు విరబూయించే ఆరు కాయలు



ప్రేమ గొప్పదే.. జీవిత లక్ష్యం ఇంకా గొప్పది. ప్రేమంటే చంపటమో చావటమో కాదు, చచ్చేదాకా కలిసి బ్రతకటం. కన్నవాళ్ల కలలతో పాటు, ఆశించిన లక్ష్యాన్ని చేరుకోగలిగితే ప్రతి ఒక్కరి జీవితం 'మూడు పువ్వులు ఆరు కాయలు'గా వర్ధిల్లుతుంది అనే కథాంశంతో స్మైల్ పిక్చర్స్ ఓ సినిమాను తెరకెక్కిస్తోంది. షూటింగ్ పూర్తయింది. అర్జున్ యజత్, భరత్ బండారు, రామస్వామి హీరోలుగా నటించారు. సౌమ్య వేణుగోపాల్, పావని, సీమా చౌదరి నాయికలు. డాక్టర్ మల్లె శ్రీనివాసరావు సమర్పిస్తున్నారు. వబ్బిన వెంకటరావు నిర్మాత. ఈ సినిమా గురించి నిర్మాత మాట్లాడుతూ 'నవ్వినా ఏడ్చినా కన్నీళ్లే వస్తాయి. ఈ చిత్రంలో కడుపుబ్బ నవ్వించే హాస్యరసంతో పాటు, కంటతడి పెట్టించే కరుణ రసం కూడా ఉంటుంది' అని చెప్పారు.'ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ జరుగుతోంది' అని సమర్పకుడు డాక్టర్ మల్లె శ్రీనివాసరావు అన్నారు. 'చాలా చిత్రాలకు మాటల రచయితగా పనిచేశాను. దర్శకుడిగా ఇదే నా తొలి చిత్రం. మంచి కాన్సెప్ట్‌తో సకుటుంబాన్ని అలరించేలా తెరకెక్కించాను' అని దర్శకుడు తెలిపారు.



టోల్ చెల్లించాల్సిందే: గడ్కరీ

న్యూఢిల్లీ : ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ సేవలు కావాలంటే వారి జేబులో నుంచి కొంత మొత్తం చెల్లించాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం టోల్ టాక్స్ వెనక్కి తీసుకుంటుందా అని ప్రశ్నించినప్పుడు ఆయన ఈ విధంగా సమాధానం ఇచ్చారు. రహదారుల మీద పన్ను వేయడం ఆపాల్సిన అవసరం ఉందని, కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఇది కష్టమైన వ్యవహారం అని అన్నారు. రోడ్లు నాణ్యంగా ఉండాలంటే వాటి మీద పెట్టే ఖర్చు ఎక్కువగానే ఉంటుందన్నారు. దీని వల్ల వాహనదారుల ఇంధనం ఆదా కావడంతో పాటు, భద్రత గురించి భయపడాల్సిన అవసరం లేదన్నారు. 'గతంలో పుణె నుంచి ముంబయి వెళ్లాలంటే ఆ ట్రాఫిక్ మధ్య తొమ్మిది గంటల సమయం పట్టేది. ప్రస్తుతం ఇది రెండు గంటలకు తగ్గింది. ప్రపంచ వ్యాప్తంగా టోల్ ట్యాక్స్ తీసుకోవడం సర్వసాధారణం. మెరుగైన సేవలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యం. దాని కోసం ప్రజలు కొంత ఖర్చు పెట్టాల్సి ఉంటుంది' అని కేంద్ర మంత్రి అన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో 83,677 కిలో మీటర్ల మేర జాతీయ రహదారులు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దాని కోసం ఏడు లక్షల కోట్లు ఖర్చవుతుందని, ఇప్పటికే ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి ఆ నిధులు సేకరిస్తున్నామని ఆయన తెలియజేశారు. 15వ మరాఠీ సమ్మేళన్‌లో పాల్గొనడానికి వచ్చిన గడ్కరీ ఆర్‌ఎస్‌ఎస్‌తో తనకు ఉన్న సంబంధం గురించి దాచాల్సిన అవసరం లేదని, తనను వోటు వేసిన వారిలో అన్ని వర్గాల ప్రజలు ఉన్నారని ఓ ప్రశ్నకు బదులు ఇచ్చారు. ప్రస్తుత రాజకీయాల గురించి మాట్లాడుతూ, తాను కుటుంబ రాజకీయాలకు వ్యతిరేకమని, తన కుటుంబం నుంచి ఎవరు ఎన్నికల్లో పోటీ చేయబోరని స్పష్టం చేశారు.

ఢిల్లీలో భారీగా ట్రాఫిక్ జామ్

- న్యూ ఇయర్ సందర్భంగా ఇండియా గేట్ వద్ద భారీ సంఖ్యలో ప్రజలు
- స్తంభించిన ట్రాఫిక్
- ఎక్కడి వాహనాలు అక్కడే
- ప్రస్తుతం చిన్నగా కదులుతున్న వాహనాలు
- సుమారు ఐదారు గంటల పాటు వాహనదారుల ఇక్కట్లు
- అమ్మాయిలను నానా యాగీ చేసిన యువకులు
- బ్రిగేడ్ రోడ్డులో రెచ్చిపోయిన యువకులు
- యువతుల దుస్తులు లాగివేసే ప్రయత్నం
- కావాలనే మీద పడుతూ వేధింపులు
- తమ అనుభవాన్ని చెప్పుకున్న జంట



న్యూఢిల్లీ : కొత్త సంవత్సరం మొదటి రోజు సాయంత్రం ఢిల్లీలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. కొత్త సంవత్సరం సందర్భంగా ఇండియా గేట్ వద్దకు భారీ సంఖ్యలో ప్రజలు చేరుకున్నారు. ముఖ్యంగా పాదచారులు, వాహనాలపై అక్కడికి చేరుకున్న వారి సంఖ్య సుమారు 2.5 లక్షలకు పైగా ఉంది. దీనితో, ఇండియా గేట్ నుంచి రైసినా హిల్స్ వరకు ట్రాఫిక్ జామ్ అవడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. మంగళవారం మధ్యాహ్నం నుంచి ట్రాఫిక్ చిన్నగా కదులుతోంది. సుమారు ఐదారు గంటల పాటు వాహనదారులు చాలా ఇబ్బంది పడ్డారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, తాము ఊహించిన దాని కన్నా ఏడు రెట్లు ఎక్కువ ట్రాఫిక్ ఉందని చెప్పారు. కాగా, ట్రాఫిక్ జామ్ అవడంపై సామాజిక మాధ్యమాల ద్వారా అక్కడి ప్రజలు మండిపడుతున్నారు. ట్రాఫిక్ పోలీసుల మిస్‌మేనేజ్‌మెంట్ కారణంగానే జామ్ అయిందని వారు విమర్శిస్తూ, ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోతే పోలీస్ సిబ్బంది ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా వాహనాలను ఎలా దారి మళ్లిస్తారని ప్రశ్నించారు. తిలక్ మార్గ్, సీపీ, ఇండియా గేట్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయిందని నెటిజన్లు పేర్కొన్నారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకరోలేదా అంటూ వారు మండిపడుతున్నారు.

బెంగళూరు వీధుల్లో 2016 డిసెంబర్ 31 రిపీటైంది. పోలీసులు ఎంతగా కఠిన నిబంధనలు అమలు చేసినా, బ్రిగేడ్ రోడ్ తదితర ప్రాంతాల్లో అల్లరి యువకులు రెచ్చిపోయారు. కనిపించిన అమ్మాయినల్లా వేధించారు. వారి దుస్తుల్లో చేతులు పెట్టేందుకు ప్రయత్నించారు. ఓ దంపతుల జంట తమకు ఎదురైన అనుభవాన్ని 'ఇండియా టుడే'కు వివరిస్తూ, కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని తామిద్దరమూ రోడ్డుపైకి వెళ్లామని, అప్పటికే పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్న యువకులు తన భార్యను వేధించారని చెప్పారు. సరిగ్గా సమయం 12 కొట్టగానే, రోడ్డుపైకి వచ్చిన యువకుల సంఖ్య పెరిగిపోయిందని, కావాలనే అమ్మాయిల మీద పడడానికి పలువురు ప్రయత్నించారని, యువతుల దుస్తులను లాగివేసే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. పోలీసులు అక్కడ ఉన్నా వారిని నియంత్రించడంలో విఫలం అయ్యారని, తమ జంటను పోలీసులు అక్కడి నుంచి బలవంతంగా పంపించారని, జరిగిన విషయాన్ని తాను ఫిర్యాదు చేయనున్నానని చెప్పారు. గత సంవత్సరం ఇదే బ్రిగేడ్ రోడ్డుతో పాటు ఎంజీ రోడ్డు తదితర ప్రాంతాల్లో అల్లరి యువకులు ఎంతో మందిని లైంగిక వేధింపులకు గురి చేసిన సంగతి తెలిసిందే. ఈ సంవత్సరం ఎవరైనా రెచ్చిపోతే కనుక తాట తీస్తామని పోలీసులు హెచ్చరికలు జారీ చేసి, భారీ భద్రతను ఏర్పాటు చేసినా, వేధింపుల ఘటనలు వెలుగు చూడడం గమనార్హం.

భర్త వైద్యం కోసం కొడుకును అమ్ముకుంది



లక్నో : పేదరికం ఓ తల్లికి తన కన్న బిడ్డను దూరం చేసింది. ఓ మహిళ తన భర్త వైద్యం కోసం 15 రోజుల పసికందును రూ. 45 వేలకు అమ్ముకుంది. ఈ దయనీయ ఘటన ఉత్తర ప్రదేశ్ బరేలీ లోని మీర్‌గంజ్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే, మీర్‌గంజ్‌కు చెందిన ఓ మహిళ భర్త కూలీ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఓ భవనం కట్టడం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు అతను గాయపడ్డాడు. దీంతో ఆయన కాళ్లు చచ్చుబడిపోయాయి. ఆయనకు వైద్య సేవలు అందించే స్థితిలోలేని భార్య అప్పుడే పుట్టిన తన కుమారుడిని అమ్మి, వచ్చిన డబ్బుతో భర్తకు చికిత్స అందించాలని నిర్ణయించుకుంది. మనసును రాయి చేసుకుని, బాబును రూ. 45 వేలకు అమ్ముకుంది. ఇలాంటి సంఘటనలు జరగడం ఇది తొలిసారి కాదు. 2017 మేలో త్రిపురకు చెందిన ఓ కుటుంబం తమ బాబును రూ. 200కు ఓ ఆటో డ్రైవర్‌కు అమ్మారు. ఆ తరువాత ఈ విషయం తెలుసుకున్న సామాజిక సంక్షేమం, విద్య శాఖ బాబును తిరిగి సదరు కుటుంబానికి అప్పగించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది.

పాకిస్తాన్ మమ్మల్ని మోసం చేస్తూ వచ్చింది



వాషింగ్టన్ : ఉగ్రవాదులకు స్వర్గధామంగా ఉన్న పాకిస్తాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాల నుంచి పాకిస్తాన్‌కు తమ దేశం తెలివి తక్కువగా నిధులు అందించిందని తెలియజేశారు. సుమారు 33 బిలియన్ డాలర్లకు పైగా అమెరికా ఇచ్చిందని, కానీ పాక్ మాత్రం తమ దేశాన్ని మోసం చేస్తూ అసత్యాలు చెప్పిందని తన ట్విట్టర్ ఖాతాలో పేర్కొన్నారు. తమ దేశ నేతలను పాక్ అజ్ఞానులని అనుకుంటోందని, పాక్ ఉగ్రవాదులకు స్వర్గధామంగానే ఉందని, ఇక ఆ దేశవు ఆటలు సాగబోవని అన్నారు. డొనాల్డ్ ట్రంప్ గతంలోనూ పాకిస్తాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

థాయిలాండ్‌లో భారత్, పాక్ మధ్య రహస్య చర్చలు!

- డిసెంబర్ 27న రహస్య భేటీ
- పాల్గొన్న అజిత్ దోవల్, నాజర్ ఖాన్
- వివిధ అంశాలపై చర్చలు
- ప్రత్యేక కథనంలో 'ది డాన్'



ఇస్లామాబాద్ : గత సంవత్సరం డిసెంబర్ 27న భారత్, పాక్ జాతీయ భద్రతా సలహాదారుల మధ్య థాయిలాండ్‌లో రహస్య భేటీ జరిగిందని, అజిత్ దోవల్, నాజర్ ఖాన్ పలు అంశాలపై చర్చించారని 'ది డాన్' పత్రిక ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. రెండు దేశాల మధ్య తిరిగి ద్వైపాక్షిక చర్చలు మొదలయ్యే దిశగా ఈ సమావేశం సహకరిస్తుందని తెలిపింది. ఇద్దరి చర్చల గురించి పాకిస్తాన్ ఎన్ఎస్ఏ అధికారి ఒకరు వివరాలు తెలిపారని, ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ మేరకే ఈ భేటీ జరిగిందని పేర్కొంది. కాగా, పాక్‌లో మరణశిక్షను ఎదుర్కొంటున్న కులభూషణ్ జాదవ్‌ను ఆయన కుటుంబ సభ్యులు కలసి వచ్చిన రెండు రోజుల తరువాత ఈ సమావేశం జరగడం గమనార్హం. జాదవ్ భార్య, తల్లిని అవమానించేలా పాక్ అధికారులు ప్రవర్తించిన తీరుపైనా దోవల్ ఈ సమావేశంలో తన అసంతృప్తి వెలిబుచ్చినట్లు తెలుస్తోంది. కాగా, ఈ సమావేశంపై భారత్ అధికారికంగా ఇంత వరకూ నోరు విప్పలేదు. ఇది ఇలా ఉండగా, దాదాపు 30 సంవత్సరాల క్రితం కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా, న్యూఢిల్లీ, ఇస్లామాబాద్ రాయబార కార్యాలయాలు సోమవారం తమ తమ దేశాల్లోని అణు కేంద్రాల జాబితాలను ఇచ్చి పుచ్చుకున్నాయి.

అమెరికాను సవాల్ చేసేందుకు హిందూ మహాసముద్ర అంతర్భాగంలో బలపడుతున్న చైనా



బీజింగ్ : హిందూ మహాసముద్రంతో పాటు, దక్షిణ చైనా సముద్ర అంతర్భాగాల్లో బలపడడమే లక్ష్యంగా చైనా సరికొత్త నిఘా వ్యవస్థ, నెట్‌వర్క్‌లను అభివృద్ధి చేస్తోంది. చైనా మీడియా కథనాల ప్రకారం, సబ్‌మెరైన్‌లకు మద్దతుగా నిలిచేలా మారీటైమ్ సిల్క్ రోడ్‌ను చైనా నిర్మిస్తోందని తెలుస్తోంది. నీటి అంతర్భాగంలో పర్యావరణ పరిరక్షణ, ముఖ్యంగా నీటి ఉష్ణోగ్రత, లవణాలు మొదలైనవాటిని పరిశీలిం చేందుకు ఈ వ్యవస్థను నిర్మిస్తున్నట్లు చెప్పినప్పటికీ, లక్షిత నౌకలను మరిత కచ్చితత్వంతో టార్గెట్ చేసేలా నావిగేషన్, పొజిషనింగ్ వ్యవస్థను బలోపేతం చేసుకుందని తెలుస్తోంది. సౌత్ చైనా సీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనాలజీ, చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టారని, ఈ ప్రాజె క్టుతో మహా సముద్రాల విషయంలో అమెరికాను సవాల్ చేసే స్థాయికి చైనా చేరుకోనుందని 'సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్' పేర్కొంది. చైనా తన లక్ష్యాన్ని చేరు కునే క్రమంలో ఇప్పటికీ సుదూరంగానే ఉన్నట్లు భావించాలని వ్యాఖ్యానిం చింది. ఆకాశంలో ఉండే శాటిలైట్లు, నీటి లోపల నిలిపే గ్లైడర్స్ డేటాను విశ్లేషించి, నీటిపై ఉండే నౌకలు మొదలైనవాటి గురించిన సమాచారాన్ని అందిస్తుంటాయని ఓషనాలజీ ఇన్‌స్టిట్యూట్ తన నివేదికలో పేర్కొంది.

రెండు వర్గాల మధ్య ఘర్షణ : ఒకరు మృతి

ముంబయి : దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో హింస వాతావరణం నెలకొంది. దళితులు, మరాఠాల మధ్య ఘర్షణలు తార స్థాయికి చేరాయి. ఈ గొడవలో ఒకరు మృతి చెందగా, పలువరికి గాయాలయ్యాయి. ఇరు వర్గాల మధ్య ఘర్షణ సమయంలో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. నిరసనకారులు ముంబయి, పుణె, ఔరంగాబాద్‌లో జాతీయ రహదారులను దిగ్బంధం చేశారు. వారి ఆగ్రహ జ్వాలలకు పదుల సంఖ్యలో వాహనాలు ధ్వంసమయ్యాయి. ఇరు వర్గాల మధ్య గొడవల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. రంగంలోకి దిగిన పోలీసులు నిరసనకారులను చెదరగొట్టి పరిస్థితులను అదుపులోకి తెచ్చారు. ప్రజలు ఆందోళనలు మిరమించి, శాంతియుతంగా ఉండాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ విజ్ఞప్తి చేశారు. ఈ హింసాత్మక ఘటన వెనుక ఉన్నది ఎవరో తేల్చేందుకు ప్రభుత్వం సీఐడీ దర్యాప్తునకు ఆదేశించింది. దళిత సంఘాలు బుధవారం మహారాష్ట్రలో బంద్‌కు పిలుపు ఇచ్చాయి.

పెద్దలపై ఆప్‌లో తర్జన భర్జన

న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ అభ్యర్థులపై ఉత్కంఠ కొనసాగుతోంది. రాజ్యసభకు పంపాల్సిన ముగ్గురు సభ్యుల ఎంపికపై ఆప్ తర్జన భర్జన పడుతోంది. పార్టీ సీనియర్ నేతలు కుమార్ విశ్వాస్, అశుతోష్‌కు అవకాశం ఇస్తారని ప్రచారం జరుగుతుండగా అనూహ్యంగా కొత్త వ్యక్తుల పేర్లు తెరపైకి వచ్చాయి. సంజయ్ సింగ్, సుశీల్ గుప్తా, ఎన్‌డీ గుప్తాలను ఆప్ పెద్దల సభకు పంపనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. వీరిలో సంజయ్ సింగ్ మినహా మిగిలిన ఇద్దరూ ఆప్ సర్కిల్‌లో పెద్దగా పరిచయం లేని వ్యక్తులే. సుశీల్ గుప్తా వ్యాపారవేత్త కాగా, ఎన్డీ గుప్తా చార్టర్డ్ ఎకౌంటెంట్. ఈ నెల 16న రాజ్యసభ ఎన్నికలు జరగనుండగా 5తో నామినేషన్ల దాఖలుకు గడువు ముగుస్తుంది. ఢిల్లీ నుంచి ముగ్గురు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతుండగా 67 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఆమ్ ఆద్మీకి గెలుపు నల్లేరు మీద నడకే. బుధవారం ఆప్ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశమై అభ్యర్థులను ఖరారు చేయనుంది.

మమ్మల్ని ఎప్పుడు నమ్మారు? వాడుకొని దూషణలా?

- ట్రంప్ వ్యాఖ్యలపై పాక్ మండిపాటు
- ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన పలువురు పాక్ నేతలు
- ఉచితంగా భూమి ఇచ్చామన్న రక్షణ మంత్రి
- అపనమ్మకాన్ని పెంచుకున్న అమెరికా
- దూషణలకు దిగుతోందని ఆరోపించిన నేతలు
- అంతర్జాతీయ సమాజాన్ని మోడీ ప్రభావితం చేస్తున్నారు
- పాక్ ఏకాకిలా మారుతోంది
- మన దౌత్యనీతికి కాలం చెల్లిపోయింది : ముషారఫ్

ఇస్లామాబాద్ : అమెరికా గత పాలకులు మూర్ఖంగా వ్యవహరించి పాకిస్తాన్‌కు వేల కోట్ల రూపాయల సహాయాన్ని చేశారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై పాక్ మండిపడింది. దీనిపై స్పందించిన పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ ప్రపంచానికి అసలు వాస్తవాన్ని తెలియజేస్తామని వ్యాఖ్యానించారు. ఇదే విషయమై పాక్ రక్షణ శాఖ మంత్రి ఖుర్రమ్ దస్తగిర్ ఖాన్ మాట్లాడుతూ, అమెరికాకు తాము ఉచితంగా భూమిని ఇచ్చామని, సైనిక స్థావరాలను, ఇంటలిజెన్స్ వర్గాలను అమెరికా వాడుకుందని, 16 సంవత్సరాలుగా తమ సాయాన్ని తీసుకుంటూ, తమపై అపనమ్మకాన్ని పెంచుకున్న అమెరికా ఇప్పుడు దూషణలకు దిగుతోందని ఆరోపించారు. పాకిస్తానీలను హత్యలు చేస్తున్న సీమాంతర ఉగ్రవాద స్వర్గధామాలను అమెరికా విస్మరించిందని, భారత్ పేరు చెప్పకుండా ఆయన ఆరోపించారు. ఇక పాక్ సమాచార, ప్రసారాల శాఖ మంత్రి మరియమ్ ఔరంగజేబ్ మాట్లాడుతూ, తమ దేశం అమెరికా కోసం ఎన్నో త్యాగాలను చేసిందని అన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లో విఫలమైన అమెరికా తమ వైఫల్యాన్ని పాక్‌పై నెట్టేందుకు చూస్తోందని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు.



పాకిస్తాన్‌కు మోడీ శాపంగా మారారు.. దేశం నాశనమైపోతోంది: ముషారఫ్

పాకిస్తాన్‌కు సంబంధించి అంతర్జాతీయ సమాజాన్ని దౌత్యపరంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర స్థాయిలో ప్రభావితం చేస్తున్నారని పాక్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్ అన్నారు. పాకిస్తాన్‌ను డామినేట్ చేస్తూ, దేశం పట్ల శాపంగా పరిణమించారని కీలక వ్యాఖ్యలు చేశారు. మోడీ కారణంగా అంతర్జాతీయ సమాజంలో పాక్ ఏకాకిలా మారుతోందని అన్నారు. ఓ ప్రముఖ పాకిస్తానీ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ మేరకు స్పందించారు. అంతర్జాతీయంగా పాకిస్తాన్‌కు ఏమాత్రమైనా గౌరవం ఉందా అని ముషారఫ్ సూటిగా ప్రశ్నించారు. పాకిస్తాన్ దౌత్య నీతికి కాలం చెల్లిపోయిందని అన్నారు. లష్కరే తాయిబా ఉగ్ర సంస్థ అనే విషయాన్ని మనం చెప్పడం తప్పని అన్నారు. కుల్‌భూషణ్ జాదవ్ గూఢచారి కాదని ఇండియా వాదిస్తోందని ముషారఫ్ అంటూ, అలాంటప్పుడు లష్కరే తాయిబా ఉగ్ర సంస్థ అని మనమెందుకు చెప్పాలని ప్రశ్నించారు. తన హయాంలో పాకిస్తాన్ దౌత్య నీతి దూకుడుగా ఉండేదని చెప్పారు. లష్కరే తాయిబా, జమాద్ ఉద్ దవా దేశ భక్తి గల సంస్థలని ఇటీవల ముషారఫ్ చెప్పిన సంగతి తెలిసిందే. ఈ సంస్థల కార్యకర్తలు దేశం కోసం తమ ప్రాణాలను కూడా అర్పించారని ఆయన అన్నారు. ముంబయి దాడుల సూత్రధారి హఫీజ్ సయీద్‌కు కూడా ఆయన మద్దతు పలికారు.

నన్ను అసభ్యంగా చిత్రీకరించి, పోర్న్ సైట్‌లో అప్‌లోడ్ చేశారు: సినీ నటి

ముంబయి : వెబ్ సీరీస్ పేరుతో తనను అసభ్యంగా, అశ్లీలంగా చిత్రీకరించారని ఓ సినీ నటి ముంబయి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ముంబయికి చెందిన సినీ దర్శకుడు ఉపేంద్ర రాయ్, కాస్టింగ్ డైరెక్టర్ రాజన్ అగ ర్వాల్ తమ వెబ్ సీరీస్‌లో ప్రధాన పాత్రను ఇస్తామంటూ తనను మధ్ దీవులకు తీసుకువెళ్లి, షూటింగ్ చేశారని తన ఫిర్యాదులో పేర్కొంది. ఆ తరువాత ఆ కంటెంట్‌ను పోర్న్ వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేశారని ఆమె ఆరోపించారు. ఈ నేపథ్యంలో, కేసు నమోదు చేసిన పోలీసులు రాజన్ అగర్వాల్‌ను అరెస్ట్ చేశారు. దర్శకుడు ఉపేంద్ర రాయ్ కోసం గాలిస్తున్నారు.

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో సూక్ష్మజీవులు



హ్యూస్టన్ : అంతరాజతీయ అంతరిక్ష కేంద్రంలో సూక్ష్మజీవుల ఉనికిని వ్యోమగాములు గుర్తించారు. శూన్య పరిస్థితుల్లో కూడా సూక్ష్మజీవులు అభివృద్ధి చెందుతాయని నిరూపించడానికి ఈ పరిశోధన తోడ్పడనున్నది. ఈ సూక్ష్మజీవుల నమూనాలను నాసా వ్యోమగామి పెగ్గీ విట్సన్ సేకరించారు. ఐఎస్ఎస్ (అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం)లో వివిధ ఉపరితలాల మీద గాజుపాత్రను తాకించడం ద్వారా ఆమె సూక్ష్మజీవులను సేకరించారు. తరువాత భూమిమీద ఉన్న శాస్త్రవేత్తల సలహాల మేరకు వాటిపై పరిశోధనలు చేశారు. మిన్ అయాన్ అనే పరికరం సాయంతో ఆమె డీఎన్ఏ విశ్లేషణ చేపట్టారు. తరువాత ఈ విశ్లేషణను, నమూనాలను భూమికి పంపించారు. హ్యూస్టన్‌లోని సూక్ష్మజీవ శాస్త్ర పరిశోధకులు వాటిపై విస్తృత పరిశోధనలు నిర్వహించారు. వారి ప్రయోగ ఫలితాలు విట్సన్ ఆవిష్కరణను కచ్చితత్వంతో నిర్ధారించడం గమనార్హం.

ఉగ్రవాది హఫీజ్ సయీద్ ఆటకట్టు


- భారీ షాక్ ఇచ్చేందుకు సిద్ధమైన పాక్
- హఫీజ్ ఆస్తులు, చారిటీల స్వాధీనానికి యాక్షన్ ప్లాన్
- విరాళాల సేకరణపై నిషేధం
- హఫీజ్ ఉగ్ర సంస్థలపైనా బ్యాన్
- సయీద్‌పై తొలిసారి భారీ చర్యలు
- అది ఇస్లాం ఆస్తి
- జిహాద్ కోసం అమెరికాపై వినియోగించండి
- ఎంఎంఎల్ నేత సయీద్ హఫీజ్ సంచలన వ్యాఖ్యలు



ఇస్లామాబాద్ : అంతర్జాతీయ ఉగ్రవాది, ముంబయి బాంబు పేలుళ్ల సూత్రధారి హఫీజ్ సయీద్‌కు పాక్ భారీ షాక్ ఇచ్చింది. అతడి ఆధ్వర్యంలో నడుస్తున్న చారిటీలు విరాళాలు సేకరించకుండా నిషేధం విధించింది. ఈ మేరకు సెక్యూరిటీస్ అండర్ ఎక్స్‌చేంజ్ కమిషన్ ఆఫ్ పాకిస్తాన్ (ఎస్ఈసీపీ) ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయంతో ఉగ్రవాది ఆధ్వర్యంలో నడుస్తున్న జమాత్-ఉద్-దవా (జేయూడీ), లష్కరే తాయిబా (ఎల్ఈటీ), ఫలాహ్-ఇ-ఇన్సానియత్ ఫౌండేషన్ (ఎఫ్ఐఎఫ్‌)కు ఎదురు దెబ్బ తగిలినట్టు అయింది. అలాగే ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆంక్షల జాబితాలో ఉన్న జేయూడీ, లష్కరే తాయిబాలపైన, మరి రెండు సంస్థలపైన నిషేధం విధించింది. తాము చేస్తున్న సాయాన్ని పాక్ ఉగ్రవాదం కోసం ఉపయోగించుకుంటోందని తాజాగా అమెరికా అధ్యక్షుడు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో పాక్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తాజా నిర్ణయాన్ని అమెరికాకు తెలియజేస్తూ చల్లబరిచే ప్రయత్నం చేసింది. జేయూడీ విస్తరించకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. సయీద్ నెట్‌వర్క్‌పై ఈ స్థాయిలో చర్యలు తీసుకోవడం ఇదే తొలిసారి. సయీద్ నెట్‌వర్క్ కింద సెమినరీలు, స్కూళ్లు, ఆసుపత్రులు, ఓ పబ్లిషింగ్ హౌస్, అంబులెన్స్ సర్వీసులు నడుస్తున్నాయి. జేయూడీ, ఎఫ్ఐఎఫ్‌కు 50 వేల మంది వలంటీర్లు, వందలాది మంది పెయిడ్ వర్కర్లు ఉన్నారు. డిసెంబరు 19న ప్రభుత్వం ఉన్నత స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశం అనంతరం ఈ నిర్ణయం తీసుకుంది.

పాకిస్తాన్‌కు చెందిన అంతర్జాతీయ ఉగ్రవాది సయీద్ హఫీజ్ అగ్ర రాజ్యం అమెరికాపై తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. ఆ దేశంపై జిహాద్ (పవిత్ర యుద్ధం) ప్రకటిస్తున్నట్లు బహిరంగంగా వెల్లడించాడు. 'పాకిస్తాన్‌కు గత 15 ఏళ్లలో రూ. 2.10 లక్షల కోట్లు (33 బిలియన్ డాలర్లు)కు పైగా ఆర్థిక సాయం అందించాం. దీని వల్ల ఒరిగింది ఏమీ లేదు. అక్కడి నాయకులు అబద్ధాలు చెబుతూ, నమ్మక ద్రోహం చేశారు' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సయీద్ హఫీజ్ అమెరికాపై తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో పాటు పాకిస్థాన్ అణు బాంబును వినియోగించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నాడు. పాకిస్తాన్‌పై ట్రంప్ త్రీవ ఆరోపణలు చేసిన రోజే హఫీజ్ కూడా స్పందించడం గమనార్హం. 26/11 ముంబయి ఉగ్ర దాడి ఘటనకు ప్రధాన సూత్రధారి అయిన హఫీజ్ అమెరికా, ఇజ్రాయిల్‌పై జిహాద్ ప్రకటిస్తూ లాహోర్‌లో ర్యాలీ చేపట్టాడు. ఈ ర్యాలీలో హఫీజ్‌తో పాటు జమాత్-ఉద్-దవా నేత అబ్దుల్ రెహమాన్ మక్కీ కూడా పాల్గొన్నాడు. ఇజ్రాయిల్ రాజధానిగా జెరూసలెంను అమెరికా ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ ర్యాలీని చేపట్టడం గమనార్హం. అయితే, దీని వెనుక ప్రధాన ఉద్దేశం మాత్రం కొత్త సంవత్సరం రోజున ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు నిరసనే అని తెలుస్తోంది. తన ప్రసంగాల ద్వారా యువతను ప్రభావితం చేసే హఫీజ్‌ను పాకిస్తాన్ వెనుకేసుకొస్తోంది. అంతేకాదు అతడిని అరెస్టు చేయడంలోనూ జాప్యం చేస్తున్న సంగతి తెలిసిందే. 'పాకిస్తాన్ అణ్వాయుధం ఇస్లాం ఆస్తి. జెరూసలెం విషయంలో దీన్ని ఉచితంగా వినియోగించవచ్చు. ఇది నా బహిరంగ ప్రకటన. ఇస్లామిక్ దేశాల చీఫ్‌లతో సదస్సు ఏర్పాటు చేసి జిహాద్ ప్రకటిస్తున్నాం. ఐసిస్ ప్రభావం తగ్గిపోతూ ఉంది. పవిత్ర యుద్ధం అంతానికి అమెరికా కుట్రలు చేస్తోంది' అని సయీద్ తీవ్రంగా వ్యాఖ్యానించాడు. సయీద్‌పై పాకిస్తాన్ మోపిన అభియోగాలు కోర్టులో రుజువు కాకపోవడంతో ఇటీవల అతను విడుదలై బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. మిల్లి ముస్లిం లీగ్ (ఎంఎంఎల్) పేరుతో పార్టీని స్థాపించి 2018లో పాకిస్తాన్‌లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయాలని ఆలోచనలో హఫీజ్ ఉన్నాడు. ఈ నేపథ్యంలో అతను సోమవారం అమెరికా నిర్ణయానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించాడు. ఈ సందర్భంగా జామాత్-ఉద్-దవా నేత అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ, హిందూ, క్రిస్టియానిటీపై పోరాటం చేసేందుకు అల్లా పూర్తి శక్తి ఇస్తాడని ఆశిస్తున్నా అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు.

ట్రంప్ దెబ్బకు పాక్ విలవిల



బీజింగ్ : ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నారంటూ పాకిస్తాన్‌పై ఘాటైన పదజాలంతో అమెరికా అధ్యక్షుడు ట్వీట్ చేసిన సంగతి తెలిసిదే. తమ నుంచి భారీ సాయం అందుకుంటున్న పాక్ తిరిగి అమెరికాకు చేస్తున్నదేమీ లేదని అన్నారు. ఇప్పటి వరకు పాక్‌కు మూర్ఖంగా ఆర్థిక సాయం అందించామని చెప్పారు. ట్రంప్ ట్వీట్‌తో పాక్ కు ఇవ్వాల్సిన రూ. 1600 కోట్ల సాయాన్ని అమెరికా నిలిపివేసింది. దీంతో, పాక్ విలవిల్లాడుతోంది. పరిస్థితిని పూర్వ స్థితికి తెచ్చేందుకు పాక్ ప్రధాని అబ్బాసీ చర్చోపచర్చలు జరుపుతున్నారు. ఉగ్రవాది హఫీజ్ సయీద్ ఆధ్వర్యంలోని సంస్థలు నిధులు సేకరించరాదని పాక్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మరో వైపు, పాక్ మిత్ర దేశం చైనా ఎప్పటి వలెనే తన ఒంటెద్దు పోకడలను ప్రదర్శించింది. పాకిస్తాన్ చాలా మంచి దేశమని, ఉగ్రవాదులపై పోరాటంలో భాగంగా ఎన్నో త్యాగాలు చేసిందని చైనా ప్రశంసించింది. ఉగ్రవాదంపై పోరాటం చేస్తోందని చైనా కితాబు ఇచ్చింది.



1న పుట్టిన ఆడపిల్లకు ఉచిత విద్య

బెంగళూరు : ఆడపిల్లలకు చదువు ఎంత ముఖ్యమో తెలియజేసేందుకు బీబీఎంపీ (బృహత్ బెంగళూరు మహానగర పాలిక) ఓ కొత్త ప్రతిపాదనను ప్రవేశపెట్టింది. నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో డిసెంబర్ 31న అర్ధరాత్రి 12 గంటలు దాటిన తరువాత 5 నిమిషాలకు (జనవరి 1న తెల్లవారు జామున 00:05) పుట్టిన ప్రతి ఆడపిల్లకు డిగ్రీ వరకూ ఉచితంగా చదువు చెప్పించనున్నట్లు ప్రకటించింది. బాలికకు కావాల్సిన చదువు ఖర్చులన్నీ తామే భరిస్తామని బీబీఎంపీ తెలియజేసింది. అలా పుట్టిన ప్రతి ఆడపిల్లకు బ్యాంక్‌లో రూ. 5 లక్షలు డిపాజిట్ చేస్తామని, దాని నుంచి వచ్చే వడ్డీతో చదివిస్తామని పేర్కొంది. ఈ అవకాశం బెంగళూరుకు చెందిన పుష్ప, గోపి దంపతులకు జన్మించిన బాలికకు దక్కింది. ఆడపిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించి ఇలాంటి అవకాశాన్ని కల్పించిన బీబీఎంపీకి గోపి దంపతులు ధన్యవాదాలు తెలిపారు. 'ఆడపిల్లలు భారం అనుకునేవారికి ఈ ప్రతిపాదన ఓ కనువిప్పు కావాలి. అందుకే జనవరి 1న ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ కాన్పు ద్వారా పుట్టిన ఆడపిల్లలకు డిగ్రీ వరకు ఉచితంగా చదువు చెప్పించాలని నిర్ణయించాం' అని బెంగళూరు నగర మేయర్ ఆర్. సంపత్ రాజ్ తెలిపారు.

ప్రజాకర్షక పథకాలతో

ఆకట్టుకున్న టీఆర్ఎస్ సర్కార్

- బడుగుల అభ్యున్నతికి పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు
- వెయ్యి కోట్లతో ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు
- నేతన్నకు చేయూతనిచ్చేందుకు ఆడపడుచులకు చీరెల పంపిణీ
- సాగునీటి పథకాలకు గతంలోలాగే అధిక ప్రాధాన్యం
- నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా మిషన్ భగీరథ పూర్తి
- గిరిజన, ముస్లిం రిజర్వేషన్ల పెంపుకు అసెంబ్లీ తీర్మానం
- వ్యవసాయానికి దన్నుగా నిలిచేందుకు ఆర్థికసహాయానికి నిర్ణయం
- చిరుద్యోగుల జీతాల్ని భారీగా పెంచిన టీఆర్ఎస్ ప్రభుత్వం
- కేసీఆర్ కిట్ల పేరిట ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల పెంపునకు కృషి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : గత మూడేళ్లకు భిన్నంగా ఈసారి టీఆర్ఎస్ ప్రభుత్వ పాలన కొనసాగింది. ప్రజాకర్షక పథకాలతో అన్ని వర్గాల్ని ఆకట్టుకునే ప్రయతాన్ని చేసింది. బీసీల్లోని వివిధ సామాజికవర్గాలకు చెందిన కుల వృత్తులకు చేయూతనివడంతోపాటు, అత్యంత వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. చేనేతకు చేయూతనిచ్చేందుకు బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలకు చీరెల పంపిణీ చేపట్టింది. ముస్లిం, గిరిజన రిజర్వేషన్ల పెంపుకు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి నివేదించింది. ఇక క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగులపై టీఆర్ఎస్ సర్కార్ వరాల జల్లు కురిపించింది. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ఉద్యోగుల జీతాల్ని భారీగా పెంచాలని నిర్ణయించింది.

బంగారు తెలంగాణ లక్ష్యంతో రాష్ట్రంలో పాలనా పగ్గాలు చేపట్టిన టీఆర్ఎస్ ప్రభుత్వం 2017లో వినూత్న పంథా అనుసరించింది. గత మూడేళ్లకు భిన్నంగా ఈసారి పార్టీ బలోపేతంపై, ప్రజాకర్షక పథకాలపై దృష్టిసారించింది. వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారాన్ని చేజిక్కించుకునే విధంగా కులాలు, మతాలు, వర్గాలను లక్ష్యంగా ఎంచుకొని అనేక కార్యక్రమాలు, పథకాలు ప్రకటించింది. తొలి మూడేళ్లలో ప్రతిష్టాత్మకంగా ఎంచుకున్న సాగునీటి ప్రాజెక్టులకు ఈ ఏడాది సైతం అంతకు మించిన ప్రాధాన్యమే ఇచ్చింది. రెండు పడకల ఇళ్ల పథకం ప్రస్తుతం పురోగతి దశలో ఉంది. మిషన్ భగీరథ అనుకున్న లక్ష్యానికి అనుగుణంగా ముగింపు దశకు చేరుకుంది. బీసీల్లో అత్యంత వెనుకబడిన కులాల పేరుతో తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. బడ్జెట్‌లో ఎంబీసీలకు ఏకంగా రూ.వెయ్యి కోట్లు కేటాయించింది. మరోవైపు రాష్ట్రంలో బ్రాహ్మణుల సంక్షేమానికి తెలంగాణ బ్రాహ్మణ పరిషత్‌ను ఏర్పాటు చేసింది. రజకులు, నాయీ బ్రాహ్మణులు, విశ్వ బ్రాహ్మణులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. .

రాష్ట్రంలో ముస్లింలు, గిరిజనుల రిజర్వేషన్ల పెంపు బిల్లుకు ఏప్రిల్ 16న అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ముస్లింలకు (బీసీఈ కేటగిరీ) ప్రస్తుతమున్న 4 శాతం రిజర్వేషన్‌ను 12 శాతానికి, ఎస్టీలకు ప్రస్తుతమున్న 6 శాతాన్ని 10 శాతానికి పెంచాలని ప్రతిపాదించారు. దీంతో ప్రస్తుతమున్న 50 శాతం రిజర్వేషన్లను 62 శాతానికి పెరుగుతాయి. అసెంబ్లీ ఆమోదం పొందిన ఈ బిల్లును ప్రభుత్వం కేంద్రానికి పంపించింది.

సిరిసిల్ల చేనేతలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఈ ఏడాది తొలిసారిగా రాష్ట్రంలో బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలందరికీ బతుకమ్మ చీరలను పంపిణీ చేసింది. చేనేత వస్త్రాలు వినియోగాన్ని పెంచేందుకు చేనేత లక్ష్మి పథకాన్ని ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున చేనేత వస్త్రాలకుబ్రాండ్ అంబాసిడర్‌గా సినీనటి సమంతను ఎంపిక చేసింది. చేనేతకు ఆర్థిక సాయం కోసం నేతన్నకు చేయూత పథకాన్ని అమల్లోకి తెచ్చింది. ఇందులో భాగంగా పొదుపు తోపాటు 50 శాతం సబ్సిడీపై నూలు, రసాయనాలు, ప్రభుత్వం తరుపున మ్యాచింగ్ గ్రాంట్‌ను అందజేయాలని నిర్ణయించింది. అనాథ



పిల్లలు, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, హోంగార్డులు ఇలా క్షేత్రస్థాయిలో పని చేసే ఉద్యోగులపై ప్రభుత్వం వరుసగా వరాల జల్లు కురిపించింది. వీఆర్ఏల జీతాన్ని రూ.6,500 నుంచి రూ.10,500కు పెంచారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, నియామకాల్లో 30 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. ఫిబ్రవరిలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల జీతాలను పెంచారు. అంగన్‌వాడీ కార్యకర్తల పేరును టీచర్‌గా మార్చడంతో పాటు రూ.7 వేలు ఉన్న జీతాన్ని రూ.10,500కు పెంచారు. ఆయాల వేతనాన్ని రూ.6 వేలకు పెంచారు. హోంగార్డుల జీతాలను రూ.12 వేల నుంచి రూ.20 వేలకు పెంచుతున్నట్లు ఇటీవలే ప్రభుత్వం ప్రకటించింది.

ఒంటరి మహిళలకు నెలకు రూ.వెయ్యి చొప్పున జీవనభృతి అందించే పథకాన్ని ప్రభుత్వం మే నెల నుంచి ప్రారంభించింది. అనాథ పిల్లలకు ఎస్సీ హోదాతో పాటు ఎస్సీ రిజర్వేషన్ ఇస్తామని సీఎం ప్రకటించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించేందుకు సర్కారు కేసీఆర్ కిట్ పథకాన్ని అమల్లోకి తెచ్చింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేయించుకునే గర్భిణులకు రూ.12 వేల ఆర్థిక సాయంతో పాటు నవజాత శిశువుల సంరక్షణకు అవసరమయ్యే దుస్తులు, బేబీ సోప్స్, పౌడర్లతో ఈ కిట్‌ను అందజేస్తున్నారు. జూన్ 3న హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి త ఈ పథకాన్ని ప్రారంభించారు. అలాగే దేశంలోనే తొలిసారిగా టీకా బండి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం మే 6న అమల్లోకి తెచ్చింది. మిషన్ ఇంద్ర ధనుష్‌లో భాగంగా టీకాలు అందని చిన్నారులకు అన్ని వ్యాధి నిరోధక టీకాలను నేరుగా వారి ఇళ్లకు వెళ్లి వేయాలనేది దీని లక్ష్యం. దేశంలోనే తొలిసారిగా సంచార పశు వైద్యశాలలను కూడా ప్రభుత్వం ప్రారంభించింది. భూవివాదాల శాశ్వత పరిష్కారానికి ప్రస్తుతమున్న భూముల రికార్డులను ప్రక్షాళన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పల్లెపల్లెకు రెవెన్యూ అధికారుల బృందాలను పంపించి రికార్డులను సరిచేసే భారీ కార్యక్రమం చేపట్టింది. సెప్టెంబర్ 15 నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 1,343 బృందాలను ఏర్పాటు చేశారు. వచ్చే ఏడాది అమలు చేసే వ్యవసాయ పెట్టుబడి పథకానికి కొత్త రికార్డులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోనుంది. ఇందులో భాగంగానే గ్రామాలు, మండలాలు, జిల్లా స్థాయిల్లో రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేసింది. ప్రతి గ్రామంలో 15 మందితో సమితిని ఏర్పాటు చేసింది. కానీ మండల స్థాయి, జిల్లాస్థాయి సమితుల ఎంపికతో ఈ ప్రక్రియ ఆగిపోయింది. రాష్ట్ర రైతు సమితి ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం అర్ధంతరంగానే ఈ ప్రక్రియను నిలిపేసింది.

రైతుల రుణమాఫీ పథకం సంపూర్ణమైంది. ఏప్రిల్‌లో చివరి విడత నిధులను సైతం ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం రూ.16,374 కోట్లు వెచ్చించిన ఈ పథకంతో 35 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. గొల్ల, కురుమ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున గొర్రెల పంపిణీ పథకాన్ని అమల్లోకి తెచ్చింది. జూన్ 20న సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాకలో ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఒక్కో లబ్ధిదారుడికి 20 గొర్రెలు, ఒక పొట్టేలు చొప్పున పంపిణీ చేశారు. ఈ ఏడాదిలో మొదటి విడతగా 30 లక్షల గొర్రెలను పంపిణీ చేశారు. కేంద్ర భూ సేకరణ చట్టానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త భూ సేకరణ చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. ఏప్రిల్ 30న అసెంబ్లీ ఈ బిల్లును ఆమోదించింది. కేంద్రం సూచించిన సవరణలతో ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చింది. భూ సేకరణలో జాప్యాన్ని నివారించటంతోపాటు నిర్వాసితులకు తక్షణ ప్రయోజనం కల్పించేందుకు ఈ చట్టం తెచ్చినట్లు ప్రకటించింది. రాష్ట్రపతి ఆమోదంతో మే 17 నుంచి కొత్త చట్టం అమల్లోకి వచ్చింది.

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలో సుల్తాన్‌పూర్ సమీపంలో 250 ఎకరాల్లో మెడికల్ డివైజెస్ పార్కును మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు జూన్ 17న ప్రారంభించారు. దేశంలోనే పెద్దదైన ఈ పార్కుతో ప్రత్యక్షంగా 4 వేల మందికి పరోక్షంగా 8 వేల మందికి ఉపాధి లభించనుంది. యానిమేషన్, గేమింగ్ రంగాల్లో తెలంగాణను ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించిన ఇమేజ్ టవర్‌కు నవంబర్ 4న మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. రాయదుర్గంలోని నాలెడ్జ్ సిటీలో పదెకరాల్లో రూ.948 కోట్ల వ్యయంతో దీన్ని నిర్మిస్తారు. వీటికితోడు ప్రపంచంలో తొలిసారిగా ఐటీ రంగంలో దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు హైదరాబాద్‌లో ప్రత్యేక ఐటీ క్యాంపస్ ఏర్పడనుంది. మే నెలలో హైదరాబాద్‌లో భూముల అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన ప్రభుత్వం ఎనీ వేర్ రిజిస్ట్రేషన్ పద్ధతిని రద్దు చేసింది. పలువురు సబ్ రిజిస్ట్రార్లపై కేసులు నమోదు చేసి వారి విచక్షణాధికారాలను తొలగించింది. జూలై 12న మూడో విడత హరితహారం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 40 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా ఎంచుకున్నారు. హైదరాబాద్‌లో తొలి మెట్రో రైలును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. నవంబర్ 28న మెట్రో పైలాన్‌ను ఆవిష్కరించిన ప్రధాని మెట్రో రైలులో గవర్నర్ నరసింహన్, సీఎం కేసీఆర్‌తో కలసి జర్నీ చేశారు.

కేప్‌టౌన్‌లో నీళ్ల కరవు

- ఇబ్బందులు పడుతున్న అనుష్క-విరాట్?
- ఇతర క్రికెటర్లకు కూడా ఇబ్బందులు
- నీళ్లు తక్కువ వాడాలని నిబంధనలు
- ఆరో స్థాయి నీటి వాడకం హెచ్చరికలు జారీ చేసిన కేప్‌టౌన్ యంత్రాంగం



కేప్‌టౌన్ : దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌ల కోసం భారత క్రికెట్ జట్టు కేప్‌టౌన్ వెళ్లిన సంగతి తెలిసిందే. వీరితో పాటు కొత్త పెళ్లి జంట అనుష్క- విరాట్ కూడా తమ రెండో హనీమూన్‌ను అక్కడ జరుపుకుంటున్నారు. అయితే, కేప్‌టౌన్‌లో పరిస్థితులు వారికి ఇబ్బందులను కలిగిస్తున్నాయి. ప్రస్తుతం అక్కడ వేసవికాలం కావడంతో నీళ్ల కరవు వచ్చింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి నీళ్ల కోసం కేప్‌టౌన్ జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారితో పాటు పర్యాటకులు కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ నీళ్ల కరవు తీవ్రతను తెలియజేయడానికి కేప్‌టౌన్ విమానాశ్రయంలోనే ప్రకటనలు ఇస్తున్నారు. పర్యాటకులు నీళ్లు తక్కువగా వాడాలని ఎక్కడికక్కడ సూచన బోర్డులను ఉంచారు. తాజ్, సదరన్ సన్ వాటర్‌ఫ్రంట్ వంటి ప్రముఖ హోటళ్లు కూడా వీలైనంత మేరకు తక్కువ నీళ్లు వాడాలని సూచిస్తున్నాయి. నీళ్ల వాడకం గురించి ఇప్పటికే కేప్‌టౌన్ పట్టణ యంత్రాంగం ఆరో స్థాయి హెచ్చరికలను కూడా జారీ చేసింది. దీంతో విరుష్క హనీమూన్ ఆనందాన్ని ఈ నీళ్ల కరవు కబళించినట్లైంది. పర్యాటక రంగం మీదే ఆర్థికంగా ఆధారపడే కేప్‌టౌన్ జీడీపీకి ఈ నీళ్ల కరవు కారణంగా తీవ్ర గండి పడే అవకాశం కనిపిస్తోంది. వీలైనంత మేరకు పర్యాటకులకు నీటి ఇబ్బంది కలగకుండా చేసేందుకు హోటళ్లు ప్రయత్నిస్తున్నాయి. అంతే కాకుండా. హాట్ టబ్ బాతింగ్, స్పా, రోజ్ వాటర్ బాతింగ్ వంటి కేప్‌టౌన్ ప్రఖ్యాత మసాజ్ విధానాలను కూడా ఈ హోటళ్లు నిలిపివేయాల్సి వస్తోంది.

అమెరికా దెబ్బకు పాక్ అత్యవసర సమావేశం

ఇస్లామాబాద్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాకిస్తాన్‌పై విరుచుకుపడడంతో ఏ విధంగా స్పందించాలా అని పాక్ తలమునకలవుతోంది. పాక్ ఉగ్రవాదులకు ఊతంగా ఉంటోందని ఆరోపించిన అమెరికా దాదాపు 255 మిలియన్ డాలర్ల సైనిక సాయం నిలిపేస్తున్నట్లు ప్రకటించడంతో ఆ దేశానికి గట్టి షాక్ తగిలింది. ఈ విషయంపై చర్చించడానికి పాక్ ప్రధాని షాహిద్ ఖాన్ అబ్బాసి జాతీయ భద్రత కమిటీతో అత్యవసర సమావేశానికి పిలుపు ఇచ్చారు. అబ్బాసి అధ్యక్షతన బుధవారం ఈ సమావేశం జరగనున్నది. ట్రంప్ పాక్‌పై చేసిన తీవ్ర వ్యాఖ్యలపై ఏ విధంగా స్పందించాలనే అంశంపై చర్చించనున్నారు. ఈ సమావేశానికి పాక్ విదేశాంగ శాఖ మంత్రి, దేశీయాంగ శాఖ మంత్రి, రక్షణ శాఖ మంత్రి, త్రివిధ దళాధిపతులు, సివిల్, మిలిటరీ సీనియర్ అధికారులు హాజరు కానున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·